www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక
మంగళవారం 18 మార్చి 2025
సంపుటి :06 సంచిక : 288 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



**బీసీ బిల్లుకు మద్దతు ఇవ్వాలని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారిని కోరిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మరియు బిసి సంఘం నాయకులు**

హైదరాబాద్ వెలుతురు మార్చి 17:

## బిసి రిజర్వేష్ బిల్లు కోసం కేంద్రంపై ఒత్తిడి

- తానే నాయకత్వం వహిస్తానన్న సిఎం రేవంత్
- అసెంబ్లీ బిసి,ఎస్సీ రిజర్వేషన్ బిల్లులు ఆమోదం
- ప్రభుత్వానికి మద్దతు ప్రకటించిన విపక్ష బిఆర్ఎస్



**హైదరాబాద్,మార్చి17( వెలుతురు):**
రిజర్వేషన్ల సాధనాకు తాను నాయకత్వం వహిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కలిసి కట్టుగా అందరం ప్రధాని మోదీ వద్దకు వెళ్దామని ఆయన అన్ని పార్టీలకు పిలుపు నిచ్చారు. అసెంబ్లీలో బిసి, ఎస్సీ రిజర్వేషన్లపై చర్చ సందర్భంగా సిఎం మాట్లాడారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ ఇప్పించాలని కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ క్రమంలో 2 లో..

## తెలుగు విశ్వవిద్యాలయంకి సురవరం ప్రతాపరెడ్డి పేరు ఖరారు

**రెండు రాష్ట్రాల్లో సంస్థ లకు ఒకే పేరుతో గందరగోళం కు తెర దించాలి**

**అందుకే రాష్ట్రంలో పలు సంస్థల పేర్లు మార్పు చేయాలి**



- సీఎం రేవంత్ రెడ్డి

*రాష్ట్ర విభజన అనంతరం పరిపాలనా సౌలభ్యం, రెండు రాష్ట్రాల్లో సంస్థలకు ఒకే పేరు కారణంగా ఎదురవుతున్న గందరగోళానికి తెరదించాలన్న ఉద్దేశంతో శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాప రెడ్డి పేరును పెడుతున్నట్టు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత గత పదేళ్లుగా ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలు, విధివిధానాలు పరిశీలించిన తర్వాత తెలుగు విశ్వవిద్యాలయ పేరు మార్పును ప్రతిపాదించామని చెప్పారు. శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాప రెడ్డి తెలుగువిశ్వవిద్యాలయం గా మార్పు చేస్తూ ప్రవేశపెట్టిన బిల్లుపై శాసనసభలో ముఖ్యమంత్రి స్పందించారు.*



**(రాపర్తి భాస్కర్ గౌడ్)**
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 17:**
పొట్టి శ్రీరాములు స్వాతంత్ర్యోద్యమంలో మహాత్మ గాంధీ స్ఫూర్తితో పోరాటాలు చేసి ప్రాణత్యాగం చేశారని, వారి త్యాగాల ద్వారానే మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిందని గుర్తుచేశారు. పొట్టి శ్రీరాములు పట్ల ప్రభుత్వానికి అపారమైన గౌరవం, విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. వారి దేశభక్తి, ప్రాణత్యాగం మరువలేనిదని అన్నారు. "తెలంగాణ ఏర్పాటుకు కృషి చేసిన ప్రముఖులను మనం స్మరించుకుంటున్నాం, వారి పేర్లను మన విద్యా సంస్థలకు, ప్రభుత్వ రంగ సంస్థలకు పెట్టుకుంటున్నాం. ఈ విషయంలో కొందరు అపోహలు సృష్టించే ప్రయత్నాలు చేయడం మంచిది కాదు.రాష్ట్ర విభజన తర్వాత ఆయా భౌగోళిక ప్రాంతాల్లో ఉన్న యూనివర్సిటీలు ఆయా రాష్ట్రాల పరిధిలోకి వెళ్లగా, ఆ ప్రక్రియలో భాగంగాయూనివర్సిటీలకు 2 లో..

## పురుడు పోసుకున్న రాజీవ్ యువవికాసం

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ- నిరుద్యోగులకు రుణాలు
- సబ్సిడీ ద్వారా రుణాలు అందచేత
- లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,మార్చి17( వెలుతురు):**
రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అసెంబ్లీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు పార్టీ నేతలతో కలిసి ఈ పథకాన్ని సీఎం ప్రారంభించారు. కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాదిలోనే 54 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. తొలి ఏడాదిలోనే ఇంత భారీ సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం మరొకటి లేదన్నారు. రాష్ట్రంలో 50లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. త్వరలోనే స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న 65 లక్షల మంది మహిళలకు 1.20 కోట్ల నాణ్యమైన చీరలు పంపిణీ చేయనున్నట్లు- సీఎం వెల్లడించారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని 2 లో..



## విద్యుత్ వినియోగం పెరిగింది

- శాసన మండలిలో తెలిపిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**(రాపర్తి భాస్కర్ గౌడ్)**
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 17:**
మన రాష్ట్రంలో వేసవి కాలం నేపథ్యం లో ఊహించనివిధంగా విద్యుత్ డిమాండ్ పెరుగుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు, సోమవారం 2 లో..

## ఉస్మానియా వర్సిటీకి సురవరం పేరు పెట్టాలి

- ఏలేటి మహేశ్వర్ రెడ్డి




**హైదరాబాద్,మార్చి17( వెలుతురు):**
నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరు మార్పును బీజేపీ సభ్యులు వ్యతిరేకించారు. కావాలంటే ఉస్మానియా యూనివర్సిటీకి సురవరం పేరు పెట్టుకోవాలి అని అధికార కాంగ్రెస్ పక్షానికి సూచించారు. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరును ప్రముఖ కవి, ఉద్యమకారుడు సురవరం ప్రతాప్ రెడ్డిగా మారుస్తూ అసెంబ్లీలో మంత్రి దామోదర రాజనర్సింహ బిల్లు ప్రవేశ పెట్టారు. ఈ 2 లో..

## ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా

**ప్రజలకు కన్నీరు- జర్నలిస్టులకు సంఖెళ్లు**

**సోమవారం నాడు జైల్లో ఉన్న జర్నలిస్ట్ లను కలిసిన కేటీఆర్, బీఆర్ ఎస్ పార్టీ నాయకులు**

**మీడియాతో మాట్లాడిన కేటిఆర్**



**(రాపర్తి భాస్కర్ గౌడ్)**
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 17:**
కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో అరెస్టైన మహిళాజర్నలిస్టులు రేవతి, తన్వి యాదవ్ లను చంచల్ గూడా జైల్లో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీలు నవీన్ కుమార్ రెడ్డి, డా. దాసోజు శ్రవణ్ మరియు తదితర బీఆర్ఎస్ సీనియర్ నేతలతో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ చెప్పిన ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రజలంతా అదేదో సంక్షేమ రాజ్యం అని భ్రమపడ్డారు. కేసీఆర్ కంటే ఎక్కువ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందేమో అన్న అపోహ పడ్డారు.కానీ ఇవాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహార శైలిని చూస్తుంటే ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ రోజులని గుర్తు తెచ్చేలా ఉందని కేటీఆర్ మండిపడ్డారు, ఆడబిడ్డలను అక్రమ కేసులతో జైల్లో వేయడమే ఇందిరమ్మ 2 లో..

## బిసిలకు అన్ని రంగాల్లో న్యాయం జరగాల్సిందే

- వారికి రాజ్యాంగ పరంగా హక్కులు దక్కాలి
- బిసి బిల్లుకు మద్దతు తెలిపిన బిజెపి



**హైదరాబాద్,మార్చి17( వెలుతురు):**
జనాభా లెక్కన రిజర్వేషన్లు ఉండాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచన అని బీజేఎల్పీ ఉపనేత పాయల్ శంకర్ అన్నారు. పూలే వారసులం అయిన బీసీలకు చదువులు దక్కడం లేదు.. తాము కరిగిపోతూ సమాజానికి సేవ చేస్తున్నాం.. అవకాశాలు మాత్రం బీసీలకు రావడం లేదు.. గత పాలకులు 7లక్షల కోట్ల అప్పులు చేశారు.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం 2 లో..

## బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లకు సభ ఆమోదం పట్ల మీడియా పాయింట్ వద్ద స్వీట్ల పంపిణీ




**(రాపర్తి భాస్కర్ గౌడ్)**
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 17:**
బీసీ లకు స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ప్రవేశపెట్టిన రెండు బిల్లులకు శాసన సభ ఆమోదం పొందడం పట్ల అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద స్వీట్లు తినిపించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ , బీసీ ఎమ్మెల్యేలు అలాగే బీసీ లకు స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ చారిత్రాత్మక బిల్లుకు శాసన ఆమోదం తెలపడంతో మంగళ వారం శాసన సభ ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లతో పాటు సహచర మంత్రులకు ప్రతిపక్ష పార్టీల అయినా బిఆర్ఎస్, బీజేపీ , ఎంఐఎం , సిపిఐ పార్టీల నేతలను కలిసి ధన్యవాదాలు తెలపనున్న మంత్రులు పొన్న ప్రభాకర్,కొండా సురేఖ, విప్ లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య , ఎమ్మెల్యేలు అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు,

## ఉపాధి హామీలో 250కోట్ల మేర అవినీతి

- 74కోట్ల అవినీతిని గుర్తించి పట్టుకున్నాం
- పనులు చేయకున్న చేసినట్లుగా రికార్డులు
- జగన్ హయాం అవినీతిపై అసెంబ్లీలో ప్రశ్నలు
- ఆడిట్ జరిపి చర్యలు తీసుకుంటున్నామన్న పవన్

**అమరావతి,మార్చి17( వెలుతురు):**
జాతీయ ఉపాధి హామీ పథకంపై తాను ప్రత్యేక దృష్టి పెట్టానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. వైసీపీ హయాంలో ఉపాధి హామీ పనుల్లో అవినీతిని గుర్తించామని, రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు అధికారులు తమ దృష్టికి తెచ్చారని చెప్పారు. ఉపాధి హామీ పథకంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని, అవినీతికి పాల్పడ్డ కొంతమందిని సస్పెండ్ చేశామన్నారు. ఉపాధి హామీ కూలీలకు వేతనాల పెంపు అంశం కేంద్రం పరిధిలో ఉంటుందని డిప్యూటీ సీఎం పవన్ చెప్పుకొచ్చారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో అవినీతిపై అసెంబ్లీలో డిప్యూటీ సీఎం సమాధానాలు ఇచ్చారు. 'గత ప్రభుత్వంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో అవినీతి జరిగింది. మేం అధికారంలోకి రాగానే ప్రత్యేక దృష్టి పెట్టాం. ఉపాధి హామీ పథకంలో సోషల్ ఆడిట్ డైరెక్టర్ అవినీతికి పాల్పడ్డాడు. అందుకే మేం అధికారంలోకి రాగానే అతడిని పక్కన పెట్టాం. సోషల్ ఆడిట్, విజిలెన్స్ సెల్, క్వాలిటీ కంట్రోల్‌లో కొత్త అధికారులను నియమించాం. ఉపాధి హామీ పథకంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నాం. అవినీతికి పాల్పడ్డ కొంతమందిని సస్పెండ్ చేసాము. దుర్వినియోగం అయిన కొంత సొమ్ము రికవరీ చేశాం. ఉపాధి హామీ పథకంపై నేను ప్రత్యేక దృష్టి పెట్టాను' అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. 'గత 2 లో..



(మొదటి పేజీ తరువాయి..)

## విద్యుత్ వినియోగం పెరిగింది

నాడు భట్టి విక్రమార్క శాసన మండలి లో విద్యుత్ పై మాట్లాడుతూ విద్యుత్ వినియోగం పెరిగిందని తెలిపారు,అందులో భాగంగా సోలార్, పంప్డ్ స్టోరేజ్, హైడ్రోజన్, విండ్ పవర్ సహా ఇతర మార్గాల ద్వారా సాధ్యమైనంత వరకు విద్యుత్ ను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు, రాష్ట్రంలో తక్కువ ధరకే రాష్ట్ర ప్రజలకు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీని అందించాలని యోచిస్తున్నట్లుగా ఆయనప్రకటించారు,శాసనమండలిలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను విద్యుత్ పై వివిధ పార్టీల మండలి సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమాధానాలు ఇచ్చారు,

### ఉస్మానియా వర్సిటీకి సురవరం పేరు పెట్టాలి

సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉస్మానియా యూనివర్సిటీకి పేరు మార్చి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకోండి.. కానీ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీకి పేరు మార్చకండి అని సూచించారు. అనంతరం బీజేపీ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు అవివేకమైన చర్య. పొట్టి శ్రీరాములు ఒక ప్రాంతానికి పరిమితమైన నేత కాదు. దళితుల కోసం పోరాటం చేసిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. ఉస్మానియా యూనివర్సిటీకి సురవరం పేరు పెట్టాలి. సీఎం చెప్పినట్లు ఏపీలో పొట్టి శ్రీరాములు వర్సిటీ లేదు. పొట్టి శ్రీరాములు పేరుతో దేశంలో ఎక్కడా వర్సిటీ లేదు అని ఎమ్మెల్యే సూర్యనారాయణ పేర్కొన్నారు.

## బిసిలకు అన్ని రంగాల్లో న్యాయం జరగాల్సిందే

వచ్చాక ఆ అప్పు మరింత పెరిగింది.. లక్షల కోట్ల రూపాయల అప్పు బీసీలపై పెట్టారు అని ఆయన ఎద్దేవా చేశారు. 2 కోట్లకు పైగా ఉన్న బీసీలకు ఎంత ఉపాధి దక్కుతుంది, ఎన్ని నిధులు ఇస్తున్నారు అని ప్రశ్నించారు. బీసీలకు ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది.. 60 శాతం బీసీలకు స్థానిక సంస్థల ప్రతినిధులు అయితే సరిపోదు.. శాసనసభలో కూడా ప్రాతినిధ్యం కావాలని డిమాండ్ చేశారు. రెండు పార్టీలు ఆడుతున్న నాటకంలో బీసీలు బలి అవుతున్నారని పాయల్ శంకర్ పేర్కొన్నారు. ఇక, మతపరమైన రిజర్వేషన్లు చెల్లవని హైకోర్టు కొట్టివేసిందని శంకర్ తెలిపారు. దీనిపై సుప్రీం కోర్టులో స్టే కొనసాగుతుంది.. టెక్నికల్ గా కూడా ఆలోచన చేయాలని కోరుతున్నాను.. అలాగే, అడ్వకేట్ జనరల్ గా బీసీలకు అవకాశం రావడం లేదు.. రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి అన్నారు. ఆ మేరకు ఆదేశాలు ఇచ్చి సీఎం చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. జడ్జి నియామకంలో కొలీజియంకు పంపే పేర్లలో అన్యాయం జరుగుతుంది.. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు 7నుంచి 8 వేల కోట్ల రూపాయలు వస్తాయని అనుకున్నాం.. 22 ఓట్లు ఉన్న ఓ ఇంట్లో 5 పదవులు ఉన్నాయి.. అలాగే, నల్గొండ జిల్లా నేతలకు ఒక్క ఇంట్లినే రెండు మూడు పదవులు ఉన్నాయని ఆరోపించారు. 19 మంది మాత్రమే బీసీలు ఉన్నారంటే అందరూ అర్థం చేసుకోవాలి.. బీసీల ఆత్మగౌరవ భవనాల్లో కూడా అన్యాయం జరిగింది.. ఎవరితోనూ సంబంధం లేదు.. బీసీలకు జరిగిన అన్యాయంపై మాట్లాడుతాను అని పాయల్ శంకర్ చెప్పుకొచ్చారు. ఇక, భవిష్యత్తులో బీసీలకు మంచి జరగాలనేదీ ఈ బిల్లు ఉద్దేశం అని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. కాగితాల మీద కార్పొరేషన్లు ఇస్తే బ్రతుకులు మారవు.. 33 జిల్లాలను పాలిస్తున్న మీకే ఇంత ఆతృతగా ఉంటే దేశంలో ఇన్ని రాష్ట్రాలు దేశాన్ని పాలిస్తున్న మాకెంత ఆతృత ఉంటుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు సహేతుకం అయితే రిజర్వేషన్లు పెంచుకోవచ్చని చెప్పింది.. అప్పుడు సుప్రీంకోర్టులో సరైన వాదనలు వినిపించి ఉంటే ఆ తీర్పు వచ్చేది కాదు.. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సరైన వాదనలు వినిపించింది కాబట్టి ఎస్సీ వర్గీకరణ జరుగుతుంది.. సుప్రీంకోర్టు తీర్పును బూచిగా చూపించి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు.. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు కోర్టును ఒప్పించగలిగాం.. మా బాధలు అందరికీ తెలియాలి.. కాంగ్రెస్ ఆలోచన తీర్మానం చేసి పంపితే అయిపోతుంది అన్నట్టు– ఉంది.. మంచి పని చేసే ముందు పాజిటివ్ గా ఆలోచన చేయాలి.. చర్చ ప్రారంభానికి ముందే ఇతరులపై ఎందుకు ఆరోపణలు చేస్తున్నారు.. రాజకీయాల్లో బీసీల రిజర్వేషన్లకు మేం మద్దతు ఇస్తున్నామని బీజేఎల్పీ ఉప నేత పాయల్ శంకర్ వెల్లడించారు.

## ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా



రాజ్యమా? కాంగ్రెస్ ప్రభుత్వం తమను మోసం చేసిందని ప్రజలు అంతా భావిస్తున్నారు. ఓపెన్ గా మాట్లాడుకుంటున్నారు,420 హామీలను ఇచ్చి తమని మోసం చేసి కాంగ్రెస్ గద్దెనెక్కిందని ప్రజలు తమ ఆక్రోశాన్ని వెలిబుచ్చుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి అర్థం కావడానికి ఆయన మాట్లాడే బజారు భాషలోనే మాట్లాడితే బాగుంటుందని కొంతమంది సామాన్యులు కూడా అదే భాషను ఉపయోగిస్తున్నారని విమర్శించారు,రాహుల్ గాంధీ చెప్పిన మొహబ్బత్ కి దుకాన్ ఇదేనా అని ఇవాళ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జనం నిలదీస్తే.ప్రజలు ప్రశ్నిస్తే జర్నలిస్టులపై ఉక్కు పాదం మోపుతారా? జర్నలిస్టులను జైలుకు పంపుతారా? అంటూ కేటీఆర్ ప్రశ్నించారు,ఒకరిద్దరు జర్నలిస్టులను కాదు పదుల సంఖ్యలో జర్నలిస్టులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు, దాడులతో వేధిస్తుంది. ప్రభుత్వం మీద ప్రజల్లో ఉన్న అసహనాన్ని చూపిస్తున్నందుకే యూట్యూబ్ జర్నలిస్టులపై రేవంత్ రెడ్డి అక్కసు వెళ్ళగక్కుతున్నారు. 6 గ్యారంటీలతోపాటు ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యమని పెద్ద పెద్ద మాటలు చెప్పిన రేవంత్ రెడ్డి, ప్రజలు గొంతు విప్పితేమాత్రంతట్టుకోలేకపోతున్నాడు తన భార్యా పిల్లలనుదూషిస్తున్నారని బాధపడుతున్న రేవంత్ రెడ్డి గతంలో మా మీద అవాకులు చెవాకులు మాట్లాడిన సంగతి మర్చిపోయారా? అని గుర్తు చేశారు,మా పిల్లల ప్రస్తావన తీసుకొచ్చినప్పుడు రేవంత్ కు కుటుంబం గుర్తుకు రాలేదా? నువ్వు మాట్లాడితే మంచిది ఇంకొకరుమాట్లాడితే మంచిది కాదా ? అంటూ కేటీఆర్ ఫైర్ అయ్యారు,రేవంత్ రెడ్డి ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలి. సిగ్గు తెచ్చుకోవాలని హితవు పలికారు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి సోమవారం నాడు రేవతి,తన్వి యాదవ్ లను కలిసి వారికి ధైర్యం చెప్పారు,వారి తరపున న్యాయ పోరాటం చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు,జైల్లో పెడతామంటే భయపడడానికి ఇక్కడ ఎవరూ లేరు. మేమంతా ఉద్యమాల నుంచి వచ్చిన వాళ్ళం. జనం నుంచి వచ్చినవాళ్లం. కేసులకి బెదిరింపులకి భయపడే వాళ్ళంకాదు అని చెప్పారు, రాబోవు రోజుల్లో రేవంత్ రెడ్డి కూడా ఇదే శాస్తి జరుగుతుంది. ఆయనకు వంతపడే వాళ్లకు కూడా జరుగుతుందన్నారు, రేవతి, తన్వియాదవులకు జరిగిందే రేపు మిగితా జర్నలిస్టులకు కూడా జరగవచ్చు,ప్రజల ఆక్రోశాన్ని చూపించడమే వారు చేసిన తప్పా? రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా కచ్చితంగా ప్రశ్నిస్తూనే ఉంటామనీ కేటీఆర్ తెలిపారు,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ అన్ని రంగాల్లో విఫలమైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఒప్పుకున్నాడు. 71 వేల కోట్ల ఆదాయం తగ్గిందని నిన్న స్టేషన్ ఘన్ పూర్ లో రేవంత్ రెడ్డి చెప్పిండు,రేవంత్ అసమర్థ విధానాల వల్లనే ఆదాయం తగ్గింది. తాము వచ్చాక తెలంగాణ లో అన్ని రంగాలు చాలా బాగున్నాయి అని చెప్పుకున్న రేవంత్ రెడ్డి 71 వేల కోట్ల ఆదాయం ఎలా తగ్గిందో చెప్పాలి. తెలంగాణ రైజింగ్ కాదు తెలంగాణ ఈజ్ ఫాలింగ్ అని నిన్ననే ముఖ్యమంత్రి కన్ఫర్మ్ చేశారు. పిచ్చోడైన రేవంత్ రెడ్డి చేతిలో రాయిల తెలంగాణ మారింది. జర్నలిస్టులను జైల్లో పెడతామని నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డికి కాలమే సమాధానం చెబుతుందని కేటీఆర్ వ్యాఖ్యానించారు,దయచేసి మీడియా గొంతు విప్పి రేవంత్ రెడ్డి అక్రమాలపై మాట్లాడాలని కేటీఆర్ కోరారు,

# తెలుగు విశ్వవిద్యాలయంకి సురవరం ప్రతాపరెడ్డి పేరు ఖరారు

కొత్త పేర్లు పెట్టుకోవడం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌గా ఉండగా, తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ పేరు కొనసాగిస్తున్నారు. తెలంగాణలో దానికి కాళోజీ నారాయణ రావు హెల్త్ యూనివర్సిటీగా నామకరణం చేసుకున్నాం.ఇలా మార్చడం వల్ల ఎన్టీఆర్ని అగౌరవపరిచినట్టు కాదని, రెండు రాష్ట్రాల్లో ఒకే పేరుతో యూనివర్సిటీలను కొనసాగిస్తే పరిపాలనలో గందరగోళం ఏర్పడుతుంది. ఈ నేపథ్యంలో హెల్త్ యూనివర్సిటీ పేరును కాళోజీ నారాయణరావుపేరును పెట్టుకున్నామనీ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు,ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ప్రొ. జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంగా నామకరణం చేసుకున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగుతున్న వ్యవసాయ వర్సిటీ రంగా పేరుతో కొనసాగుతోందని సీఎం తెలిపారు,రాష్ట్ర విభజన తర్వాత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి పేరుతో ఉన్న హార్టికల్చర్ యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్‌లో యధాతథంగా కొనసాగుతుండగా, తెలంగాణలో హార్టికల్చర్ వర్సిటీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నాం. తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ కొనసాగుతుండగా తెలంగాణలో వెటర్నరీ యూనివర్సిటీకి స్వర్గీయ పీవీ నరసింహారావు పేరును పెట్టుకున్నాం.ఈ కోవలోనే రాష్ట్ర విభజన తర్వాత తెలుగు విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ పొట్టి శ్రీరాములు పేరుతో కొనసాగుతుండగా, తెలంగాణలో సురవరం ప్రతాప రెడ్డి పేరును ప్రతిపాదించాం. ఈ మార్పు ఒక వ్యక్తి కోసమో, కుటుంబం కోసమో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాదు. మిగతా యూనివర్సిటీలకు పేర్లను ఎలా మార్చుకున్నామో అదే తరహాలో తెలుగు విశ్వవిద్యాలయానికీ మార్పు ప్రతిపాదన చేశామనీ చెప్పారు, ఆరోజుల్లో తెలంగాణకు అసలు భాషనే లేదని అవహేళన చేసిన సందర్భంలో 354 మంది తెలంగాణ కవుల సంచికగా గ్రంథాన్ని తీసుకొచ్చారు. గోల్కొండ పత్రికను ప్రారంభించి ఆనాడు తెలంగాణ ఉద్యమాన్ని సురవరం ప్రతాప రెడ్డి ముందుండి నడిపించారు.రాష్ట్ర విభజన తర్వాత ఏపీఎస్ ఆర్టీసీని టీజీఆర్టీసీగా, ఏపీఐఐసీని టీజీఐఐసీగా, ఏపీపీఎస్సీని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా మార్చుకున్నాం. తెలంగాణ ఏర్పడిన తర్వాత పరిపాలనలో భాగంగా తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు ఉండాలన్న ఉద్దేశంతో యూనివర్సిటీల పేర్లకు మార్పులు చేశామని సీఎం చెప్పారు,ఈ నిర్ణయాల్లో ఎవరినో కించ పరచాలన్న ఉద్దేశం కాదు. పరిపాలన పరంగా ఎదురయ్యే ఇబ్బందులను తొలగించాలని, రాష్ట్ర విశాల ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఈ నిర్ణయాలు తీసుకుంది. పొట్టి శ్రీరాములు ,మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ రోశయ్య పట్ల, ఆర్యవైశ్య సమాజం పట్ల ప్రభుత్వానికి అపారమైన గౌరవం, నమ్మకం, విశ్వాసం ఉందని సీఎం అన్నారు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కలిసి ఇటీవల చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను ఒక హబ్‌గా తీర్చిదిద్దుకున్న నేపథ్యంలో ఆ స్టేషన్‌కు పొట్టి శ్రీరాములు పేరును పెట్టి ఆ ప్రముఖుడి త్యాగాలను స్మరించుకుందాం. ఈ విషయంలో రాష్ట్రం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి ,బండి సంజయ్ చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి.అలాగే, ప్రముఖ నాయకులు రోశయ్య హైదరాబాద్‌లో నివాసమున్న ఇంటికి సమీపంలోని బల్కంపేటలో ఉన్న ప్రకృతి చికిత్సాలయానికి రోశయ్య పేరును పెట్టాలని ప్రతిపాదిస్తున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన సుదీర్ఘ అనుభవజ్ఞులు, ముఖ్యమంత్రిగా గవర్నర్‌గా ఎనలేని సేవలు అందించిన రోశయ్య పేరును పెట్టడం సమంజసం అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు,రోశయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా చేస్తున్న నేపథ్యంలో ఆ చికిత్సాలయంలో రోశయ్య విగ్రహం ఏర్పాటు చేస్తాం. తద్వారా వారి సేవలనుఎల్లప్పుడూస్మరించుకోవచ్చు. ఈ రెండు చర్యల ద్వారా ఆర్యవైశ్యుల పట్ల ఉన్న ప్రత్యేక అభిమానాన్నినిరూపించుకుందాం.” అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

# బిసి రిజర్వేష్ బిల్లు కోసం కేంద్రంపై ఒత్తిడి

(మొదటి పేజీ తరువాయి..)
తాము రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ సైతం తీసుకుంటామన్నారు. ఇక బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ సైతం కలిసి రావాలని కోరుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వివాదాలకు తావు లేకుండా బలహీన వర్గాలకు న్యాయం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. అసెంబ్లీలో ఆమోదానికి బీసీ రిజర్వేషన్ బిల్లు వచ్చింది. ఈ బిల్లు ఆమోదం కోసం చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 42 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించి.. ఈ బిల్లు పెట్టామని పేర్కొన్నారు. అలాగే రాజకీయంగానూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు. బీసీలకు రిజర్వేషన్లపై పార్టీలకతీతంగా ఐక్యంగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 1979లోనే ఈ రిజర్వేషన్ల కోసం మండల్ కమిషన్ వేశారని గుర్తు చేశారు. మండల్ కమిషన్‌తోనే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ శాసనసభలో కీలక బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో సామాజిక వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో పాటు– దేవాదాయ చట్ట సవరణ బిల్లులను ప్రభుత్వం సభ ముందుకు తీసుకొచ్చింది. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు భారాస సంపూర్ణ మద్దతు ఇస్తుందని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ఫలాలు అందినప్పుడే బీసీలు సంతోషిస్తారని అన్నారు. ఈ అంశంపై శాసనసభలో ఏకగ్రీవ తీర్మానానికి, పార్లమెంట్‌లో పోరాటానికి భారాస కలిసి వస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతూ ఓటేస్తామని చెప్పారు. బిల్లుపై రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ఒత్తిడి తీసుకురావాలని హరీశ్‌రావు కోరారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ, బీసీ రిజర్వేషన్ల బిల్లును మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. దేవాదాయ చట్టసవరణ బిల్లును మంత్రి కొండా సురేఖ శాసనసభ ముందుకు తీసుకొచ్చారు. వీటితో పాటు– తెలుగు యూనివర్సిటీ–కి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టే బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఆ తర్వాత వీటిపై పలువురు సభ్యులు మాట్లాడారు. అనంతరం ఈ బిల్లులు సభ ఆమోదం పొందినట్లు– స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రకటించారు.

# పురుడు పోసుకున్న రాజీవ్ యువవికాసం

(మొదటి పేజీ తరువాయి..)
నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లలో ఇప్పటివరకూ కులగణన జరగలేదు. సమాజానికి ఎక్స్ రే వంటి కులగణన దేశమంతా జరగాలని రాహుల్ గాంధీ చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ.. అసెంబ్లీలో బిల్లు కూడా ప్రవేశపెట్టాం. ఎస్సీల వర్గీకరణ కోసం 35 ఏళ్లుగా ఉద్యమం సాగుతోంది. దశాబ్దాలుగా నానుతున్న ఎస్సీ వర్గీకరణపై కూడా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాం. అబద్ధాల పునాదుల మీద మేము ప్రభుత్వాన్ని నడపలేం. గత ప్రభుత్వం భారీగా అవినీతి, దుబారాకు పాల్పడింది. దుబారా ఖర్చులను తగ్గించుకుంటూ అప్పులు చెల్లిస్తున్నాం. ఒక్క ఇసుక విక్రయంలోనే రోజువారీ ఆదాయం రూ.3 కోట్లు పెరిగిందని వివరించారు. రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లలో 17 శాతం పెరుగుదల నమోదైంది. ధరల పెరుగుదలను నియంత్రించడంలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా ఉందని సిఎం అన్నారు. నాకు పరిపాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారు. మంత్రివర్గం నుంచి మంత్రులను తొలగిస్తేనే.. పట్టు ఉన్నట్లా? అధికారులను తొలగించి, బదిలీలు చేస్తేనే పాలనపై పట్టు– సాధించినట్లు అవుతుందా?ఎలాంటి ఆరోపణలు లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నాం. ప్రభుత్వ పథకాల్లో పారదర్శకంగా వ్యవహరించాలని మా ఎమ్మెల్యేలకు.. అసలైన అర్హులకు పథకాలు తప్పకుండా వర్తింపజేయాలని అధికారులకు చెబుతున్నాను. అన్నింటినీ సవ్యంగా సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లడమే నా విధానం. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం కలిగించడమే మా లక్ష్యం అని సీఎం అన్నారు. డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూనే స్వయం ఉపాధి కల్పించాలనేదే ప్రభుత్వ లక్ష్యం. యువ వికాసం పథకాన్ని ఉపయోగించుకొని యువత ఉపాధి కల్పించుకోవాలి. ఉద్యోగాలు లభించక గ్రామీణ యువత ఇబ్బందులు ఎదుర్కొంటోంది. యువ వికాసం పథకాన్ని గ్రామీణ యువత సద్వినియోగం చేసుకోవాలి. ఏడాది వ్యవధిలోనే గ్రూప్–1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు కూడా ఇచ్చాం. రాష్ట్రంలో ఒకప్పుడు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ధర్నాలు జరిగేవి. ఇప్పుడు నోటిఫికేషన్ల మధ్య కొంత గ్యాప్ ఇవ్వాలని ధర్నాలు జరిగే రోజులొచ్చాయి. యువతకు ప్రభుత్వ, ప్రైవేటు– ఉద్యోగాల కల్పనతో పాటు– స్వయం ఉపాధిపైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని భట్టి అన్నారు. రాజీవ్ యువ వికాసం' పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ– నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేయనుంది. యువ వికాసానికి ఇవాళ్టి నుంచి ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 6 నుంచి మే 30 వరకు లబ్ధిదారుల ఎంపిక, యూనిట్ల కేటాయింపు ప్రక్రియ ఉంటుంది.ఎన్నికల వేళ ఇచ్చిన హామీల్లో ఒక్కో హామీని నెరవేరుస్తూ వస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆరు హామీల్లో భాగంగా ఇప్పటికే కొన్ని పథకాలు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం.. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మరో పథకాన్ని ప్రారంభించారు. సోమవారం నాడు.. తెలంగాణలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ స్కీమ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ పథకం ద్వారా 5 లక్షల మందికి రూ. 6 వేల కోట్ల రాయితీ రుణాలు మంజూరు చేయనున్నారు. ఒక్కో లబ్దిదారుడికి రూ. 4 లక్షల వరకు రుణం మంజూరు చేయనున్నారు. 60 నుంచి 80 శాతం వరకు రాయితీతో ఈ రుణాలు మంజూరు చేయనున్నారు. ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఏప్రిల్ 6వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుంది. జూన్ 2వ తేదీన రాయితీ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనుంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున రుణాలు మంజూరు చేయనుంది ప్రభుత్వం. 5 లక్షల మంది యువతకు రూ 6 వేల కోట్లు– ఇవ్వనుంది ప్రభుత్వం. రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తే.. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి సగటు–న 4,200 మందికి లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## డీకే అరుణ ఇంట్లో చోరీపై దర్యాప్తు జరుగుతుంది

**- డీసీపీ విజయ్ కుమార్**

**హైదరాబాద్,మార్చి17( వెలుతురు):**

బీజేపీ ఎంపీ డీకే అరుణ ఇంట్లో చోరీ కేసు వ్యవహారానికి సంబంధించి వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ కీలక వివరాలు వెల్లడించారు. ఆదివారం తెల్లవారుజామున ఎంపీ డీకే అరుణ ఇంట్లోకి అగంతకుడు ప్రవేశించాడని.. ఈ కేసులో సైంటిఫిక్ ఎవిడెన్స్ ఉపయోగించి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు డీసీపీ తెలిపారు. సీపీ కెమెరా ఫుటేజీ ఆధారంగా నిందితుడిని గుర్తించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అయితే, ఇంట్లోకి చొరబడ్డ దొంగ.. ఎలాంటి వస్తువులు దొంగిలించలేదని డీసీపీ తెలిపారు. అసలు అగంతకుడు ఎందుకు వచ్చాడు అనే విషయంపై విచారణ చేస్తున్నామన్నారు. డీకే అరుణ ఇంటి వద్ద, పరిసర ప్రాంతాల్లో పోలీస్ గస్తీ పెంచుతామన్నారు. విచారణకు అవసరమైన వివరాలను డీకే అరుణ ఇచ్చారని డీసీపీ తెలిపారు. దర్యాప్తు కొనసాగుతోందని.. త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని డీసీపీ విజయ్ కుమార్ చెప్పారు. అగంతకుడు ఇంట్లోకి చొరబడటంపై డీకే అరుణ పోలీసులకు కంప్లైంట్ ఇచ్చారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం నాడు డీకే అరుణ నివాసానికి జూబ్లీహిల్స్ పోలీసులు వచ్చారు. ఆమె ఇంటిని పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో ఉన్న సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. అదేవిధంగా ఇంట్లో పని చేసే వర్కర్స్ స్టేట్‌మెంట్ నమోదు చేశారు. ఇక చోరీ వ్యవహారంపై డీకే అరుణ స్పందించారు. జరిగిన మ్యాటర్ అంతా చెప్పేశారు. తమ ఇంట్లోకి ఓ అగంతకుడు ప్రవేశించి అలజడి సృష్టించాడని డీకే అరుణ చెప్పారు. వచ్చిన వ్యక్తి ఇంట్లో ఒక్క వస్తువు కూడా తీసుకుపోలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు కాల్ చేసి మాట్లాడారని ఎంపీ చెప్పారు. తాను 30 ఏళ్లుగా జూబ్లీహిల్స్‌లోనే నివాసం ఉంటున్నానని.. కానీ, ఎప్పుడూ ఇలా జరుగలేదన్నారు. తమకు భద్రత కల్పించాలని సీఎంను కోరినట్లు డీకే అరుణ తెలిపారు. అగంతకుడు రోడ్ నెంబర్ 45లో నుండి తమ ఇంటి వెనుక వైపు నుండి ఎంటర్ అయినట్లు ఎంపీ తెలిపారు. ఉదయం 3.28 గంటలకు ఇంట్లోకి ప్రవేశించి ఇల్లు మొత్తం తిరిగినట్లు ఆమె చెప్పారు. కొన్ని కెమెరాలు ఆఫ్ చేసి, గంటన్నర పైగా ఇల్లు మొత్తం తిరిగాడని తెలిపారు. సీసీఫుటేజీ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని.. ఇంట్లోకి అగంతకుడు వచ్చిన సమయంలో తమ మనమరాలు ఇంట్లోనే ఉందన్నారు. అగంతుకుడుని చూసి గట్టిగా అరిచి ఉంటే, అమ్మాయిపైన ఏదైనా దారుణానికి ఒడిగట్టి ఉంటే ఏంటి పరిస్థితి అనే భయంలో తామున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటన తరువాత ఇంట్లో పిల్లలు భయపడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి, సీపీ కాల్ చేసి అడిగారని.. జరిగిన విషయం మొత్తం చెప్పానన్నారు డీకే అరుణ. అయితే, ఇంట్లో నుంచి వెళ్లిపోయే ముందు రోడ్ నెంబర్ 45 నుంచి అగంతకుడు నాంపల్లి వెళ్లినట్లు పోలీసులు గుర్తించారన్నారు. నాంపల్లి రైల్వే స్టేషన్ నుంచి ఎటు వెళ్లాడనేది ఇంకా క్లారిటీ లేదన్నారు. తనకు ఎవరిపై అనుమానం లేదని.. తమకు ఎవరితోనూ గొడవలు కూడా లేవన్నారు. అగంతకుడు ఎందుకు వచ్చాడనేది పోలీసుల విచారణలో తేలాల్సి ఉందన్నారు ఎంపీ. డీకే అరుణ ఇంట్లో అగంతకుడు చొరబడిన ఘటనపై పోలీసుల దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, జూబ్లీహిల్స్ ఏసీపీలు ఎంపీ డీకే అరుణ ఇంటికి చేరుకున్నారు. సీసీ కెమెరాలను పరిశీలించారు. ఎంపీ ఇంట్లో అగంతకుడు గంటన్నరకు పైగా సంచరించినట్లు పోలీసులు గుర్తించారు. రోడ్ నెంబర్ 45లో ఆటో తీసుకొని నాంపల్లి రైల్వే స్టేషన్ వెళ్లినట్లు గుర్తించారు. ఇంట్లోకి వచ్చిన అగంతకుడు.. కొన్ని సీసీ కెమెరాలను ఆఫ్ చేశాడు. ఇంటి మొత్తాన్ని రెక్కీ నిర్వహించిన తరువాతే ఇంట్లోకి ప్రవేశించినట్లు పోలీసులు గుర్తించారు. అగంతకుడికి, ఇంట్లో పని చేసే పని మనుషులకు ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.

## ఉపాధి హామీలో 250కోట్ల మేర అవినీతి

ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కొన్ని ఇబ్బందులు వచ్చాయి. రూ.250 కోట్ల అవినీతి జాతీయ ఉపాధి హామీ పథకంలో జరిగింది. సాక్షాధారాలు లేక కేవలం రూ.74 కోట్లు మాత్రమే రికవరీ అయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే రూ.71 లక్షలు రికవరీ చేసాము. సంబంధిత అధికారులపై చర్యలు తీస్కుంటున్నాము. జాతీయ ఉపాధి హామీలో సభ్యులు అడిగినట్టు వెజెస్ పెంచడం అనేది కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీస్కోవాలని పవన్ తెలిపారు. ఉపాధి హామీ పథకంలో అవకతవకలకు సంబంధించి శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమాధానం ఇచ్చారు. జాతీయ ఉపాధి హామీ రాజకీయ ఉపాధి హామీ పథకం అయ్యిందని సభ్యులు అన్నారని.. అది గత ప్రభుత్వంలో జరిగిందని ఎన్డీఏ ప్రభుత్వంలో కాదని స్పష్టం చేశారు. పంచాయితీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక.. మొదట దృష్టి పెట్టింది ఉపాధి హామీ పథకంలో జరిగిన అవకతవకలపైనే అని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కొన్ని ఇబ్బందులు వచ్చాయన్నారు.అయినా కూడా సోషల్ ఆడిట్, విజిలెన్స్ సెల్, క్వాలిటీ కంట్రోల్‌పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరుగకుండా చూడాల్సిన వ్యక్తే అవినీతికి పాల్పడినట్లు గుర్తించి ఆయనను తప్పించినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్‌లతో మస్టర్ జాబితాలు సరిగా ఉన్నాయా లేవా అని తనిఖీ చేస్తున్నామన్నారు. 31 మందిపై చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. పనులు చేయకుండానే చేసినట్లు రాసుకున్నారన్నారు. గత అయిదేళ్లుగా ఎన్ఆర్ఈజీఎస్‌ను వైసీపీ ఆదాయ మార్గంగా మార్చుకున్నారని బీజేపీ ఎమ్మెల్యే పార్థసారధి ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన పనులు మరలా మరలా చూపించి... కూలీలుగా రాని వారిని కూలీలుగా చూపించి డబ్బులు తీనేశారని ఆరోపించారు. ఆదోనిలో ఓ విలేఖరి బందువులను మస్టర్‌లో రాసి వారికి పనికి రాకుండా బిల్లు చెల్లించారని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఇతర పార్టీల వారికి మస్టర్ ఇవ్వమని చెప్పారన్నారు. రాజకీయ ఉపాధి హామీ పథకమే తప్ప ప్రజలకు ఉపయోగపడే పథకం కాదు అనేలా మార్చేశారన్నారు. 70 రోజులు అయినా కూలీలకు ఎందుకు డబ్బులు పడడం లేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. 77 మంది ఫీల్డ్ అసిస్టెంట్‌ల అవినీతి వివరాలు తమ కార్యాలయానికి పంపాలని కోరుతున్నట్లు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనిసరావు అన్నారు. వీరిపై చర్యలకు ఆదేశించాలని కోరుతున్నామన్నారు.

## తెలంగాణ వెనుక బడిన తరగతుల కమిషన్



నిరంజన్

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 17:

బి సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసన సభ ఏకగ్రీవముగా చేసిన బిల్లు పట్ల రాష్ట్ర తెలంగాణ వెనుక బడిన తరగతుల కమీషన్ చైర్మన్ జి.నిరంజన్ హర్షం వ్యక్తంచేశారు,విద్యా, ఉద్యోగ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో బి సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసన సభలో ఏకగ్రీవముగా సోమవారం బిల్లులు పాస్ చేయడం చారిత్రాత్మకము. తెలంగాణ చరిత్ర లో ఇది ఒక నూతన అధ్యాయానికి నాంది అని నిరంజన్ అన్నారు, బిసి ల మంచి భవిష్యత్తు కు ఈ బిల్లు ద్వారా అవకాశాలు కలుగుతాయని ఆయన తెలిపారు, ఈ బిల్లు ను రూపొందించడములో కీలక పాత్ర వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ లకు ధన్యవాదాలు తెలియజేశారు, పార్టీలకతీతంగా మద్దతు పలికిన అన్ని రాజకీయ పార్టీల శాసనసభ్యులకు నిరంజన్ కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ బిల్లు కు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతీసుకుంటుందని బి సి ల ఆశయాలను పూర్తి చేస్తుందని విశ్వసిస్తున్నాననీ ఆయన చెప్పారు,బి సి ల రిజర్వేషన్లు అమలు చేయడం లో బి సి కమిషన్ చిత్తశుద్ధితో కృషి చేస్తుందని చైర్మన్ నిరంజన్ అన్నారు.

## ఉద్యోగాల కల్పనతో పాటు స్వయం ఉపాధి

- రాజీవ్ యువవికాసం మంచి పథకం: సీతక్క



హైదరాబాద్,మార్చి17( వెలుతురు):

నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూనే మరోవైపు స్వయం ఉపాధి కల్పించాలనేది మా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. యువ వికాసం పథకం ఉపయోగించుకుని యువత ఉపాధి కల్పించుకోవాలని సూచించారు. ఉద్యోగాలు లభించక గ్రామీణ యువత ఇబ్బందులు ఎదుర్కొంటోందని.. వారికి ఉపాధి కల్పించేందుకు ఈ పథకం తీసుకొచ్చామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిందని గుర్తు చేశారు. ఇందిరమ్మ పాలనలో యువతకు అండగా ఉంటామని పేర్కొన్నారు మంత్రి సీతక్క. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. యువత ఆర్థికంగా నిలదొక్కుకునేందుకే రాజీవ్ యువ వికాస పథకం తీసుకొచ్చామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు కాంగ్రెస్ సర్కార్ అండగా ఉంటు-ందని హామీ ఇచ్చారు. రాజీవ్ యువ వికాసం పథకం ఆన్‌లైన్ అప్లికేషన్ల పక్రియ సోమవారం నుంచి ప్రారంభం అయ్యింది. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువత ఎవరైనా ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు అప్లికేషన్ల వెరిఫికేషన్ కొనసాగుతుంది. అర్హులను ఎంపిక చేసి, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున (జూన్ 2) లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తారు. ఈ పథకం కింద ఒక్కొక్కరు గరిష్టంగా రూ.3 లక్షల వరకు ప్రభుత్వం నుంచి సబ్సిడీ పొందవచ్చు. ఈ పథకం కింద దాదాపు 5 లక్షల మందికి రూ.6 వేల కోట్లతో సబ్సిడీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేయనుంది. దీన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా అమలు చేయనుంది. ఈ పథకానికి సంబంధించిన అర్హతలు, ఎంపిక విధానం తదితర వివరాలు ఆయా కార్పొరేషన్ల వెబ్‌సైట్‌లో ఇప్పటికే వెల్లడించారు.

## ఒకప్పుడు ఉద్యోగాల కోసం ధర్నాలు

- ఇప్పుడేమో నోటిఫికేషన్ల మధ్య గ్యాప్ కోసం ధర్నాలు
- ఉద్యోగాలు, ఉపాధి పథకాలతో యువతను ఆదుకుంటున్నాం
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్,మార్చి17( వెలుతురు):



తెలంగాణలో ఒకప్పుడు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ధర్నాలు జరిగేవి.. కానీ ఇప్పుడు నోటిఫికేషన్ల మధ్య కొంత గ్యాప్ ఇవ్వడంటూ ధర్నాలు జరిగే రోజులు వచ్చాయని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని యువతకు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి కల్పించడంపై దృష్టి సారించామని ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే రాజీవ్ యువ వికాసం స్కీమ్ ప్రారంభించామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి సోమవారంప్రారంభించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, జూపల్లి, ఎమ్మెల్యేలు కూనంనేని, అక్బరుద్దీన్ ఓవైసీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ల ద్వారా పథకాలు ప్రకటించారు కానీ నిధులు ఇవ్వలేదు.. స్కీములు అమలు చేయలేదని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ జరగాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని అన్నారు. గత దశాబ్ద కాలంలో రాష్ట్రంలో గ్రూప్ 1 పోస్టుల భర్తీ జరగలేదని.. కానీ మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే గ్రూప్ 1 పరీక్ష నిర్వహించి ఫలితాలు విడుదల చేశామని పేర్కొన్నారు. టీ-జీపీఎస్ నుంచి ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తున్నామన్నారు. యువతకు ఓ వైపు ఉద్యోగాలు కల్పిస్తూనే.. మరోవైపు స్వయం ఉపాధికి ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ స్వయం ఉపాధికి ఒక్క పథకం కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు సెల్ఫ్ ఎంప÷-లాయిమెంట్ కోసమే రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చామని తెలిపారు. ఇప్పటి వరకు ఎక్కడా ఒకేసారి 5 లక్షల మంది యువతకు రూ.6 వేల కోట్ల రుణాలివ్వలేదన్నారు. రాజీవ్ యువ వికాసం స్కీమ్ ప్రారంభోత్సవ తేదీ నుంచి యువతకు రుణాలు మంజూరు చేసే వరకు పక్కాగా తేదీలు ప్రకటించామని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం (జూన్ 2) రోజున 5 లక్షల మంది యువతకు రుణాలిస్తామని తెలిపారు. రాష్ట్ర యువత భవిష్యత్ కోసమే రాజీవ్ యువ వికాసం స్కీమ్ అని పునరుద్ఘాటించారు.

# 42 శాతం రిజర్వేషన్లు అమలుకు కలిసికట్టుగా పోరాటం చేద్దాం: సీఎం

- రాజకీయాలకు అతీతంగా పీఎం ను కలుద్దాం
- మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీలు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 17:



బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడానికి రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అందుకు నాయకత్వం వహించడానికి సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు. ఈ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించే వరకు విశ్రమించేది లేదని సోమవారం నాడు శాసనసభ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగ, అలాగే రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి సంబంధించి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శాసనసభలో ప్రతిపాదించిన రెండు వేర్వేరు బిల్లుపై ముఖ్యమంత్రి మాట్లాడారు. ఈ విషయంలో రాజకీయ పార్టీల నాయకులందరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని కలుద్దామని చెప్పారు. అందుకు ప్రధాన ప్రతిక్ష నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుతో పాటు అందరంకలిసికట్టుగా కేంద్ర ప్రభుత్వం వద్దకు వెళదామని అన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో వీలైనంత తొందరగా ప్రధాని మోదీని కలవడానికి ప్రయత్నిద్దామని చెబుతూ, అందుకు సంబంధించి వారి అపాయింట్ మెంట్ కోరుతూ లేఖ రాయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ని సీఎం ఆదేశించారు. ప్రధానమంత్రి తో పాటు లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ని కలిసి అన్ని విషయాలు వివరించి పార్లమెంట్ లో ఈ అంశాన్ని చర్చించడంతో పాటు సహకరించాలని కోరుదామని సీఎం అన్నారు. శాసనసభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లుకు మద్దతుగా రాజకీయాలకు అతీతంగా, సిద్ధాంతాలకు అతీతంగా జెండాలు, ఎజెండాలకు అతీతంగా బలహీన వర్గాలకు అండగా ఏకాభిప్రాయంతో నిలబడ్డాయని ఒక సందేశాన్ని పంపించడంలో సహకరించినందుకు ముఖ్యమంత్రి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు. శాస్త్రీయ పద్ధతిలో బీసీల గణాంకాలు తేల్చకుండా రిజర్వేషన్లు 50 శాతానికి మించొద్దనిసుప్రీంకోర్టుచెబుతున్నందున, దేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణలో పారదర్శకంగా ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కులగణన సర్వేను చేసి లెక్కలు తేల్చిందని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. బీసీ కులగణన విషయంలో 4 ఫిబ్రవరి 2024 మంత్రిమండలి తీర్మానంతో ప్రారంభించి సరిగ్గా ఏడాది పూర్తయ్యేలోగా తిరిగి 4 ఫిబ్రవరి 2025 న శాసనసభలో తీర్మానం ఆమోదించే వరకు జరిగిన ప్రక్రియను ముఖ్యమంత్రిరేవంత్రెడ్డివివరించారు. అందుకు గుర్తుగా ప్రతి ఏడాది ఫిబ్రవరి 4 న సోషల్ జస్టిస్ డేగా నిర్వహించుకోవాలని శాసనసభ ఆమోదించిన విషయాన్ని గుర్తుచేశారు. "ప్రభుత్వం నిర్వహించిన సర్వే తేల్చిన లెక్క నూటికి నూరు శాతం కరెక్ట్. ఈ సర్వే ప్రకారం బలహీనవర్గాలు 56 శాతం ఉన్నట్టు తేలింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని గతంలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాం. ఇప్పుడు బిల్లు ప్రవేశపెట్టడం ద్వారా చట్టబద్ధత కల్పిస్తున్నాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునే వరకు విశ్రమించేది లేదు" అని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

# నిరసనలు తెలపడం విద్యార్థుల హక్కు

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో నిరసనలపై నిషేధం విధించడం దారుణం**

**వెంటనే నిషేధాన్ని ఎత్తివేయాలని డిమాండ్**

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 17:



ఉద్యమాల పురిటిగడ్డ ఉస్మానియా యూనివర్సిటీలో నిరసనలు తెలపడంపై నిషేధం విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేయడం అప్రజాస్వామికమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు,తెలంగాణ ఉద్యమంలో, విద్యార్థుల హక్కులకు సంబంధించిన ఎన్నో పోరాటాల్లో కీలకపాత్ర పోషించింది ఓయూ విద్యార్థులే అని ఆయన గుర్తు చేశారు, ప్రజాస్వామ్య భారతదేశంలో నిరసన తెలపడం పౌరుల ప్రాథమిక హక్కు. దీనికితోడు కనీస విద్య, నివాస వసతులు కూడా కల్పించలేని ఉస్మానియా వర్సిటీ యాజమాన్యానికి తమ ఆందోళన తెలియజేయడం విద్యార్థుల హక్కు. కానీ, విద్యార్థులు కనీసం నిరసన తెలపకుండా పోలీసుల పహారాలో అణచి వేయాలని చూస్తే.. తెలంగాణ సమాజం చేతులు ముడుచుకొని అంగీకరించదనికిషన్ రెడ్డి పేర్కొన్నారు,ఇలాగే విద్యార్థుల హక్కులను అణిచివేయడానికి ప్రయత్నించిన కేసీఆర్‌ను ఫాంహౌజ్ కే పరిమితం చేసిన తెలంగాణ ప్రజలు.ఒంటెద్దు పోకడలతో వ్యవహరిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే గద్దెదించడం తెలంగాణ విద్యార్థి, యువతకు పెద్ద విషయం కాదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హెచ్చరించారు,రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశత్వ పోకడలు పక్కన పెట్టి విద్యార్థుల హక్కులను హరించేలా విడుదల చేసిన సర్క్యులర్ వెంటనే వెనక్కు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు,విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమ వేధింపులను ఆపడంతోపాటు వారిపై పోలీసు నిర్బంధాన్ని ఉపసంహరించుకోవాలి. ఈ విషయంలో ఓయూ విద్యార్థులకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు తెలియచేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు,

# రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్ విధానం

- ఏప్రిల్ మొదటి వారంలో పైలట్ ప్రాజెక్ట్
- నిషేధిత జాబితాలోని గజం స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసినా కఠిన చర్యలు తప్పవు
- ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియ మరింత వేగవంతం చేయాలి
- రెవెన్యూ ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ వెలుతురు మార్చి 17:



ప్రజలకు సమర్ధవంతంగా, సులువుగా , పారదర్శకంగా అవినీతి రహితంగా మరింత మెరుగైన సేవలు అందించేలా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ తో పాటు బయోమెట్రిక్ విధానాన్ని తీసుకురాబోతున్నామని రెవెన్యూ ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. సోమవారం సచివాలయంలో స్టాంప్స్ & రిజిస్ట్రాషన్ శాఖపై దాదాపు మూడు గంటల పాటు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్టాంప్స్ &<రిజిస్ట్రేషన్ సెక్రెటరీ జ్యోతి బుద్ధప్రకాష్, సిసిఎల్ఎ సెక్రటరీ మంధా మకరంద్ , ఐటీ సెక్రటరీ బావేష్, ఆరు జోన్ల డిఐజీలు, ఉమ్మడి జిల్లాల జిల్లా రిజిస్ట్రార్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ప్రస్తుతం ఒక డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కు కనీసం 45 నిముషాల నుంచి గంటకు పైగా సమయం పడుతుందని, ఈ స్లాట్ బుకింగ్ విధానం ద్వారా పది నుంచి 15 నిముషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. ఈ స్లాట్‌బుకింగ్ విధానాన్ని ఏప్రిల్ మొదటివారంలో పైలట్ ప్రాజెక్ట్ కింద కొన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలుచేయబోతున్నామని వెల్లడించారు. డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం సామాన్యులు నిరీక్షించే పరిస్థితి లేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆధునీకరిస్తున్నామని ప్రకటించారు. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, చాట్ బోట్స్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. స్లాట్ బుకింగ్ విధానాన్ని దృష్టిలో పెట్టుకొని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రీ ఆర్గనైజేషన్ చేయాలని అధికారులకు సూచించారు. నిషేధిత జాబితాలో ఉన్న ఆస్తులను ఎట్టిపరిస్థితులలోనూ సబ్ రిజిస్ట్రార్‌లు రిజిస్ట్రేషన్ చేయకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని , భూ భారతి తరహాలో ప్రత్యేకంగా ఒక పోర్టల్‌ను ఏర్పాటు చేసి నిషేధిత ఆస్తుల వివరాలను అందులో పొందుపరచి రెవెన్యూశాఖకు అనుసంధానం చేయాలని సూచించారు. నిషేధిత జాబితాలో ఉన్న గజం స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసినా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిషేధిత జాబితాలో ఉన్న ఆస్తులలో గజం భూమిని రిజిస్ట్రేషన్ చేసిన క్షణంలోనే తన కార్యాలయంతోపాటు స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ కార్యాలయంలో డిస్ ప్లే అయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం. లక్షలాది కుటుంబాలకు మేలుచేసే ఎల్. ఆర్. ఎస్. ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా రిజిస్ట్రార్‌లు ప్రతిరోజు దీనిపై సమీక్షించాలని ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులపై ఏమైనా సందేహాలుంటే సబ్ రిజిస్ట్రార్లు ఉన్నతాధికారులతో మాట్లాడి సందేహాలు నివృత్తి చేసుకొని సమస్యను పరిష్కరించాలే తప్ప దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకూడదు. ఎల్ ఆర్ ఎస్ కోసం ప్రజలు రెండు మూడు సంవత్సరాల నుంచి ఎదురు చూస్తున్నారని వారి ఆవేదన అర్థం చేసుకొని నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తులు పరిష్కరించాలి. కానీ తప్పుచేసి ప్రజలను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయవద్దని హితవు పలికారు. జిల్లా సబ్ రిజిస్ట్రార్లు ఆఫీసుకే పరిమితం కాకుండా ప్రతివారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను సందర్శించాలని ఆదేశించారు.

# ఓయూ క్యాంపస్‌లో విద్యార్థుల ర్యాలీ

- పోలీసుల మొహరింపుపై ఆగ్రహం

హైదరాబాద్,మార్చి17( వెలుతురు):

ఉస్మానియా యూనివర్సిటీలో అన్ని రకాల ఆందోళనలను నిషేధిస్తూ అధికారులు సర్క్యులర్ విడుదల చేసిన నేపథ్యంలో ఓయూలో తీవ్ర ఉద్రిక్తత కొనసాగుతోంది. క్యాంపస్ మొత్తం ఖాకీల అడ్డాగా మారిపోయింది. పరిపాలన భవనం గేటు వద్ద పదుల సంఖ్యలో పోలీసులు, మరోవైపు పదుల సంఖ్యలో ఓయూ సెక్యూరిటీ- సిబ్బందిని మోహరించారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మెయిన్ లైబ్రరీ నుండి ఆర్ట్స్ కళాశాల వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిరసన ప్రదర్శన నిర్వహించిన అనంతరం లా కళాశాల ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించేందుకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో విద్యార్థులు ఓయూ వీసీ, ప్రభుత్వం, పోలీసులకు వ్యతిరేకంగా నినదించారు. పోలీసులు అడ్డుకోగా విద్యార్థులు ప్రతిఘటించారు. ఈ నేపథ్యంలో ఇరుపక్షాల మధ్య తీవ్ర తోపులాట చోటు-చేసుకుంది. అక్కడ ఉన్న విద్యార్థి నాయకులను అందర్నీ పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకొని అంబర్‌పేట,నల్లకుంట పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. యూనివర్సిటీలను నిర్వీర్యం చేసే కుట్ర రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది అని ఆరోపించారు. వర్సిటీలో విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేసే పని ప్రభుత్వం చేస్తోందని మండిపడ్డారు. ఉస్మానియా ఉద్యమ స్ఫూర్తి ముఖ్యమంత్రి కి ఏం తెలుసని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇకనైనా కక్షపూరిత రాజకీయ పాలన మానుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఓయూ విద్యార్థులను వాడుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. ఉస్మానియా విద్యార్థులతో బస్సు యాత్ర చేయించింది



అప్పుడే మర్చిపోయారా అని దుయ్యబట్టారు. తమ హక్కుల కోసం పోరాడే విద్యార్థులను అణగదొక్కేందుకు ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టు-కొని నిర్బంధం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి-కై-నా అధికారులు జారీ చేసిన సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల రాజ్యాంగ హక్కులను అణిచివేసేందుకు నియంతృత్వ మార్గాలను ఎంచుకున్న ఓయూ వైస్ ఛాన్సలర్ చర్యలను తీవ్రంగా ఖండించారు. వైస్ ఛాన్సలర్ ఎం.కుమార్ తీరు నియంతృత్వ పోకడలతో ఉన్నదని మండిపడ్డారు. యూనివర్సిటీ-లలో ప్రజాస్వామ్య చర్చలు, పరిశోధనలు సహజమైన అంశమని గుర్తు చేశారు. దేశంలో, రాష్ట్రంలో సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ అంశాల్లో అన్యాయం జరిగితే ఓయూ విద్యార్థులు స్పందిస్తారని చెప్పారు. తెలంగాణ ఉద్యమం మొదలు అనేక ప్రజాస్వామ్య ఉద్యమాలకు ఓయూ వేదికగా ఉన్నదని గుర్తు చేశారు. విద్యార్థులు తమ సమస్యల పరిష్కారానికి, రాజ్యాంగం కల్పించిన హక్కుల అమలుకు ఉద్యమాలు నిర్వహిస్తారనే కనీస అవగాహన లేకుండా సర్క్యులర్ జారీ చేయడం అధికారుల అజ్ఞానానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. ఓయూ అభివృద్ధికి, ఓయుకు నిధులు కోసం ఓయూ విద్యార్థి సంఘాలు, ప్రొఫెసర్లు ఉద్యమించడం సాధారణమేనని చెప్పారు. కానీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మాత్రం విద్యార్థుల సంక్షేమం గాలికొదిలి, యూనివర్సిటీ- అస్తిత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులపై చెత్త నిర్ణయాలు రుద్దాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. వర్సిటీ-లో అకడమిక్ వాతావరణ కాపాడటం అంటే విద్యార్థులకు అవసరమైన టీ-చర్ పోస్టుల భర్తీ గురించి మాట్లాడటమని అభిప్రాయపడ్డారు. కానీ అధికారులకు విద్యాసదుపాయాలు, వసతులు మెరుగు పరచడం అనే కనీస అవగాహన లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు నెలల వీసీ పాలనలో ఆయన విద్యార్థులతో, విద్యార్థి సంఘాల నాయకులతో ఒక్క సమస్య మీద కూడా చర్చించలేదని గుర్తు చేశారు. దివ్యాంగ విద్యార్థులు తమ సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తే, వారిని అమానుషంగా అరెస్టు చేయించి, కేసులు నమోదు చేశారని వాపోయారు. ఓయూ వైస్ ఛాన్స్లర్ అంటే విద్యార్థులు, ప్రొఫెసర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ కు అందుబాటులో ఉండాలి అనే సోయి మరిచి, తానొక కార్పొరేట్ కంపెనీ సీఈవోగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఓయూ అభివృద్ధికి బడ్జెట్ లో నిధులు కేటాయించి, విశ్వ విద్యాలయాల సమస్యలు పరిష్కరించాలని విద్యార్థి సంఘాలు కోరుతుంటే దానికి విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం వైస్ ఛాన్సలర్ల ద్వారా ఇటు-వంటి అణిచివేత చర్యలకు దిగుతుందా అనే సందేహాలు విద్యార్థులలో కలుగుతున్నాయని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రభుత్వ పెద్దలు ఈ అంశంపై తక్షణమే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది ప్రభుత్వ విధానమైతే ఓయూ విద్యార్థులు ఆగ్రహానికి గురి కావల్సి ఉంటుందని హెచ్చరించారు.

# సంపాదకీయం..

## వెన్నాడుతున్న ఉక్రెయిన్ యుద్ధం నీడలు !

ఇప్పటికే అంతా సద్దుమణిగిందనుకుంటున్న తరుణంలో ఉక్రెయిన్ యుద్ధం ప్రంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసింది. పుతిన్ తగ్గినట్లు తగ్గి..యుద్ధం ముగిస్తున్నామని ప్రకటించినా,యుద్దజ్వాలలు ఆగడం లేదు. వరుసగా ఉక్రెయిన్‌పై తాజా డ్రోన్ దాడులు పుతిన్ యుద్ధకాంక్షను తెలియచేస్తున్నాయి. యుద్ధ నివారణకు ట్రంప్ మధ్యవర్తిత్వం పనిచేయడం లేదని గుర్తించాలి. ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచ దేశాలను తలాకుతలం చేస్తోంది. పుతిన్ హెచ్చరికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచ దేశాధినేతలంతా ముందు రష్యాతో చర్చించి యుద్ధాన్ని అంతమొందించే చర్యలకు దిగకుండా రెచ్చగొట్టే చర్యలకు దిగుతూ రావడంతో ఇది రావణకాష్టంలా తయారయ్యింది. దీంతో ఉక్రెయిన్‌ను మరింతగా రెచ్చగొట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో ప్రపంచ దేశాలపై వంటనూనెలు, పెట్రో ధరలపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ క్రమంలో ట్రంప్ పగ్గాలు చేపట్టిన తరవాత ముందుగా ఉక్రెయిన్ యుద్దాన్ని నిరోధించడానికి పూనుకున్నారు. రష్యాను కూడా ఒప్పించారు. అయితే దాడులు కొనసాగడం ఆందోళనకరంగా తయారయ్యింది. ప్రధానంగా ఇప్పటికే ఉక్రెయిన్ భారీగా నష్టపోయింది. అలాగే రష్యాకూడా నష్టపోయింది.ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు అతలాకుతలం అయ్యాయి. అందువల్ల ప్రపంచ దేశాల నేతలు ఇప్పుడు మరింత బాధ్యతగా వ్యవహరించాలి. ప్రపంచ సంక్షోభాన్ని నివారించగలగాలి. అందుకు ఇగోలు పక్కన పెట్టి ముందుకు రావాలి. ఉక్రెయిన్ యుద్దాన్ని నివారించాలి. అమెరికా తదితర దేశాలు ఇంకా ఉక్రెయిన్‌ను రెచ్చగొట్టే యత్నాలను ఆపాలి. అప్పుడే ప్రపంచ దేశాలకు శాంతి కలుగుతుంది. మూడో ప్రపంచ దేశాలు మరింత దెబ్బతినకుండా చూడాలి. ఉక్రెయిన్ యుద్ధసంక్షోభ ఫలితంగా ఇంధన ధరలు పెరిగిన ప్రభావం ఎరువుల ఉత్పత్తిపై కనిపిస్తుందని పరిశోధకుల అంచనా. ఇలాగే యుద్ధం కొనసాగితే ఆహార సంక్షోభం కూడదా పెరుగుతుంది. దీనిని నివారించకుంటే తీవ్ర పరిణమాలు ఉంటాయన్న హెచ్చరికలు వస్తున్నాయి. ఉక్రెయిన్ యుద్ధ ఫలితంగా ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్, వంటచమురు ధరలకు రెక్కలు వచ్చాయి. త్వరలో ఈ ప్రభావం ప్రపంచ ఆహార వ్యవస్థపై పడుతుందని ఆందోళనలున్నాయి. తాజాగా ఈ ప్రభావం ఎరువుల ఉత్పత్తిపై పడుతుందని, దీంతో ఒక్కమారుగా వీటి ధరలు పెరిగి పంట ఉత్పత్తి భారీగా క్షీణిస్తుందని అంచనా వేస్తున్నారు. ఎరువుల ఉత్పత్తి తగ్గడం తత్ఫలితంగా ఆహార పదార్థాల ఉత్పత్తి తగ్గడం కలిసి అంతిమంగా ప్రపంచ ఆహార భద్రతను ప్రమాదంలోకి నెడతాయని ప్రపంచం ఆందోళన చెందుతోంది. ఆయాదేశాల ప్రభుత్వాలు తక్షణం తగిన చర్యలు తీసుకోకపోతే చాలామంది కరువు రక్కసికి బలికాక తప్పదని నిపుణుల హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మనదేశంలో ప్రజలను బతికించుకోవాలంటే ప్రభుత్వాలు ముందుగా మేలుకొని ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టడం, దేశీయంగా ఎరువుల ఉత్పత్తిని పెంచడం, పేదరిక రేఖకు దిగువన ఉన్నవారికి తగినంత ఆహార భద్రత కల్పించడం, సరిపడా ఆహారధాన్యాలను సమీకరించి నిల్వ చేసుకోవడం తదితర చర్యలు చేపట్టాలని సూచించారు. ఇంధన ధరల పెరుగుదల అమ్మోనియా ఉత్పత్తిపై ప్రభావం చూపనుంది. అలాగని ఎరువులు తక్కువగా వాడితే దాని ప్రభావం దిగుబడి, నాణ్యతపై పడుతుంది. ఇంధన ధరల పెరుగుదల ప్రభావంతో ఎరువుల రేట్లు విపరీతంగా పెరిగి ఉంటాయి. దీనివల్ల రైతు తక్కువగా ఎరువులు కొనుగోలు చేయడం జరగవచ్చని, ఇది కమతంలో పంట దిగుబడి తగ్గడానికి దారితీస్తుందని విశ్లేషించారు. ప్రపంచ ఎరువుల ఉత్పత్తికి అవసరమైన ముడి పదార్ధాల సరఫరా అత్యధికంగా రష్యా, ఉక్రెయిన్ నుంచి జరుగుతుంది. యూరప్‌లో అతిపెద్ద ఎరువుల ఉత్పత్తిదారైన యారా కంపెనీ అవసర ముడిపదార్థాలను ఉక్రెయిన్ నుంచి కొంటుంది. సంక్షోభం కారణంగా ఉక్రెయిన్ పతనమవడం, రష్యాపై ఆంక్షలు విధించడం ముడిపదార్ధాల సరఫరాపై ప్రభావం చూపనున్నాయి. బెలారస్, రష్యాలు ప్రపంచ పొటాషియం ఉత్పత్తిలో మూడోవంతును ఉత్పత్తి చేస్తున్నాయి. ఎరువుల తయారీలో పొటాషియం కూడా కీలకపాత్ర పోషిస్తుంది. మొత్తంగా ప్రంపం ఇప్పుడుఉన్న పరిస్థితులను దారికి తెచ్చే ప్రయత్నాలు తీవ్రంచేయాల్సి ఉంది. రషా-ఉక్రెయిన్ యుద్ధం అగితే తప్ప సాధారణ స్థితికి వచ్చేలా లేదు. ప్రపంచల ఏదాలపై తీవ్ర ప్రబావం చూపుతున్న ఈపరిణమాలను ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలి. ప్రధానంగా భారత ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతోంది. ద్రవ్యోల్బణం కట్టడి కావడం లేదు. ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. దేశీయంగా వంటనూనెలకు ప్రోత్సాహం దక్కడం లేదు. దేశీయంగా ఆహారధాన్యాల స్వయం సమృద్ధి సాధించినా దిగుబడులపై ఆధారపడడంతో మనదేశం భారీ మూల్యం చెల్లించుకుంటోంది. ఈ దశలో మన పాలకులు గట్టి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. దేశీయంగా పంటలకు ప్రోత్సాహకాలు పెంచాలి. పంటించిన పంటలను గిట్టుబాటు ధరలు ఇచ్చి కొనుగోలు చేయాలి. వీటిని ప్రజలకు తక్కువ ధరలకు సరఫరా చేయగలగాలి. అప్పుడే దేశంలో ఆర్థికవ్యవస్థ బలోపేతం కాగలదు. ప్రజలకు ఆహారపదార్థాలు అందుబాటులోకి రాలవు. అందుకు కఠిన చర్యలు తీసుకుని ముందుకు సాగితే మన ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకోగలదు.

# జిల్లాలో ఏటా గడ్డు పరిస్థితులే

- పంటలు పండించినా దక్కని ధరలు
- పసుపు రైతులను పట్టించుకోని పాలకులు



**నిజామాబాద్,మార్చి17( వెలుతురు):** వ్యవసాయమే ప్రధాన జీవనాధారమైన జిల్లాలోని రైతులకు యేటా గడ్డు పరిస్థితులే ఎదురవుతున్నాయి. ఏటా అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు. ఓ యేడు నష్టం వచ్చినా.. మరో యేడు లాభం రాక పోతుందన్న అతి ధీమాతో పంటలను సాగు చేస్తున్న రైతన్నలను అతివృష్టి, అనావృష్టి, చీడపీడల బెడద, మద్దతుధర కరువై గోస పడుతున్నారు. ప్రస్తుతం పసుపు ధరలు రైతులను దెబ్బతీసాయి. పసుపు బోర్డు ఏర్పాటు చేసినా పెద్దగా లాభం లేదని రైతులే వాపోతున్నారు. దీనిపై అధ్యయనం చేయల్సి ఉంది. పసుపు రైతులు ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. వ్యవసాయం తప్ప మరే ఇతర రంగంలోనూ పరిజ్ఞానం లేకపోవడంతో గత్యంతరం లేక సాగు పనులనే నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. జిల్లాలో ప్రధానంగా పత్తి, సోయా, కంది, శనగ పంటలను సాగు చేస్తుంటారు. జిల్లావ్యాప్తంగా లక్షా 42వేల మంది రైతులు ఉన్నారు. మొత్తం 5లక్షల 75వేల ఎకరా ల సాగుభూమి అందుబాటులో ఉంది. మరో లక్షా ఎకరాల వరకు పోడు భూమి ఉన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. జిల్లాలో ఎక్కువగా వర్షాధార పంటలనే పండించడంతో.. యాసంగిలో సాగు విస్తీర్ణం గణనీయంగా పడిపోతోంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు, రైతుబీమా పథకా లు అన్నదాతకు అండగా నిలుస్తున్నా.. బిందుసేద్యం, చిన్న నీటి పథకాలపై నిం దూ నిర్లక్ష్యమే కనిపిస్తోంది. అలాగే ఎరువులు, విత్తనాల ధరలపై నియంత్రణ లేకపోవడం, సబ్సిడీలను ఎత్తివేయడంతో పెట్టుబడి ఖర్చులు పెరిగిపోయి రైతన్నలు కుదేలవుతున్నారు. కౌలు రైతుల పరిస్థితి అయితే మరీ దయనీయంగా మారింది. కొనుగోళ్లకు కొర్రీలే..పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామని అధికార పార్టీ నేతలు ఆర్భాటాలు చేస్తున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం భిన్నమైన పరిస్థితులే కనిపిస్తున్నాయి. కొద్ది మొత్తంలో పంటలు కొనుగోలు చేయడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. పత్తి పంట కొనుగోళ్లలోనూ తేమశాతం పేరిట కోతలు విధించడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. అలాగే కంది పంట కొనుగోళ్లలోనూ అధికారులు ఇదే తీరును ప్రదర్శిస్తున్నారు. ప్రభుత్వ మద్దతుధర కంటే బయట మార్కెట్‌లోనే ధర ఎక్కువగా ఉందని అధికారులు చెబుతున్నారు. ప్రైవేట్ వ్యాపారులు మాత్రం వివిధ రకాలుగా కోతలు పెట్టి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులతో రైతుల కష్టమంతా దళారుల పాలే అవుతోందని అన్నదాతలు వాపోతున్నారు. పాలకులు మారినా.. జిల్లాలో రైతు ఆత్మహత్యలు మాత్రం ఆగడం లేదు. ప్రతియేటా పంట దిగుబడులు చేతికొచ్చిన సమయంలోనే ఎక్కువ మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దిగుబడి రాక కొందరు అప్పుల భారం పెరిగిపోవడంతో, మరికొందరు బెంగపెట్టుకొని ఉసురు తీసుకుంటున్నారు. గతంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కిసాన్‌సెల్‌ను ప్రారంభించినా.. ప్రస్తుతం మున్నాళ్ల ముచ్చటగానే మారింది. జిల్లాలో సాగునీటి వసతి అంతంత మాత్రంగానే కనిపి స్తోంది. రైతులు ఎక్కువగా వర్షాధార పంటలనే సాగు చేస్తు న్నారు. నీటి ఆధారంగా పండించే వరి పంట జిల్లావ్యాప్తంగా వెయ్యి ఎకరాల లోపే ఉందంటే నీటి వసతి ఏ మేరకు ఉందో తెలు స్తూనే ఉంది. జిల్లా వ్యాప్తంగా 5లక్షల 75వేల ఎకరాల సాగుభూమి ఉండగా.. కేవలం 2లక్షల 40వేల ఎకరాలకు మాత్రమే చెరువులు, బావులు, బోరుబావులు, కుంటలు, కాల్వలు, ప్రాజెక్టుల ద్వారా నీటి వసతి అందుతోంది. మిగితా ఎకరాలలో వర్షాధారం ద్వారానే పంటలు పండించాల్సి వస్తుంది. జిల్లాలో ప్రధానంగా సాత్నాల, మత్తడివాగు ప్రాజెక్టులు ఉన్నా.. వాటి కింద కాల్వల పరిస్థితి అధ్వానంగా తయారు కావడంతో సగం ఆయకట్టుకే నీరందించే పరిస్థితి ఏర్పడింది. గత కొన్నేళ్లుగా పెన్‌గంగా నదిపై నిర్మిస్తున్న కోర్టా-చనకా బ్యారేజీకి నిధుల కటకటతో పనులు అసంపూర్తిగానే నిలిచిపోయాయి. అలాగే ఇప్పటికీ కుప్టి ప్రాజెక్టు పునాదులు కూడా పడడం లేదు. ఇదిగో.. అదిగో అంటూ నేతలు ఊరిస్తూ వస్తున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలి: సంగెపు బొర్రన్న, రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడుఎన్నో ఇబ్బందులతో సతమతమవుతున్న జిల్లా రైతాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి. ప్రభుత్వం ఒకపక్క రైతు ఆత్మహత్యలను నివారించామ ని చెబుతున్నా.. జిల్లాలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతూనే ఉన్నారు. సరైన పంట దిగుబడులు రాక కొందరు, చేసిన అప్పులు తీర్చలేక మరికొందరు ఉసురు తీసుకుంటూనే ఉన్నారు. అరకొరగా బీమా సొమ్మును అందిస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందే తప్ప, రైతు ఆత్మహత్యల నివారణకు శాశ్వత పరిష్కారం చూపడం లేదు. అలాగే పండించిన పంటలను అమ్ముకునేందుకు కూడా రైతులు పడరాని పాట్లు పడాల్సి వస్తోంది.

# కొండగట్టులో ఏటా తాగునీటి ఎద్దడి

- వేసవిలో మరింత తీవ్రం కానున్న సమస్య



**జగిత్యాల,మార్చి17( వెలుతురు):** కొండపైన తాగునీటి సమస్య అత్యంత తీవ్రంగా ఉంది. యేటా హనుమాన్ జయంత్యుత్సవాలకు ట్యాంకర్ల ద్వారా నీరు తెప్పించాల్సిన పరిస్థితి ఉంది. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కోనేరులో స్నానాలు చేద్దామంటే మురికి నీరు ఉండటంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రెండవ కోనేరును నిర్మించినా నీరు లేకపోవడంతో నిరుపయోగంగా ఉంది. శాశ్వత పరిష్కారం కోసం సంతల లొద్ది నుంచి నీటిని కొండపైకి తరలించాలని ప్రతిపాదనలు ఉన్నా నిధుల లేమితో వెనుకడుగు వేస్తున్నారు. ఎండాకాలంలోనైతే భక్తులు కొండపై కాలు పెట్టడానికి కూడా వీలు లేకుండాపోతుంది. ఆలయం చుట్టూ షెడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. మూత్రశాలలు, స్నానాల గదులు లేకపోవడంతో ఆరుబయటే మల విసర్జనతో పాటు స్నానాలు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఎండాకాలంలో ఈ సమస్య మరింత తీవ్రం అవుతోంది. కొండగట్టు అంజన్న దేవాలయంపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఇక్కడికి వస్తున్న భక్తులు ఆరోపిస్తున్నారు. యేటా భక్తులు పెరుగుతున్నా సౌకర్యాలు మెరుగుపడటం లేదు. యేటా లక్షలాది మంది భక్తులతో కిటకిటలాడే ఆలయం వద్ద భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. తాగునీరు లేకపోవడంతో పాటు బస చేసేందుకు కనీస సౌకర్యాలు లేవు. దీక్షాపరులు నానా అగచాట్లు పడుతుంటారు. భక్తుల సౌకర్యార్థం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులు చేపట్టాలని ఆలయ అధికారులు ప్రతిపాదనలు పంపినా బుట్ట దాఖలయ్యాయి. కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధానంలో మాస్టర్ ప్లాన్ కాగితాలకే పరిమితమైంది. కొండపై వెలసిన ఆంజనేయ స్వామి దేవస్థానానికి దాదాపు 500 ఏళ్ల చరిత్ర ఉంది. నలుమూలల నుంచి భక్తులు వస్తుంటారు. యేటా ఇక్కడ చైత్ర పౌర్ణమి రోజున చిన్న హనుమాన్ జయంతి, పూర్వాభాద్ర నక్షత, వైశాఖ బహుళ దశమి రోజున పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహిస్తుంటారు. ఈ రెండు జయంతిలకు కొండగట్టుకు దాదాపు 6 లక్షల మంది దీక్షాపరులు వచ్చి స్వామివారిని దర్శించుకుని మాల విరమణ చేస్తారు. చిన్న హనుమాన్ జయంతి ఐదు రోజుల పాటు జరుగుతుండగా, 3.50 లక్షల మంది దీక్షాపరులు కొండపైకి వస్తుంటారు. పెద్ద హనుమాన్ జయంతి మూడు రోజుల పాటు జరుగుతుండగా, 2.50 లక్షల మందికి పైగానే భక్తులు వస్తుంటారు. దీనికి తోడు ప్రతి మంగళవారం, శనివారం భక్తుల రద్దీ ఎక్కువగానే ఉంటుంది. శ్రావణ మాసంలో భక్తుల తాకిడి చెప్పనలవి కాదు. ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని నాయకులు పేర్కొని ఆరేళ్లు అవుతున్నా ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. యేటా ఈ ఆలయానికి రూ.20 కోట్ల మేరకు ఆదాయం వస్తుందని అంచనా. ఆదాయం కూడా భారీగానే వస్తున్నా సర్కారు మాత్రం అభివృద్ధి కోసం నిధులు విడుదల చేయడం లేదు. రూ.100 కోట్లతో కొండపైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు గతంలో ప్రతిపాదనలు కూడా తయారు చేశారు. కొండపైన ప్రధాన సమస్య వసతి గృహాలు లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు రాత్రి పూట బస చేసేందుకు ఎలాంటి సౌకర్యాలు లేవు. కొండగట్టుపైకి మరో ఘాట్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులు ప్రతిపాదనలు కూడా తయారు చేశారు. అధికారులు, నాయకులు హడావిడి చేసి ఆరేడు మాసాలవుతున్నా ఇప్పటికీ అతీగతీ లేదు. దీంతో కొండగట్టు అంటేనే భక్తులు భయపడాల్సిన పరిస్థితి వస్తుంది.

# అధ్వానంగా ఎస్సారెస్పీ కాలువలు

- చివరి భూములకు అందని నీరు

**కరీంనగర్,మార్చి17( వెలుతురు):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ఉన్న ఎస్సారెస్పీ కాలువలు అధ్వానంగా మారాయి. కాలువల మరమ్మతులు చేయకపోవడంతో పిచ్చి మొక్కలు నిండి ఉన్నాయి. కొత్త జిల్లాలు ఏర్పాటైన తరువాత టేలాండ్ ప్రాంతాలకు సాగునీరు అందించాలని ఉద్దేశంతో సంబంధిత ఎస్సారెస్పీ అధికారుల పర్యవేక్షణలో ఉపాధిహామీ పథకం ద్వారా కాలువలన్నింటిని మరమ్మతులు చేయించారు. దీంతో మండలంలో ఉన్న ఎస్సారెస్పీ కాలువల్లో పేరుకుపోయిన పిచ్చిమొక్కలు, చెత్తను తొలగించడంతో ఎస్సారెస్పీ నీరు చివరి ప్రాంతాలకు చేరింది. తరువాత ఈ కాలువల గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యారు. దీంతో మళ్లీ ఈ కాలువలు పిచ్చిమొక్కలు, చెత్తాచెదారంతో నిండి పోయింది. అక్కడక్కడ కాలువల్లో సీసీ కూడా పోయింది. దీంతో కాలువ నీరు చివరి ప్రాంతాలకు అందకపోవడంతో రైతులు బావులను ఆశ్రయిస్తున్నారు. గతంలో ఎస్సారెస్పీ సంబంధిత కాంట్రాక్టర్లు నామమాత్రపు పనులు చేసి చేతులు దులుపుకున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు సీఎం చంద్రబాబు కాలువల చుట్టు సీసీ చేశారని అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎవరూ వీటిని పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వం స్పందించి ఎస్సారెస్పీ కాలువల్లో పెరిగిన చెత్తను తొలగించి మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు.



# వలంటీర్లకు పదివేల జీతం ఏమయ్యింది


- మండలిలో వైసిపి సభ్యుడు రమేశ్ నిలదీత



**అమరావతి, మార్చి17 ( వెలుతురు):** ఎన్నికల్లో అధికారంలోకి వస్తే వాలంటీర్లకు జీతం రూ.10 వేలు ఇస్తామంటూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి హామీ ఇచ్చిన సంగతి మరిచారా అని వైసిపి నిలదీసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా కానీ.. వాలంటీర్ల ఉద్యోగాలు రెన్యూవల్ చేయకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా వాలంటీర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఇదే అంశాన్ని సోమవారం శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ప్రస్తావించారు. తమకు రూ. 10 వేలు జీతం ఎప్పుడిస్తారని.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2 లక్షల మంది వాలంటీర్లు జున్ను స్వీట్లతో ఎదురుచూస్తున్నారని కూటమి ప్రభుత్వంపై సెటైర్లు వేశారు. ఎన్నికలక ముందు ప్రచారంలో భాగంగా మంత్రి నిమ్మల రామానాయుడు వాలంటీర్లతో అన్న మాటలను ప్రస్తావిస్తూ ఎమ్మెల్సీ రమేష్ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. గత ప్రభుత్వ హయాంలో జీవో ప్రకారం నియమించబడ్డ వాలంటీర్ల భవిష్యత్తుతో ఆడుకుంటోందని.. విజయవాడ వరదల సమయంలో వాలంటీర్ల సేవలను వినియోగించుకున్న ప్రభుత్వం.. వాలంటీర్ వ్యవస్థనే చట్టబద్ధం కాదని అంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రంగారెడ్డి జిల్లా ప్రజావాణికి 72 ఫిర్యాదులు

- అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్



**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, మార్చి 17:**
రంగారెడ్డి జిల్లా లో ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడుపరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులనుఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించినప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చినఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలసి 72 ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారంకోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలుఅందించేవినతులనుసంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలనిఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్యార్థులకు కంటి అద్దాలను అదనపు కలెక్టర్ అందజేశారు.రెవెన్యూ శాఖ - 40, ఇతర శాఖలకు - 32, మొత్తం 72 దరఖస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు,మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు .

# బడ్జెట్ లో బీసీలకు 42 శాతం నిధులు కేటాయించాలి

*ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి బహిరంగ లేఖ రాసిన బీసీ నేత జాజుల లింగంగౌడ్*



**హైదరాబాద్ వెలుతురు మార్చి 17:**
ఈనెల 19న అసెంబ్లీలో ప్రవేశపెట్టబోతున్న బడ్జెట్లో బీసీలకు 42 శాతం నిధులు కేటాయించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి లేఖ రాసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన దగ్గర నుంచి ఈ యొక్క 11 సంవత్సరాల కాలంలో బీసీలకు అన్ని రంగాలుగా అన్యాయం జరుగుతూనే ఉందని అన్నారు.బీసీల జనాభా 60 శాతం ఉంటే బడ్జెట్ లో 6 శాతం వాటా కూడా దక్కడం లేదని విచారం వ్యక్తం చేశారు. బీసీలు ఆర్థికంగా ఎదగడానికి ఏమాత్రం ప్రోత్సాహం ఇవ్వలేదు. దీంతో బీసీలు ఆర్థికంగా చితికిపోయి పేదరికంతో జీవిస్తున్నారని అన్నారు. బడ్జెట్ లో జనాభా దామాషా ప్రకారం 42 శాతం నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బూర శ్రీనివాస్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం నాయకులు రవీందర్ పాల్గొన్నారు.

# అమెరికా లో రోడ్డు ప్రమాదం- ముగ్గురు రంగారెడ్డి జిల్లా వాసుల మరణం

- రంగారెడ్డి జిల్లా టేకుల పల్లి గ్రామంలో విషాద ఛాయలు



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 17:**
రంగారెడ్డి జిల్లా కొందుర్గు కు చెందిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు అమెరికా లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు, దీంతో రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం టేకులపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి కూతురు ప్రగతి రెడ్డి, కూతురు అత్త సునీత తో పాటు మనవడు హార్విన్ లు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు, దీంతో టేకుల పల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.

# అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టడం పట్ల బీసీ నేత లింగంగౌడ్ హర్షం



**హైదరాబాద్ వెలుతురు మార్చి 17:**
బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో మరియు విద్యా,ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టడం హర్శించదగ్గ విషయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తూ నేడు బిల్లు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి బీసీ సంక్షేమ సంఘం తరుపున తరఫున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం, సీపీఐ పార్టీలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

# దళితుల పెరిగిన జనాభా కు అనుగుణంగా కేటాయింపులు చేయాలి

- అంబేద్కర్ అభయ హస్తం పథకానికి నిధులు కేటాయింపు చేయాలి.
- డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్.




**జహార్ నగర్ వెలుతురు మార్చి 17:**
జహార్ నగర్ (మేడ్చల్ జిల్లా) దళిత అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, విద్య, సామాజిక వికాసంతోపాటు, ఆర్థికంగా వారు నిలదొక్కుకునేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని. పెరిగిన జనాభా కనుగుణంగా బడ్జెట్ పెంచాలని. జహార్ నగర్ లో దళిత సంక్షేమ భవన్ లో పెరిగిన జనాభా కనుగుణంగా బడ్జెట్ పెంచాలని. అనే అంశం పైన రౌండ్ టేబుల్ సమావేశం డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు జి లక్ష్మీనారాయణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన దళిత హక్కుల పోరాట సమితి(డి హెచ్ పి ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, సంక్షేమం పేరిట గడిచిన ఏడు దశాబ్దాలుగా అనేక పథకాలు ప్రవేశపెట్టి, ఎంతో గొప్పగా అమలు చేస్తున్నట్లు చెప్పినప్పటికీ ఈ వర్గాల్లో వెనుకబాటుతనం, పేదరికం మాత్రం పోలేదు. ఇప్పటికీ సమాజంలో అత్యంత పేదరికం అనుభవించే వారు దళితులే లనే విషయం నిర్వివాదాంశం. రిజర్వేషన్లు, ప్రత్యేక చట్టాలు, ప్రత్యేక నిధులు, సబ్ ప్లాన్లు తదితర సదుపాయాలు, సౌకర్యాలు కల్పించామని చెబుతున్నప్పటికీ, వారి బతుకుల్లో మౌలికమైన మార్పు రావడం లేదు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం దళితుల విద్య, సామాజిక వికాసంతోపాటు, ఆర్థికంగా వారు నిలదొక్కుకునేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించి, అమలు చేయాలి.సమాజంలో అత్యంత వెనుకబడిన వర్గాలైన దళితులకు జనాభా నిష్పత్తి ప్రకారం నిధులు కేటాయించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం ఎన్నికల వాగ్దానమైన చేవెళ్ల డిక్లేషన్ అమలు చేయుటకు ఈ బడ్జెట్లో తగిన నిధులను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సామాజికంగా ఇంకా వెనుకబడి ఉన్న దళితుల.ఉన్న దళిత అభివృద్ధి కొరకు ప్రత్యేక బడ్జెట్ను రూపొందించి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. దళిత సామాజిక వర్గం 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో విద్యా ,ఉపాధి అవకాశాలలో వెనక బాటు తనాన్ని ఎదుర్కొంటున్నారు . ప్రైవేటు రంగాల్లో రిజర్వేషన్లను అమలు చేయడం మూలంగా దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఉపయోగపడు తుంది. అన్నారు. ఈ సమావేశంలో బి కె యం యు జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి శంకర్, డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే సహదేవ్, బి ఎస్ పి నాయలు యకు స్వామి, సుప్రియ రెడ్డి, బీసీ నాయకులు దున్నపోతుల నరసింహ, దర్శనం యాదగిరి, చిల్లుముల మల్లేశం, మిరియాల సాయిలు, నరసింహ, ఎమ్మార్పీఎస్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ బి ఎస్ కే ద్వారా పాఠశాల విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ

- జిల్లాలో 7524 దృష్టిలోపం గల విద్యార్థులకు నాణ్యమైన కంటి అద్దాలు పంపిణీ
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**హైదరాబాద్ వెలుతురు మార్చి 17:**
విద్యార్థులలో కంటి చూపు లోపాలని ముందుగా గుర్తించి మెరుగైన చికిత్సలు అందేలా ప్రభుత్వం ఉచిత కంటి పరీక్షలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం మెహిదీపట్నం సఫ్దరియా బాలికల పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆర్ బి ఎస్ కె కార్యక్రమం కింద దృష్టి లోపం ఉన్న పిల్లలకు కళ్లద్దాలు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ శెట్టి పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని చదవాలని అన్నారు. విద్యార్థులు మొబైల్, టాబ్, కంప్యూటర్, టివి వంటి ఎలక్ట్రానిక్ ఐటమ్స్ పై ఎక్కువ సమయం కేటాయించడంతో విద్యార్థులలో కంటి సమస్యలు ఎక్కువ అవుతున్నాయని వాటి నివారణకు హైదరాబాద్ జిల్లాలో మొదటి దశలో గత ఏప్రిల్, 2024 లో రెసిడెన్షియల్ హాస్టల్స్ లలో విద్యార్థులకు కంటి పరీక్షల నిర్వహించడం జరిగిందని అలాగే రెండో దశలో సెప్టెంబర్ 2024 నుండి డిసెంబర్ 2024 వరకు అనుబంధ పాఠశాలలో కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పాఠశాలలో చదువుతున్న పిల్లలను కంటి పరీక్షలు చేపట్టి దృష్టి లోపాన్ని గుర్తించి నాణ్యమైన కంటి అద్దాలను అందిస్తున్నామని పిల్లలు చదువుపై ఎక్కువ దృష్టి సారించి తమ లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. జిల్లాలోని 695 పాఠశాలలో 71309 విద్యార్థులకు కంటి పరీక్షల నిర్వహించగా అందులో 8849 మందికి వక్రీభవన లోపాలతో ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. అదేవిధంగా 15 రోజులపాటు పునః పరీక్ష ఐదు ప్రధాన ఆస్పత్రిలో నిర్వహించడం జరిగిందని అందులో 7524 మంది కీ దృష్టి లోపాలు ఉన్నాయని ధ్రువీకరించడంతో పిల్లల ఉజ్వల భవిష్యత్తు లక్ష్యంగా నాణ్యమైన కంటి అద్దాలు అందించే దిశగా అందరికీ ఆర్ బి ఎస్ కే ద్వారా కంటి అద్దాలు అందించడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లాలోని మూడు పాఠశాలలోని 40 మంది విద్యార్థులకు అందించడం జరిగిందని తెలిపారు. దృష్టిలోపం ఉన్న పిల్లలు వారు తప్పనిసరిగా కళ్లద్దాలు వాడాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ వో డాక్టర్ వెంకటి, డి ఈ ఓ రోహిణి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ లు డా. సాయిబాబా, డా. మురళీధర్, డి ఐ ఓ డా. శ్రీధర్, డిఎంఈఓ రాములు, కార్పొరేటర్ సర్ఫరాజ్ అహ్మద్, పాఠశాల కరస్పాండెంట్ అలీ మీర్జా, హెచ్ఎం బేబీజైనబ్, మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు







# ఆశాకార్యకర్తల లెప్రసీ సర్వే బకాయిలు తక్షణమే చెల్లించాలి

- తాహశీల్దార్ సునీత కు వినతి పత్రం అందజేసిన ఆశా కార్యకర్తలు



**వెలుతురు, చారకొండ మార్చి 17 :**
ఆశా కార్యకర్తలకు పెండింగ్ లో ఉన్న బకాయిలు తక్షణమే చె ల్లించాలని చారకొండ తాహశీల్దార్ సునీతను మండలంలో ఉన్న ఆశా కార్యకర్తలు వినతి పత్రం అందజే శారు. తాహశీల్దార్ స్పందించి బకా యిలు చెల్లించే విధంగా ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపా రు. అనంతరం ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ ఆశ కార్యకర్తలు లెప్ర సీ (కుష్టి వ్యాధి) మూడు సార్లు చేసి న సర్వే బకాయిలను చెల్లించాలని, అదేవిధంగా ఆశా కార్యకర్తల వేత నం 18వేలు పెంచి ఇవ్వాలని ప్రభు త్వాన్ని కోరారు. గ్రామాలలో తిరు గుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని విధాలుగా ప్రభుత్వ ఆస్పత్రి నుండి అందిస్తున్న మందు లను ప్రజలకు చేరే విధంగా,ప్రసూతి సమయంలో అందుబాటులో ఉం టూ వారికి సేవలు చేస్తున్నామని ప్రభుత్వం మమ్ములను గుర్తించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో వాలియా,విద్యా రాణి, సాన, శివ లీల,సత్యవతి, అలివేలు యాదమ్మ, రజియా, సుమలత తది తరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

***జూపల్లిలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు స మావేశంలో డీఈఓ రమేష్ కుమార్***




**వెలుతురు, చారకొండ మార్చి 17 :**
పదోతరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధించి, అందరూ ఉత్తీర్ణులై పాఠశాలకి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని నాగర్ కర్నూల్ డీఈఓ రమేష్ కుమార్ అన్నారు. సోమవారం జూపల్లి జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల లను సందర్శించి అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా విద్యార్థులు నేర్చుకుంటున్న ఎఫ్ఎల్ఎన్,ఏ ఎక్సెఎల్ కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు. అదేవిధంగా విద్యా ర్థులు కంప్యూటర్ అవగాహనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నా రు. అనంతరం డిఇఓ మాట్లాడు తూ విద్యార్థులు మంచిగా చదివి 10వ తరగతి పరీక్షకు హాజరై నిర్భ యంగా పరీక్షలు రాసి మంచి ఫలి తాలను తెచ్చి పాఠశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థులను కోరా రు. పదవ తరగతి విద్యార్థులతో వారు చదివిన జ్ఞాపకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఏఎంఓ షర్ఫుద్దీన్, ఎస్ ఇ సి ఆర్ టి సభ్యులు శ్రీనివాసులు, ఉ పాధ్యాయులు నారాయణ, అల్లా జి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హిమాయత్ నగర్ లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

- మహాలక్ష్మి రామన్ గౌడ్




**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 17:**
ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ ఆదేశాల మేరకు సోమవారం హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్స్ ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొత్తం 18 చెక్స్ పంపిణీ చేశారు , అందులో 10 చెక్స్ షాది ముబారక్ 8 కళ్యాణ లక్ష్మి పథకం గా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో నాంపల్లి ఎమ్మార్వో ఎం. ప్రేమ్ కుమార్ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, ప్రియ రాజ్, మాధవి, మహేష్ జాస్వాల్, రమేష్, సందీప్, శేఖర్, జగదీష్, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

# కోమ్మాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



**రామన్నపేట వెలుతురు న్యూస్**
మార్చి 17 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొమ్మాయిగూడెంలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎర్ర జ్యోతిబసు కలెక్టర్ గా కొండగడప రంజిత్ కుమార్, హెడ్మాస్టర్ గా కొండగడప సాయిచంద్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్ సఫియా బేగం, కోట విజయ, వెంకన్న, నాగమణి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ చారి, గడ్డం శ్రీనివాస్, సమ్రీన్ గార్లు పాల్గొన్నారు.

# త్రాగు నీటి సమస్యకు పరిష్కారం

## నూతన బోరు వేయించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో బోరు
- మోటారును ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు మార్చ్ 17:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో వేసవి కాలంలో గ్రామ ప్రజలు మంచినీటి సమస్యలు ఎదురవకుండా గ్రామ ప్రజల విన్నపం మేరకు మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంత నిధులతో ఎస్సీ కమిటీ హాల్ వద్ద బోరు మంజూరు చేయడంతో నీళ్లు పుష్కలంగా పడడంతో బోరు మోటారు బిగించి ప్రారంభించడం జరిగింది. అనంతరం నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కరంటోతు శ్రీను నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి గ్రామాల అభివృద్దే ప్రధాన లక్ష్యం అని అన్నారు. గ్రామ ప్రజలు నీటి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దృష్టికి చేరిన క్షణంలోనే జనగాం గ్రామానికి తన సొంత నిధులతో బోరు మంజూరు చేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఏ సమస్యలు ఉన్న రాజన్న దృష్టికి తీసుకెళ్తే క్షణాలలో పరిష్కారం అవుతుందని ఆయన అన్నారు. పార్టీలకతీతంగా కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరికి ఒక



అన్నగా అండగా ఉండే మన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మనకు ఎంఎల్ఏ గా ఉండడం చాలా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో నారాయణపూర్ మండలంలోనీ ప్రతి గ్రామం అభివృద్ధి చెందడమే ఏకైక లక్ష్యంగా పెట్టుకొని అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఆయన నాయకులని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, జిల్లా కార్యదర్శులు ఏపూరి సతీష్, కరంటోతు బిక్షపతి నాయక్,,చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోడే రఘు,గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,సీపీఐ గ్రామ కార్యదర్శి కప్పల నర్సింహ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ క్రైసర్, మాజీ సర్పంచ్ గడ్డం శంకరయ్య మాజీ ఎంపీటీసీ సభ్యులు బెల్లంకొండ శంకరయ్య, మంచాల జంగయ్య,మునుగోడు నియోజకవర్గం ఐఎన్టియుసి అధ్యక్షులు ఎస్కే బడేసాబ్ కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం మల్లయ్య, గడ్డం వెంకయ్య, ఎర్ర లక్ష్మయ్య, బైకానీ యాదయ్య,మంచాల దశరథ తొల్పునూరి యాదగిరి, బోల్లెపల్లి బిక్షపతి, గడ్డం వీరయ్య, ఎస్సీ కమ్యూనిటీ హాల్ అధ్యక్షులు గౌందిగళ్ళ యాదయ్య, మాజీ వార్డు సభ్యులు మంచాల ఏసు,బక్కతట్ల వెంకటేశం,వంగూరి శ్రీశైలం, బిఆర్ఎస్ నాయకులు బెల్లంకొండ నరసింహ,లోడే బాలయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు బైకాని కృష్ణ, గ్రామపంచాయతీ కారోబార్ లోడే యాదయ్య సిబ్బంది చుక్క పరశురామ్,చుక్క గాలయ్య,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్త మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు

- బ్రహ్మశ్రీ గురురాజు శర్మకు సన్మానం

**వెలుతురు నారాయణఖేడ్ మార్చ్ 17.**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ వెంకటాపూర్ చౌరస్తాలో గల భక్త మార్కండేయ ఆలయంలో సోమవారం సంకష్ట చతుర్థి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్త మార్కండేయ చంద్రమౌళీశ్వర స్వామికి గణపతి పూజ, లింగాభిషేకం, మహాహారతి కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ పురోహితులు బ్రహ్మశ్రీ గురురాజు శర్మ దంపతులను, పద్మశాలి సంఘం కోశాధికారి చిప్ప అనంతం దంపతులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పద్మశాలి కుల బాంధవులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయం భూమి పూజ మొదల నుండి ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు బ్రహ్మశ్రీ గురురాజు పురోహితుల బృందం నుండి అందించిన సేవలు అనిర్వచనీయమని



కొనియాడారు.

అత్యంత నియమ నిష్ఠలతో బ్రహ్మ సూత్ర లింగాన్ని ఆలయంలో ప్రతిష్టించడంతోపాటు ఆలయాన్ని సుందరంగా నిర్మించడంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి ఆ భక్త మార్కండేయుడి కృపాకటాక్షాలు ఎల్లవేళలా భక్తులపై ఉండాలని బ్రహ్మశ్రీ గురురాజు శర్మ అన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చిప్ప అనంతం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వహ కమిటీ బాధ్యులు, పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

# ఐఎన్టియుసి ఫెడరేషన్ మండల కమిటీ ఎన్నిక

- మసాయిపేట్ మండలంలో కార్మికుల ఐక్యతకు కృషి
- ముఖ్యఅతిదిగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం
- మండల ప్రజలకు ఎల్ల వేళల అందుబాటులో ఉంటాం. మణికంఠ
- కమిటీ లను బలోపేతం చేద్దాం బత్తిని సుమన్ గౌడ్

**వెలుతురు మసాయిపేట మార్చి 17 2025:** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం లో మసాయి పేటాలో ఐఎన్టియుసి ఫెడరేషన్ మండల కమిటీని ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం రావటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో మసాయిపేట మండల అధ్యక్షునిగా యెషం బాలేష్ యాదవ్, ఉపాధ్యక్షునిగా దొంతి శంకర్ పత్తి నరేష్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడు తూ మండలంలో ఏ కార్మికుడికి అన్యాయం జరిగినా వెంటనే స్పందించి వారి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని ఎప్పుడైతే ప్రజల సమస్య పరిష్కారం కోసం కార్మిక సంఘం పని చేస్తుందో అక్కడ సంఘం బలోపేతం అవుతుందని ఆ మార్గంలో ఏ నాయకుడు పనిచేస్తాడో వారికి ప్రజా బలం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు మణికంఠ మాట్లాడుతూ సంఘ నిర్మాణమే మనకు బలమైన శక్తి అని కావున ఐక్యతను పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిది గా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తిని సుమన్ గౌడ్, జిల్లా



ఐఎన్టియుసి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ లు వీరన్న గారి కృష్ణారెడ్డి, చెరుకు సిద్ధిరములు గౌడ్ మరియు మండల గ్రామాల మాజీ సర్పంచ్ లు గ్రామ అధ్యక్షులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు

## ఓ కుటుంబంలో విషాదం

**తండ్రి....కూతురు... కొడుకు అదృశ్యం**



**జహీరాబాద్ వెలుతురు మార్చి 17:** ఓ కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది.ఒకే కుటుంబానికి చెందిన తండ్రి.... కూతురు... కొడుకు అదృశ్యం అయ్యారు. సంగారెడ్డి జిల్లా చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పర్వతాపూర్ గ్రామానికి చెందిన గోపాల్ రెడ్డి (38) అనే వ్యక్తి అదృశ్యం అయినట్టు స్థానిక ఎస్ ఐ రాజేందర్ రెడ్డి తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం....గోపాల్ రెడ్డి 17వ జనవరి 2025 నాడు తన కూతురు గురడి తనుష రెడ్డి, కొడుకు గురడి సాత్విక్ రెడ్డి లతో కలిసి సంగారెడ్డి వెళ్ళి ఈ నాటి వరకు తిరిగి ఇంటికి చేరుకోలేదు. దీంతో కుటుంబసభ్యులు, తెలిసిన వారిని, స్నేహితులను విచారించి నా ఫలితం లేకపోవడంతో చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ లో అతని తల్లి గురడి శోబమ్మ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించనైనది ఎస్ ఐ రాజేందర్ రెడ్డి తెలిపారు.

## తక్షణమే ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించి అమలులోకి తీసుకురావాలి

**- అబ్రహం మాదిగ**



**జహీరాబాద్ వెలుతురు మార్చి 17:** ఎస్సీ వర్గీకరణను అన్ని ఉద్యోగ నోటిఫికేషన్ లకు వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ ఝరాసంగం మండల అధ్యక్షులు మైకల్ మాదిగ ఆధ్వర్యంలో జహీరాబాద్ తహసీల్దార్ ముందు జరుగుతున్న దీక్షను మ్యాతరి రమేష్ నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు, వై.అశోక్ కుమార్ మాజీ సర్పంచ్ కృష్ణాపురం లు పూలమాలలు వేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అబ్రహం మాదిగ, ఉల్లాస్ మాదిగలు మాట్లాడుతూ వెంటనే ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు వర్గీకరణ వర్తింపజేసేలా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వివేక్ వెంకటస్వామి నేతృత్వంలో మాల ప్రజాప్రతినిధులు మాల మహానాడు నాయకులు ముఖమంత్రిని కలిసి ఎస్సీ వర్గీకరణ అడ్డుకోవడానికి నేటికీ కుట్రలు చేస్తుండడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.ఇప్పటికే 70 ఏళ్లుగా ఎస్సీ ఉద్యోగాలన్నీ ఏకపక్షంగా దోచుకున్న మాలలు ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ జరగకుండా చేసి ఉద్యోగాలన్ని దోచుకుపోవాలని కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమల్లో లేకపోతే ఉద్యోగాల్లో మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందనే విషయం రేవంత్ రెడ్డికి స్పష్టంగా తెలుసు అయినప్పటికీ మాదిగలకు అన్యాయం చేయాలని చూస్తే మాదిగలు ఊరుకోరని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంతవరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ ఝరాసంగం మండల నాయకులు తరుణ్, సంసోను, నాగేష్, వినయ్, ప్రవీణ్, వినోద్, అభిషేక్, సందీప్, దయానంద్,నరేష్ మాదిగలు పాల్గొన్నారు.

## దిగవంత నేతకు ఘన నివాళి అర్పించిన కొండేటి శ్రీధర్





**హైదరాబాద్ వెలుతురు మార్చి 17:** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ కేంద్ర మంత్రివర్యులు స్వర్గీయ బంగారు లక్ష్మణ్ గారి జయంతి వేడుకలు మాజీ శాసన సభ్యులు, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ గారి ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర సంఘటన మహామంత్రి చంద్రశేఖర్ జి మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్, రాష్ట్రా ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, జాతీయ ఎస్సీ మోర్చా కార్యదర్శి కుమార్, జాతీయ ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు వేముల అశోక్, బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ స్వర్గీయ బంగారు లక్ష్మణ్ గారు దళితుల అభ్యున్నతి కోసం చేసిన కృషిని స్మరించుకు వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని ఎస్సీ మోర్చా నాయకులను కార్యకర్తలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శులు క్రాంతి కిరణ్, మొగిలయ్య, కాసిపేట శివాజీ బిజెపి ఎస్సిమోర్చా రాష్ట్ర కార్యదర్శి కొంద్రు పురుషోత్తం రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్ అధికార ప్రతినిధి కొండూరి మనోహర్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ మరియు పదాధికారులు పాల్గొన్నారు.

## దుబ్బాక జడ్పీ హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పంపిణీ



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 17**

దుబ్బాక జడ్పీ హైస్కూల్లో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ మరియు కంబాల శివలీలా స్వచ్ఛంద సంస్థా ఆధ్వర్యంలో టెన్త్ క్లాస్ బాల ,బాలికలకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. పాఠశాల ఈ కార్యక్రమానికి అద్యక్షతా గుండాల ప్రసాద్ వహించారు, ఈ కార్యక్రమము ఉద్దేషించి మాట్లాడుతు, కంభాల శివలీల,హై స్కూల్ హెడ్ మాస్టర్ భవానీ మేడం మాట్లాడుతూ, విద్యార్థులు పట్టుదలతో, పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సమాజానికి మంచి పేరు తేవాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమమైనవి అని నిరూపించాలని, తెలియజేశారు. ఈ కార్యక్రమానికి, డివైఎఫ్ఐ కార్యదర్శి గుండాల అనిల్ కుమార్,అద్యక్షులు కంబాల పల్లి మస్త్యగిరి, మాజీ డివైఎఫ్ ఐ గ్రామ ఆదక్షులు గాధే రాజ్ కుమార్, నాయకులు,గాధే పరమేష్, కంభహలపల్లి శ్రీశైలం, భగత్ సింగ్ యువ నాయకులు నవీన్ కుమార్, కొమ్ము నాగరాజు, లింగస్వామి, రాజేష్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యానికి గుర్రైన అచ్చంపేట ఎమ్మెల్యే వంశీ కృష్ణ

### హాస్పిటల్ లో చేరిక

- ఎమ్మెల్యే ను స్టార్ హాస్పిటల్ లో పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి



**(రాపర్తి భాస్కర్ గౌడ్)**

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 17:** ఇటీవల అనారోగ్యానికి గుర్రై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోమ వారం నాడు పరామర్శించారు.బంజారాహిల్స్‌లోని స్టార్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ని పరామర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైద్యుల నుంచి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ అతి త్వరగా కోలుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.అలాగే ఎమ్మెల్యే ఆరోగ్యం పై హాస్పిటల్ డాక్టర్ల తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు, అలాగే వైద్య సేవలు మరింత అందించే దిశగా ప్రభుత్వ అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని సీఎం ఈ సందర్భంగా ఆదేశించారు,

## ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి

- మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్....



**జహీరాబాద్ వెలుతురు మార్చి 17:**
యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు కేటీఆర్ జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడుతూ దళితుడైన శాసనసభాపతిని అగౌర్వపరుస్తూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ ను అగౌర్వపర్చడం సిగ్గు చేటని అన్నారు. గతంలో ఇలాంటి సంస్కృతి లేదని అన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయడంతో పాటు, అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్, ఐ ఎన్ టి యు సి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్ , నియోజకవర్గ మహీళ అధ్యక్షురాలు అస్మా, నాయకులు ఖాజా మీయ , గౌస్ భాయ్ , ఇనాయత్ , జయరాజ్ , విష్ణువర్ధన్ రెడ్డి, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో మహిళ కాంగ్రెస్ కమిటీల నియామకం

- మహీళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా



**జహిరాబాద్ వెలుతురు మార్చి 17:**
మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ ఆదేశానుసారం త్వరలో జహిరాబాద్ నియోజకవర్గంలో అన్ని మండలాలకు, బూత్ స్థాయి మహిళ కాంగ్రెస్ కమిటీల నియామకం చేపట్టనున్నట్లు నియోజకవర్గ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ఆసక్తి ఉన్న మహీళలు, ఇదివరకు కాంగ్రెస్ లో బాధ్యతలు నిర్వహిస్తున్న మహిళ నాయకురాలు ఆయా మండలాల అధ్యక్షులను గాని తనను గాని సంప్రదించాలి కోరారు.

## టమాట సాగు విధానంపై రైతులకు అవగాహనా....

**జహీరాబాద్ వెలుతురు మార్చి 17:**
శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాల విద్యార్థులు సోమవారం రంజోల్ లో ఇన్ఫర్ మేషన్ కార్నర్ ద్వారా స్థాగర్డ్ పద్ధతి లో టమాట సాగు విధానం అనే అంశంపై అవగాహన కలిపించారు. ముఖ్యంగా టమాటా సాగు చేసే రైతులు మార్కెట్ లో రేట్ లేక పొలాల్లోనే వదిలేయడం గామనిచామని అందుకే ఈ స్థాగర్డ్ టమాటా సాగు విధానం అనే అంశంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో తాము ఈ అంశాన్ని ఎంపిక చేసి రైతులకు అవగాహన కలిపించామని రైతులు తాము సాగు చేసే పొలాన్ని నాలుగు భాగాలుగా చేసుకుని మొదటి భాగం లో టమాటా నారు నాటిన 15 రోజులకు రెండవ భాగం లో టమాటా నారు నాటు కోవాలని ఈ విధంగా చేయడం వల్ల మార్కెట్ లోకి పంట దిగుబడులు ఒకే సారి రాక మంచి ధర పలికే అవకాశం ఉందని ఒక భాగంలో నాటిన టమాటకి ధర రాక పోయిన తర్వాత నాటిన టమాటాకి ధర పలికే అవకాశం ఉందని తెలిపారు. రైతులందరూ వ్యూహాత్మక సాగు విధానాలు పాటిస్తే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్, విద్యార్థులు వర్ష, మానస, యామిని, రైతులు, సంజీవ్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, రామ కృష్ణ, అంజన్న, బాబు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాల్లో ఆషా వర్కర్స్ కు వేతనాలు పెంచాలి

- ఆషాల పట్ల ప్రభుత్వ చిన్న చూపు తగదు...
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్...




**జహీరాబాద్ వెలుతురు మార్చి 17:**
గ్రామీణ, కింది స్థాయిలో వైద్య సేవల్లో కీలక పాత్ర పోషించే ఆషా వర్కర్స్ కు ఈ అసెంబ్లీ సమావేశాల్లో వేతనాలు పెంచాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ అన్నారు.
సోమవారం సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసిన సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య సేవల విషయంలో అనేక పనులు చేయించుకుంటుంది తప్ప, సమస్యలను పరిష్కారం చేయకుండా, వేతనాలు పెంచడం లేదని అన్నారు. తక్షణమే వేతనాలు పెంచాలని,సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు, లేనట్లయితే ఆందోళనను ఉధృతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆషా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు నందమ్మ, శ్యామల, కవిత, తదితరులున్నారు.

## శ్రీ పంచముఖి ఆంజనేయస్వామి దేవాలయ స్థలం విషయంలో న్యాయం చేయండి...

**కరీంనగర్ వెలుతురు మార్చి 17:**
కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ , మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ , విద్యుత్ ఉన్నతాధికారులతో పాటు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన దేవాలయ కమిటీ బాధ్యులు చిందం నరసయ్య, బొంతల కళ్యాణ్ చంద్ర....దతిమ్మాపూర్ మండలం అలుగునూర్ (ప్రస్తుతం కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్) పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయానికి సంబంధించిన స్థలం విషయంలో తగిన న్యాయం చేయాలని కోరుతూ సోమవారం రోజున శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు చిందం నరసయ్య, ప్రధాన కార్యదర్శి బొంతల కళ్యాణ్ చంద్ర లు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. శ్రీ వెంకటేశ్వర కాలనీలో 14 సంవత్సరాల క్రితం శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయాన్ని నిర్మించడం జరిగిందని, దేవాలయానికి అనుబంధంగా శ్రీ రామ సాయి దేవాలయం, శ్రీ ఆదిత్యాది నవగ్రహాధిపతుల మండపం, శ్రీ శివాలయం, శ్రీ విఘ్నేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవ మండప నిర్మాణాలన్నీ దేవాలయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా చేపట్టడం జరిగిందని వివరించారు. దేవాలయ భవిష్యత్తు అవసరాల కోసం అవసరమైన భూమిని కేటాయించాలని గతంలో



జిల్లామంత్రులకు , మానకొండూరు శాసన సభ్యులు , గ్రామపంచాయతీ పాలకవర్గానికి, సంబంధిత అధికారులకు విన్నవించి, వినతి పత్రాలు అందించిన క్రమంలో ప్రజా ప్రతినిధుల, అధికారుల ఆదేశానుసారం 2015 సంవత్సరంలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయానికి అలుగునూరు గ్రామ పంచాయతీ నుండి అధికారిక నిర్మాణ అనుమతి పత్రాలు కలిగి, దేవాలయానికి ఇంటి నంబరు ను పొంది,దేవాలయసముదాయంలోని అన్ని నిర్మాణాలకు సంబంధించి వర్కింగ్ ప్లాన్ ను చట్టబద్ధంగా కలిగి ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం అలుగునూరు విద్యుత్ ఉపకేంద్రం ప్రహరీ గోడ నిర్మాణం కోసం దేవాలయ కి సంబంధించిన కొంత భూమిలో పునాది వేసి , కాంపౌండ్ నిర్మాణం చేయడానికి మార్కింగ్ చేశారని, దేవాలయ గుడినిఅనుకునిచేపట్టాలనుకుంటున్న ప్రహరీ గోడ నిర్మాణం వల్ల దేవాలయానికి అనేక ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. ప్రధానంగా దేవాలయ డెవలప్మెంట్ ప్లాన్ ప్రకారం గుడి చుట్టూ వాహనాలు తిరగడానికి , భక్తులు ప్రదక్షిణ చేయడానికి , ప్రతి ఏటా నాలుగు సార్లు జరిగే అన్నప్రసాద వితరణ కార్యక్రమాలకు, పూజారి అవసర నిమిత్తం అవసరమైన స్థలం మొత్తం గుడి వెనుక భాగం లో ఉందని, దేవాలయానికి అవసరమైన మేరకు ప్లాను ప్రకారమే స్థలాన్ని దేవాలయం కలిగి ఉందని తెలిపారు. దేవాలయానికి ఉన్న ప్లాన్ ప్రకారం స్థలాన్ని విడిచిపెట్టి , విద్యుత్ సబ్ స్టేషన్ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు ప్రజావాణిలో అధికారులను కోరారు . అనంతరం దేవాలయ స్థల సమస్య పరిష్కరించాలని కోరుతూ కరీంనగర్ పార్లమెంటు సభ్యులు , కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ , మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ , టీఎస్ ఎన్పీడీసీఎల్, ఎస్ . ఈ, ఆలుగునూర్ సబ్ స్టేషన్ ఏ .ఈ కార్యాలయంలో వినతి పత్రాలు సమర్పించినట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

## గీతాకార్మికుల సమస్యలపై గౌడసంఘాలు ఒక్కటి కావాలి.. అప్పుడే ప్రభుత్వం గుర్తిస్తుంది

- 2 సంవత్సరాలుగా ఎక్సగ్రేషియా అందక ఎదిరిచూస్తున్న గీతాకార్మిక కుటుంబాలు
- నమిలికుంట గ్రామంలో గాయపడ్డ గీతా కార్మికున్ని పరామర్శించిన వీరస్వామిగౌడ్

**కోడిమ్యాల మండలం వెలుతురు మార్చి 17:**
జగిత్యాల జిల్లా కోడిమ్యాల మండలం నమిలికుంట గ్రామంలో మంద మల్లయ్య గౌడ్ తాటిచెట్టుపై నుండి పడి తీవ్రంగా గాయపడ్డాడు ఈ రోజు అతని స్వగ్రామం నమిలికుంటలో సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట వ్యవస్థాపక అద్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ పరామర్శి0చారు. అనంతరం వీరస్వామిగౌడ్ మాట్లాడుతు నిరుపేద గీతా కార్మికుడైన మంద మల్లయ్యగౌడ్ కు ఆబ్కారీ శాఖ ద్వారా ఎక్సగ్రేషియా రావటానికి కృషి చేస్తానని జగిత్యాల జిల్లా ఆబ్కారీ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడారు. పలు గీతాకార్మికుల సమస్యలపై వీరస్వామిగౌడ్ స్థానిక విలేకరులతో మాట్లాడుతు పాలకులు మారితే తమ బతుకులు మారుతాయని కలలుగన్న కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం నుంచి ఆదరణ లభించటంలేదని దాదాపుగా గత రొండు సంవత్సరాలుగా తెలంగాణలో ఎంతో మంది చనిపోయారని చాలా మంది గాయపడ్డారని కొందరు గాయపడి మంచానికే పరిమితం అయ్యారని ప్రభుత్వం వెంటనే ఎక్సగ్రేషియా విడుదల చేసి ఆదుకోవాలని వీరస్వామి గౌడ్ డిమాండ్ చేశారు.గత ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీల అమలు పట్ల అధికారపార్టీకి చిత్తశుద్ధిలేకుండా పోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా సంక్షేమ పథకాల అమలు పట్ల నిర్లక్ష్యమే చూపుతున్నదని దీంతో ప్రమాదకరమైన వృత్తి అని తెలిసినా బతుకుదెరువు కోసం తాటిచెట్లు ఎక్కి కుటుంబాల్ని పోషించుకుంటున్న వారి జీవనం రోజురోజుకూ ప్రశ్నార్థకమౌతుందని గత సర్కార్ తమను



పట్టించుకోలేదని అందుకే గద్దె దింపి ఇంటికి సాగన%శీ%పారని కొత్త ప్రభుత్వంలోనైనా తమకు న్యాయం జరుగుతుందని ఆశపడిన వారికి నిరాశే ఎదురవుతున్నదని వీరస్వామి గౌడ్ అన్నారు. సుమారు ఐదు లక్షల కుటుంబాలు వత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని ఏ వృత్తిలో లేని ప్రమాదాలు ఒక్కగీత వృత్తి దారులకే ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిలో గీత కార్మికులకోసం సర్కార్ చేపట్టిన చర్యల్ని ఓసారి పరిశీలిస్తే ఆశ్చర్యంతో పాటు ఆందోళన కూడా కలుగుతుందని ఎందుకంటే వృత్తిలో ప్రమాదాలను నివారించడానికి కాటమయ్య రక్షణ కవచం పేరుతో సేఫ్టీ కిట్టును తప్ప మిగతా ఒక్క సంక్షేమ పథకం కూడా అమలు చేయలేదని జులై 14న అబ్దుల్లాపూర్మెట్లోని లష్కర్ గూడాలో గీత కార్మికులతో సభ నిర్వహించిన ముఖ్యమంత్రి కాటమయ్య రక్షణ కవచం విడుదల చేసి అనేక హామీలిచ్చారని మాటలు తప్ప చేతలులేవని గారడి మాటలతో కాలం వెళ్లా దిస్తున్నారని కాటమయ్య రక్షణ కవచాన్ని అందరు గీతా కార్మికులకు తక్షణం అందించి ప్రాణాలు కాపాడాలని వీరస్వామిగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు అయితే ఈ 9 నెలల కాలంలో పదివేల మందికి ఎలా వాడాలో ట్రైనింగ్ ఇప్పించి రక్షణ కవచాన్ని పంపిణీ చేశారు.ఇంకా పదివేల మందికి మంజూరు చేశారు ఇది మంచి విషయమే కానీ ప్రభుత్వ లెక్కల ప్రకారమే సభ్యత్వం కలిగిన వాళ్ల రెండు లక్షల 50 వేల మంది గీతకార్మికులు ఉన్నారు.కొన్ని గ్రామాలకు అసలు రక్షణ కవచాలు ఇంతవరకు అందలేదు.వచ్చిన గ్రామాలకు కూడా ఒకటి రెండు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారు.మరి మిగతా వాళ్ల పరిస్థితి ఏంటి వారు రక్షణ కవచాల కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. అయితే ఈ మధ్య కాలం లోనే 23 మంది గీత కార్మికులు వృత్తిలో భాగంగా ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి పడి చనిపోయారు. ముందే రక్షణ కవచం ఇచ్చి ఉంటే బతికేవారు కదా కుటుంబాలు కూడా రోడ్డున పడెవి కాదు కదా అని వీరస్వామిగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే ఎన్నికల ప్రణాళికలో వృత్తిలో ప్రమాదవశాత్తు చనిపోయినవారికి వికలాంగులైన వారికి నెలరోజులలోపు ఎక్స్గ్రేషియా చెల్లిస్తామని పరిహారాన్ని కూడా 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచుతామని ఇచ్చారని హామీ హామీగానే మిగిలిపోయిందని మాములుగా దెబ్బలు తలిగిన వారికి 10 వేలు కాకుండా 2 లక్షలు వరకు పెంచి ఇవ్వాలని వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.ఎక్సగ్రేషియా అందక బాధిత కుటుంబాలు కుటుంబ పోషణకు కూలీపనులు చేసుకుంటూ బతుకులీడు స్తున్నారని జులైలో జరిగిన సభలోనే ముఖ్యమంత్రి ఈ డబ్బులు ఇప్పుడే విడుదల చేస్తామని చెప్పారని 9 నెలలు గడు స్తున్నా ఆచరణకు నోచుకోలేదంటే గీతకార్మికులపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నదన్నారు. అలాగే వృత్తిలో ప్రమాదాలు జరిగిన వారికి టాడి కార్పొరేషన్ నుండి ఇస్తున్న తక్షణ సహాయం దహనసంస్కారాల కోసం రూ. 25వేలు గాయాలైనవారికి రూ. 15వేలు బడ్జెట్ లేదనే పేరుతో నిలిపేశారని తక్షణమే బడ్జెట్ రిలీజ్ చేసి ఆదుకోవాలని కొత్తగా పథకాలు పెట్టకపోగా ఉన్న సాయాన్ని కూడా అర్ధంతరంగా నిలిపివేశరని వీరస్వామి గౌడ్ విమర్శించారు.వెంటనే ఆర్థిక సాయాన్ని పునరుద్ధరించాలని గౌడ గీతా కార్మిక కుటుంబాలు కోరుతున్నాయి. గీతా కార్మికున్ని పరామర్శించిన వారిలో గౌడ సంఘము రాష్ట కార్యదర్శి కోల రాజేశం గౌడ్ గ్రామ అద్యక్షులు పర్శరాములుగౌడ్ గోనెపల్లి రాజయ్యగౌడ్ పొడేటి రాజుగౌడ్ మురళి గ్రామ గీతా కార్మికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గా వివేక్ వెంకటస్వామి గెలిస్తే బద్ది పోచమ్మకు మొక్కిన మొక్కులు తీర్చిన కాంగ్రెస్ నాయకులు

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 17**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామస్తులు ఎమ్మెల్యేగా వివేక్ వెంకటస్వామి ని గెలిస్తే పోచమ్మకు ఎలక్షన్ల ముందు మొక్కిన మొక్కును సోమవారం రోజున గ్రామ దేవత బద్ది పోచమ్మ కు మొక్కిన మొక్కు తీర్చుకున్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల తో బద్ది పోచమ్మ వద్ద సంపక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ సర్పంచ్ పండుగ రాజన్న, బీసీసీఎల్ జైపూర్ మండల అధ్యక్షులు వేముల రవీందర్ గౌడ్, జైపూర్ మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ సతీష్ కుమార్ నేరేడు కొండ రాంబాబు, లక్కాకుల స్వామి, బోయిన బాపు, జుమ్మిడి లింగయ్య, దైద రమేష్,



లక్కాకుల చిన్న బుచ్చయ్య, భోయిని చిన్న సంపత్, రౌతు బాపు, కాసిపేట తిరుపతి, కసిపేట మధు తదితర గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజావాణి లో స్వీకరించిన జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ ఫిర్యాదులు స్వీకరణ



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 17**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈ రోజు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు ఐ.పి.ఎస్. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ, సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేయడం జరిగిందన్నారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనెల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు ఐ.పి.ఎస్ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు.



## జిల్లా కౌన్సిల్ సభ్యుని సన్మానించి ఎమ్మెల్సీ అంజి రెడ్డి


**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 17**
మంచిర్యాల లో నిర్వహించిన గ్రాడ్యుయేట్ mlc అభినందన సభలో జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావణ్ నీ ఉమ్మడి జిల్లా గ్రాడ్యుయేట్ mlc అంజిరెడ్డి Mlc ఎన్నికల్లో తన గెలుపుకు కృషి చేసినందుకు శాలువాతో సత్కరించడం జరిగిందన్నారు. అనంతరం వారికి ధన్యవాదాలు తెలిపిన జిల్లా కౌన్సిల్ సభ్యుడు శనిగరపు శ్రావణ్

## ఆశా వర్కర్స్ డిమాండ్ లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలి...

- తహసీల్దార్ ను కోరిన జేఏసి సభ్యులు




**తిమ్మాపూర్ వెలుతురు మార్చి 17:**
ప్రజల ఆరోగ్య పరిరక్షణ విషయంలో గ్రామాల్లో నిత్యం అందుబాటులో ఉంటున్న ఆశా వర్కర్స్ కు సంబందించిన డిమాండ్ లు నెరవేర్చాలని చేస్తున్న పోరాటం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తిమ్మాపూర్ తహసీల్దార్ విజయ్ కుమార్ ను జేఏసి సభ్యులు కోరారు.మండలం లోని ఆశా వర్కర్స్ కు సంబందించిన పలు డిమాండ్ ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం వెంటనే న్యాయం చేయాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందర చేసిన నిరసన దీక్షకు తిమ్మాపూర్ రాజకీయ జేఏసి మద్దతు ప్రకటించింది.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ప్రకటించిన విదంగా ఆశా వర్కర్స్ కు అన్యాయం చేయకుండా చూడాలని జేఏసి సభ్యులు డిమాండ్ చేసారు. శ్రమకు దగ్గ ఫలితం ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేసారు.ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని పేర్కొన్నారు. ఆశా వర్కర్స్ డిమాండ్ ల సాధన కోసం ఈనెల 19 న కరీంనగర్ లో జరిగే ధర్నా కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొని మద్దతు ఇవ్వాలని ఆశా వర్కర్స్ కోరారు. జేఏసి సభ్యులు మాతంగి శంకర్, సుగుర్తి జగదీశ్వరాచారి, వంతడుపుల సంపత్, అంబాల సతీష్ మద్దతు ప్రకటించారు.



# నూతన డిఎం గా బాధ్యతలు

- కొమురం భీం ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ గా కె.వి రాజశేఖర్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 17**

ఆసిఫాబాద్ టీజీఎస్ ఆర్టిసి డిపో మేనేజర్ గా కె.వి రాజశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. HCU డిపోలో మెకానికల్ ఫోర్ మెన్ గా పని చేస్తూ ప్రమోషన్ పైన ఆసిఫాబాద్ డిఎంగా ఇక్కడకు వచ్చినారు. గతంలో పనిచేసిన విశ్వనాథ్ బదిలీపై బోధన్ డిపోకు వెళ్లగా ఆయన స్థానంలో కె.వి. రాజశేఖర్ సోమవారం రోజు బాధ్యతలు స్వీకరించారు.

# జిల్లా స్థాయి అథ్లెటిక్స్ క్రీడా పోటీలలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ క్రీడాకారుల విజయాలు.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 17**

మంచిర్యాల గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ క్రీడా మైదానం వేదికగా మంచిర్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ ఈ. మారయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన డిస్టిక్ లెవెల్ అథ్లెటిక్స్ 100 మీటర్స్ 400 మీటర్స్ జావలిన్ త్రో జిల్లా స్థాయి క్రీడా పోటీలలో బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ క్రీడాకారులు పథకాలు సాధించారని పాఠశాల డైరెక్టర్ ఈ. రవి ప్రసాద్, ప్రిన్సిపల్ యం. రాజా రమేష్ లు తెలియజేశారు. ఇందులో భాగంగా అండర్-14 బాలికల విభాగంలో నామని సహస్య, జావలిన్ త్రో లో గోల్డ్ మెడల్ ను, అండర్ 14 బాలుర విభాగంలో పి. జేస్వాల్ జావలిన్ త్రో లో సిల్వర్ మెడల్ ను, వి. సిద్దేశ్వర్ 400 మీటర్స్ లో బ్రాంజ్ మెడల్ ను, అండర్ 16 బాలికల విభాగంలో యం. సింధూజ 100 మీటర్స్, జావలిన్ త్రో లో గోల్డ్ మెడల్ ను, ఒడ్నల రుచిత 400 మీటర్స్ లో గోల్డ్ మెడల్ ను సాదించారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సల్వాల సంతోష్ యాదవ్, ఒడ్నాల మల్లేష్ యాదవ్ పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈ నెల 21, 22 తేదీలలో వాక్-ఇన్-ఇంటర్వ్యూ

- ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎండి. సులేమాన్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 17**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలోని క్యాజువాలిటీ మెడికల్ అధికారి పోస్టులను ఒప్పంద పద్దతిన భర్తీ చేసేందుకు ఈ నెల 21, 22 తేదీలలో వాక్-ఇన్-ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎండి. సులేమాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలలోని క్యాజువాలిటీ విభాగంలో 5 క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్ పోస్టులలో సి.ఎం.ఓ. / ఆర్.ఎం.ఓ.గా విధులు నిర్వహించేందుకు ఎం.బి.బి.ఎస్. విద్యార్హత కలిగిన వారికి ఈ నెల 21, 22 తేదీలలో ఉదయం 10.30 గం||ల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు ప్రభుత్వ వైద్య కళాశాలలో వాక్-ఇన్-ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# అబ్దుల్లా పూర్ మెట్ లో సాండ్ బజార్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**వెలుతురు, అబ్దుల్లా పూర్ మెట్, మార్చి 17:**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లా పూర్ మెట్టు టీజీఎండీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్ ను సోమవారం నాడు ఇబ్రహీంపట్నం శాసన సభ్యుడు మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు,టీజీఎండీసీ చైర్మన్ అనిల్ తో పాటు ఈ కార్యక్రమం లో టీజీఎండీసీ ఎండీ సుశీల్ కుమార్ , స్థానిక మండల ,మున్సిపాలిటీ నాయకులు పలు శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు, అనంతరం ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వం అందించే ఉచిత ఇసుక ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, అలాగే అక్రమంగా ఇసుక రవాణా చేయడం పై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు, అలాగే ప్రభుత్వం నుంచి పేదలకు అందే అన్నిరకాల సౌకర్యాలు ప్రజలు వినియోగించుకునేలా అధికారులు చూడాలని ఎమ్మెల్యే రంగారెడ్డి సూచించారు ,

# నాలుగు రోజుల్లో పెరగనున్న ఎండల తీవ్రత

**హైదరాబాద్,మార్చి17( వెలుతురు):**

రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. చాలాప్రాంతాల్లో 40డిగ్రీల పైబడి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరో 4 రోజులు పాటు ఎండల తీవ్రత ఇదే రకంగా కొనసాగనుంది. ముఖ్యంగా మంగళవారాల్లో కొమరం భీం, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అయితే, 21 నుంచి 24 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఓ మాదిరి వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. ఇక, హైదరాబాద్‌లో వచ్చే మూడు రోజుల్లో 38-40 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని తెలిపింది. కాగా, ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ మండలంలో ఆదివారం రాష్ట్రంలోనే అత్యధికంగా 42.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అదే జిల్లా కెరమరిలో 42.3, బెజ్జూరులో 42.1, రెబ్బెనలో 41.9, కౌటాలలో 41.8, తిర్యాణి, పెంచికలపేటలో 41.6, సిర్పూర్(టి), వాంకిడి మండలాల్లో 41.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సిరిసిల్ల, జగిత్యాల, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లోనూ 40 డిగ్రీలపైన ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో చర్యలు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 17**



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్వు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైపూర్ మండలం గుత్తదార్ పల్లి గ్రామస్తులు తమ గ్రామంలోని ఇండ్లు శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు క్రింద కోల్పోయామని, నష్టపరిహారం రావలసినవారికి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం సిర్స గ్రామానికి చెందిన పూజారి బక్కమ్మ తన భర్త పేరిట ఉన్న ఇంటిని ఆయన మరణానంతరం తన పెద్ద కుమారుడు తమకు ఎలాంటి సమాచారం లేకుండా తన పేరిట మార్చుకున్నాడని, ఇట్టి మార్పును రద్దు చేసి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నేపల్లి మండలం చింతపూడి లింగాల గ్రామస్తులు తమ గ్రామంలో గుడుంబా, బెల్ట్ షాపులు నిర్వహించడంతో గ్రామ యువత పెడదారి పడుతున్నారని, ఈ విషయంపై విచారించి గుడుంబా, మద్యం విక్రయాలను నియంత్రించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం కవ్వాల్ గ్రామానికి చెందిన భోజనపు సురేందర్ నిరుపేద అయిన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ గతంలో దరఖాస్తు చేసుకున్నారని, అవకాశం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన మహమ్మద్ ఆసిఫ్ పాషా తాను పుట్టుకతో నిరుపేద దివ్యాంగుడిని అని, ఎస్.ఎస్.సి. పూర్తి చేశానని, ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల జిల్లా మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ప్రతినిధులు తమ దరఖాస్తులో హైదరాబాద్ జి.హెచ్.ఎం.సి. కార్మికులకు అందిస్తున్న వేతనాలను జి. ఓ. ప్రకారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులకు అందించాలని కోరారు. లక్షెట్టిపేట మండలం తలమల గ్రామానికి చెందిన గిరిజన రైతులు తమ వ్యవసాయ భూములలో బోరు బావి ఏర్పాటు చేయాలని, బోర్ డ్రిల్లింగ్ అయిన రైతుల సంబంధిత భూములలో మోటార్లు బిగించి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండల అభివృద్ధి కమిటీ ప్రతినిధులు జన్నారం మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం 30 పడకల సామాజిక ఆసుపత్రి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన సురేష్ కుమార్ తాను కుటుంబ సర్వే దరఖాస్తుల డాటా ఎంట్రీ పని చేశానని, సంబంధిత డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# జిల్లాలో 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 17**



జిల్లాలో ఈ నెల 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరుగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, డి.సి.పి. ఎ. భాస్కర్, మంచిర్యాల, జైపూర్ ఎ.సి.పి.లు ప్రకాష్, వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో 10వ తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు 10వ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోసిట్ పరీక్ష ఉదయం 9.30 గం॥ల నుండి మధ్యాహ్నం 12.50గం॥ల వరకు, ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్ పరీక్షలు ఉదయం 9.30 గం॥ల నుండి 11 గంల వరకు మినహా మిగతా పరీక్షలు ఉదయం 9.30 గం?ల నుండి మధ్యాహ్నం 12.30 గం?ల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 21న ఫస్ట్ లాంగ్వేజ్, ఫస్ట్ లాంగ్వేజ్ పార్ట్-1, పార్ట్-2, 22న సెకండ్ లాంగ్వేజ్, 24న థర్డ్ లాంగ్వేజ్, 26న మాథమెటిక్స్, 28న సైన్స్ పార్ట్-1 ఫిజికల్ సైన్స్, 29న సైన్స్ పార్ట్-2 బయోలాజికల్ సైన్స్, ఏప్రిల్ 2న సోషల్ స్టడీస్, 3న ఓ.ఎస్.ఎస్.సి. మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1 (సాన్ఇట్ & అరబిక్), ఎస్.ఎస్.సి. ఒకేషనల్ కోర్స్ (థియరీ), 4న ఓ.ఎస్.ఎస్సి. మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2 (సాన్స్కిట్ & అరబిక్) పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఇందు కొరకు జిల్లాలో 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 49 మంది ముఖ్య పర్యవేక్షకులు, 49 మంది శాఖ అధికారులు, 4 సి సెంటర్ కస్టోడియన్లు, 461 మంది ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందని తెలిపారు. 9 వేల 189 మంది రెగ్యులర్, 221 మంది ఒక్కసారి అనుత్తీర్ణులైన విద్యార్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయంలో 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోనికి మొబైల్, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరుగదని, విద్యార్థులు పరీక్షా సమయానికి కంటే ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష సమయానికి అనుకూలంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి. అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బందిని నియమించి, అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా కొరకు తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయా మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలోని పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు, పారిశుద్ధ్యం నిర్వహణ పకడ్బంధీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 5 రూట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రశ్నా, జవాబు పత్రాల తరలింపు సమయంలో ఒక ఎస్.ఐ., ఒక కానిస్టేబుల్ తప్పనిసరిగా ఉండాలని, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో వార్షిక పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా? హరీష్ రాజ్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 17**





జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక, సామాజిక ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి, ఆర్.ఎం.ఓ. భీష్మలతో కలిసి ఆసుపత్రిలోని ఆరోగ్యశ్రీ, సాధారణ, డయాలసిస్ వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రిజిస్టర్లు, హాజరు పట్టికలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు కనీస సదుపాయాలు కల్పిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలోని పడకలకు సరిపడా దుప్పట్లు అందుబాటులో ఉన్నాయని, ఆసుపత్రిలోని ప్రతి రోగికి దుప్పటి అందించడం జరుగుతుందని, రోగి మారినప్పుడు తప్పనిసరిగా దుప్పటి మార్చడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలో ఓ.పి. సక్రమంగా నిర్వహించడం జరుగుతుందని, ఆధార్ కార్డు ఆధారిత హాజరు తీసుకోవడం జరుగుతుందని, వైద్యులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. ఆసుపత్రిలో రోగులకు సకాలంలో పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత ఆసుపత్రి భవనం పాతది అయిందని, ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలో నూతన భవన నిర్మాణం చేపట్టి పనులు పురోగతిలో ఉన్నాయని, 3 నెలల్లో పనులు పూర్తి చేసి ఆసుపత్రిని నూతన భవనంలోకి తరలించేందుకు చర్యలు తీసుకుంటామని, తద్వారా మరింత మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వేసవిలో ప్రజలు ఇబ్బందులు పడకుండా పర్యవేక్షించడం జరుగుతుందని, విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామని, కనీస మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలో ప్రతి రోజు దాదాపు 600 మంది ప్రజలు ఓ.పి. సేవలు పొందుతున్నారని, వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఆసుపత్రికి ఒక పేషెంట్తో ఒక సహాయకులు రావాలని, వైద్యులు, సిబ్బందికి ప్రజలు సహకరించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాద పూర్వకంగా మెదలాలని తెలిపారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలోని ప్రజలతో మాట్లాడుతూ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, ఆహారం, సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలను మాట్లాడనివ్వడం లేదు : అక్బరుద్దీన్ ఓవైసీ

**హైదరాబాద్,మార్చి17( వెలుతురు):**

ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సభ నిర్వహణపై ఓవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా.. అధికార పక్షానికే ఎక్కువ సమయం కేటాయించడాన్ని ఓవైసీ తప్పుబట్టారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. సభలో మాట్లాడుదామంటే మైక్ ఇవ్వరు.. అధికార పక్షం ఇలా చేయడం మంచిది కాదు. శాసనసభను నడపడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు. ప్రశ్నలు కూడా మార్చుతున్నారు. ప్రజాస్వామ్యా న్ని ఖూనీ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం. ఇది గాంధీ భవన్ కాదు.. అసెంబ్లీ అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. అసెంబ్లీని అసెంబ్లీలా నడపండి.. గాంధీ భవన్‌లా కాదు అని ఎమ్మెల్యే ఓవైసీ సూచించారు.

# హైడ్రా కాంగ్రెస్ ఎమ్మెల్యే సంచలన ఆరోపణలు

***నోటీసులు ఇచ్చి లావాదేవీలు నడుపుతున్నారు : ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి***

**హైదరాబాద్,మార్చి17( వెలుతురు):**

హైడ్రా నోటీసులు ఇచ్చి లావాదేవీలు నడుపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయని కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఫోన్ లిఫ్ట్ చేయడు.. ఆయన దగ్గర నుండి ఎలాంటి రెస్పాన్స్ ఉండదని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యేకే స్పందించకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి? అని ప్రశ్నించారు. మ్యాన్ హట్టన్ ప్రాజెక్టుపై మరోసారి సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేస్తా అని అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. ఖాజాగూడలోని కొత్తకుంటలో వంశీరాం బిల్డర్లు నిర్మాణాల విషయంలో ఇటీవల హైడ్రా తీరుపై ఎమ్మెల్యే అనిరుధ్ విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా హైడ్రాపై మరోసారి ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

# ఘట్కేసర్ లో గంజాయి పట్టివేత

**వెలుతురు ,రంగారెడ్డి జిల్లా,మార్చి 17:**



భవనేశ్వర్ నుంచి ముంబాయికి కోణార్క్ రైల్లో అక్రమంగా రవాణవుతున్న 10 కేజీల గంజాయిని సోమవారం నాడు హెచ్ టి ఎఫ్ డీ టీమ్ పోలీసులు వల్ల పన్ని పట్టుకున్నా సంఘటన చోటు చేసుకుంది, దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి,ఒరిస్సాకు చెందిన దాంపా ప్రధాన్ అనే గంజాయి వ్యాపారీ ముంబాయికి 10 కిలోల గంజాయిని తరలించడానికి నందిగోస నాహక్(21) అనే వ్యక్తి ఎంచుకొని అతడితో 10 కేజీల గంజాయిని తరలించడానికి ఏర్పాటు చేశాడు.భవనేశ్వర్ నుంచి ముంబాయిలో గంజాయి ఇచ్చి వచ్చినందుకు నాహక్‌కు రూ. 15 వేలు ఇస్తానని ఒప్పందాం కుదుర్చుకున్నారు. కోణార్క్ రైల్లో పోలీసుల తనిఖీలు జరుగుతున్నాయనే సమాచారంతో కోణార్క్ దిగి కాకతీయ రైలు నా హగ్ ఎక్కాడు. కాకతీయ రైల్లో కూడ తనిఖీలు జరుగుతున్నాయనే భయంతో ఘట్కేసర్ రైల్వే స్టేషన్‌లో గంజాయితో దిగాడు.బస్సు మార్గంలో కాని. మరో రైల్లో ముంబాయికి వెలుదామని ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో ఎస్ టి ఎఫ్ డీ టీమ్ సీఐ నాగరాజ్, ఎస్సై జ్యోతి సిబ్బంది కలిసి పట్టుకున్నారు. నిందితుడి వద్ద ఉన్న రూ. 5 లక్షల విలువ చేసే 10 కేజీలగంజాయిని స్వాధీనం చేసుకొని, నిందితుడు నందిగోస నాహక్, ఆతడి వద్ద ఉన్న సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని పట్టుకున్న టీమ్‌లో కానిస్టేబుళ్లు లేఖాసింగ్, వినోద్, కాశీలు ఉన్నారు. గంజాయిని పట్టుకున్న టీమ్‌ను ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ వి.బి కమలాసన్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ భాస్కర్, డీఎస్పీ తిరుపతి యాదవ్‌లు అభినందించారు.

# ఇక తెలంగాణలో కూటమి ఎంట్రీ...

**హైదరాబాద్, మార్చి 17, ( వెలుతురు)**

జయకేతనం పేరిట పిఠాపురంలో జరిగిన జనసేన ఆవిర్భావ సమావేశంలో పవన్ కల్యాణ్ చాలా విషయాలపై స్పందించారు. ప్రత్యర్థుల విమర్శలకు కౌంటర్ ఇస్తూనే పార్టీ భవిష్యత్ కార్యచరణపై స్పష్టమైన సంకేతాలు పంపారు. రేపటి భవిష్యత్‌లో తెలంగాణ, తమిళనాడులో పోటీ ఖాయమనేలా పవన్ ప్రసంగం సాగింది. తెలంగాణలోకి ఎంట్రీ అవ్వడానికి బీజేపీ చాలా ప్రయత్నాలు చేస్తోంది. ఆ ప్రయత్నాలు ఫలించేలా గతేడాది ఎంపీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించింది. ఈ మధ్య ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా అనూహ్యంగా పుంజుకుంది. ఇప్పుడు తన ఫోకస్ లోకల్‌బాడీ ఎన్నికలపై పెట్టింది. ఈ టైంలో పవన్ కల్యాణ చేసిన ప్రసంగం ఆసక్తి రేపిస్తోంది. జనసేనాని తన ప్రసంగాన్ని తెలంగాణ ప్రజాకవి దాశరథి కృష్ణమాచార్య చెప్పిన పంక్తులతో ప్రారంభించారు. "రుద్రవీణ వాయిస్తా....అగ్నిధార కురిపిస్తా... తిరుగుబాటు జెండా ఎగురేస్తా... దుష్టపాలన నుంచి విముక్తి కలిగిస్తా" అనేదే జనసేనకు బలమని చెప్పుకొచ్చారు. జనసేన పుట్టింది తెలంగాణలోనేని గుర్తు చేశారు. గద్దర్ గురించి ప్రస్తావించారు. గతంలో ఎంఐఎం చేసిన కామెంట్స్‌ను తప్పుపట్టారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ శ్రీపతి రాముడి సభపైకి పిలిచి సన్మానం చేశారు. తెలంగాణ తనకు పునర్జన్మ ఇచ్చిందని జనసేనాని చెప్పుకొచ్చారు. ప్రజారాజ్యం టైంలో విద్యుత్ షాక్ తగిలితే కొండగట్టు ఆంజనేయస్వామి దయతో బతికానంటూ గుర్తు చేశారు. చాలా అంశాల్లో తెలంగాణతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తున్నారు. దీంతో తెలంగాణలో పార్టీ విస్తరణ ఖాయమేనంటూ సంకేతాలు ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్‌లో అనుసరించిన ఫార్ములా తెలంగాణలో కూడా కూటమి అనుసరించనుందని ఎప్పటి నుంచో పుకార్లు వస్తున్నాయి. టీడీపీ సైలెంట్‌గా నాయకులను సిద్ధం చేస్తోంది. వివిధ పార్టీల్లో ఉన్న నాయకులతో సంప్రదింపులు జరుగుతున్నట్టు విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. బీజేపీ ఎలాగో ఇక్కడ స్ట్రాంగ్ అయ్యేందుకు రెడీ అవుతుంది. ఇప్పుడు జనసేన కూడా సిగ్నల్ ఇచ్చేశారు. దీంతో మరికొన్ని రోజుల్లో ఏపీలో విజయం సాధించిన కూటమిని తెలంగాణలో చూడబోతున్నామనే వాదన బలపడుతోంది.స్థానిక సంస్థల ఎన్నికల నాటికే తెలంగాణలోకి ఎంట్రీ ఇవ్వాలని చూస్తున్నారు. ఇవి చిన్న ఎన్నికలే అయినా పార్టీ బలోపేతానికి చాలా ఉపయోగపడతాయి. అందుకే ఆ ఎన్నికల్లో పోటీ చేయాలని బీజేపీ, టీడీపీ, జనసేన భావిస్తున్నట్టు సమాచారం. దీని బట్టి చూస్తే తెలంగాణలో మరికొన్ని నెలల్లో పొలిటికల్ హీట్ పెరగనుందని అర్థమవుతోంది. కూటమి రాకను ముందే గ్రహించిన బీఆర్ఎస్, కాంగ్రెస్ విమర్శలు అందుకున్నాయి. ఆంధ్రా పాలకులు మళ్లీ తెలంగాణలోకి ఎంట్రీ ఇస్తున్నారని తిప్పి కొట్టాలని సెంటిమెంట్‌ను రాజేస్తున్నాయి. ఈ మధ్య పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో కేసీఆర్ చంద్రబాబుపై ఇలాంటి విమర్శలే చేశారు. రెండు రోజుల క్రితం కొత్తగా ఎమ్మెల్సీగా ఎన్నికైన విజయశాంతి కూడా ఇలాంటి కామెంట్స్ చేశారు.

## బెట్టింగ్ యాప్స్ వ్యతిరేక ప్రచారంలో సజ్జనార్




**హైదరాబాద్, మార్చి 17, ( వెలుతురు)**

బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న యూట్యూబర్ హర్షసాయిపై సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న హర్షసాయి వీడియోను పోస్టు చేస్తూ సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న కారణంగా యూట్యూబర్ హర్షసాయిపై కేసు నమోదు అయింది. సైబరాబాద్ పోలీసులు... హర్షసాయిపై కేసు నమోదు చేశారని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఎక్స్ ద్వారా వెల్లడించారు. యూట్యూబర్ హర్ష సాయి బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న విషయం తెలిసిందే. తాను ప్రమోట్ చేయకపోతే వేరేవాళ్లు చేస్తారని, ఎందుకు ఆ డబ్బు పోగొట్టుకోవడం...ఆ డబ్బును పేద ప్రజలకు పంచుతున్నానని హర్షసాయి ఇటీవల ఓ ఛానల్ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఈ వీడియోను పోస్టు చేసిన ఆర్టీసీ ఎండీ సజ్జనార్.. హర్షసాయిపై మండిపడ్డారు.బెట్టింగ్ యాప్స్ కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఆర్టీసీ ఎండీ సజ్జనార్... యువత బెట్టింగ్‌ల బారిన పడకుండా ఉండాలని సూచిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ ప్రమాదకరమని, ఈ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ కు వ్యతిరేకంగా చసే నో టూ బెట్టింగ్ యాప్స్ క్యాంపెయిన్ స్టార్ చేశారు. ఎంతో మంది అమాయకులు బెట్టింగ్ భూతం వలలో చిక్కుకుని ప్రాణాలు పోగొట్టుకున్నారని సజ్జనార్ గుర్తుచేశారు. తాను ఎవరిపై వ్యక్తిగతంగా పోరాటం చేయడం లేదన్నారు.యాప్ లతో ఎంతో మంది యువత జీవితాలను నాశనం చేసి కోట్లలో సంపాదించి.. వేలల్లో పంచుతూ సంఘసేవ చేస్తున్నట్లు పోజులు కొడుతున్న ఇలాంటి వాళ్లనా మీరు ఫాలో అవుతుంది. వీరి స్వార్థం వల్లే బెట్టింగ్ సమాజంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. భారత ఆర్థిక వ్యవస్థను కూడా దెబ్బతీస్తోంది. అసలు ఏం ఉద్ధరించారు వీళ్లు. ఏమైనా దేశ సేవ చేస్తున్నారా? సమజాహితం కోసం ఏమైనా మంచి పనులు చేస్తున్నారా? ఇప్పటికైనా ఇలాంటి సైబర్ టెర్రరిస్టులను అన్ ఫాలో కొట్టండి. వారి అకౌంట్ లను రిపోర్ట్ చేయండి. ఎవరైనా బెట్టింగ్ యాప్ ల వల్ల నష్టపోతే సమీపంలోని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయండి" అని సజ్జనార్ ట్వీట్ చేశారు."యూట్యూబర్ హర్ష సాయిపై కేసు సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. నేను కొంత మంది వ్యక్తులను మాత్రమే వ్యతిరేకించడం లేదు. బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహిస్తున్న సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్ల వ్యవస్థతో పోరాడుతున్నాను. వారికి లక్షలాది మంది అనుచరులు ఉన్నా లేదా కొన్ని వేల మంది ఉన్నా, ఈ విధ్వంసక ప్లాట్‌ఫామ్‌లను ప్రమోట్ చేసే ఎవరైనా ప్రజలను తప్పుదారి పట్టించడమే కాకుండా వారి జీవితాలను నాశనం చేస్తున్నారు.వీటి వల్ల నిజమైన ప్రమాదం ఆర్థిక నష్టానికి మించి ఉంది. ఇది మన దేశ భవిష్యత్తును క్రమంగా క్షీణింపజేస్తోంది. భారతీయ ప్రతిభ ప్రపంచ సంస్థలకు నాయకత్వం వహిస్తుండగా, చాలా మంది యువ జీవితాలు వారి సొంత దేశస్థుల చేతుల్లో చిక్కుకుపోయి పట్టాలు తప్పుతున్నాయి. ఈ యాప్‌లు కేవలం వ్యక్తిగత ప్రమాదం కాదు, అవి సామాజిక, ఆర్థిక ముప్పు, కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తాయి. ఇక ఆలస్యం కాకముందే, అవి కలిగించే నష్టాన్ని గుర్తించండి"– వీసీ సజ్జనార్.

# కరీంనగర్ జిల్లాకు నీటి సమస్య ముప్పు

## ఎడారిగా మారనున్న ఎల్‌ఎండీ



**కరీంనగర్, మార్చి 17, ( వెలుతురు)**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు నీటి సమస్య ముప్పు ముంచుకొస్తుంది. జలాశయాల్లో శరవేగంగా నీటి మట్టాలు ఘనీయంగా పడిపోతున్నాయి. ఎండవేడి వడగాడ్పులతో పంట నహపొలాలు తడారి ఎండిపోతున్నాయి. సాగు నీరు అందించి ఎండుతున్న పంటలను కాపాడాలని రైతులతోపాటు రాజకీయ పార్టీలు ఆందోళన బాట పట్టాయి. దీంతో పంటలను కాపాడేందుకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా నీటి విడుదల చేస్తున్నారు. భారీగా నీటిని కాలువల ద్వారా రైతులకు సాగునీరు అందిస్తుండడంతో జలాశయాలు ఖాళీ అవుతున్నాయి. ఈ నెలాఖరు వరకు సాగునీరు ఇవ్వాలని సర్కారు నిర్ణయించడంతో ప్రస్తుతం ఉన్న నీళ్ళు వారం పదిరోజుల్లో ఖాళీ అయ్యే పరిస్థితులు కనిపిస్తుండడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతుంది.కరీంనగర్ సమీపంలోని లోయర్ మానేర్ డ్యామ్ నీటి నిలువ సామర్థ్యం 24 టిఎంసీలు కాగా ప్రస్తుతం 9 టిఎంసి నీళ్ళు మాత్రమే ఉన్నాయి. రోజుకు అర టిఎంసి 6 వేల క్యూసెక్కుల నీటిని కాకతీయ కెనాల్ ద్వారా రైతులకు సాగు నీరు అందిస్తున్నారు. ఎల్‌ఎండి కి ఎగువన ఉన్న మిడ్ మానేర్ నుంచి 2500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.ఎల్‌ఎండి నుంచి ఆరు వేల క్యూసెక్కుల నీటిని సాగు నీరుగా కాకతీయ కాలువకు విడుదల చేస్తుండగా 300 క్యూసెక్కుల నీళ్ళు మిషన్ భగీరథతోపాటు ఎండ వేడికి ఆవిరైపోతున్నాయి. ఇదే మాదిరిగా సాగునీరు ఇస్తే నాలుగు రోజులకు ఒక టిఎంసి చొప్పున ఈ నెలాఖరు వరకు 4 టిఎంసిల నీళ్ళు ఖాళీ అయి ఎల్‌ఎండి లో నీటి మట్టం డెడ్ స్టోరేజీకి చేరనుంది. కరీంనగర్ సిద్దిపేట జిల్లా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంది. ఏప్రిల్ మొదటి వారంలోనే డెడ్ స్టోరేజ్ నుంచి త్రాగునీరు తీసుకునే పరిస్థితి ఉంటే.. మే నాటికి పరిస్థితి ఎలా ఉంటుందోననే ఆందోళన వ్యక్తం అవుతుంది.రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న మిడ్ మానేర్ శ్రీ రాజరాజేశ్వర జలాశయం పూర్తి స్థాయి నీటి నిలువ సామర్థ్యం 27 టిఎంసిలు. ప్రస్తుతం 12.5 టీఎంసీల నీళ్ళు ఉన్నాయి. మిడ్ మానేర్ కు ఎస్సారెస్పీ వరద కాలువ ద్వారా 660 క్యూసెక్కుల నీరు వస్తుండగా మిడ్ మానేర్ నుంచి 2500 క్యూసెక్కుల నీటిని దిగువన ఎల్‌ఎండి కి మరో 650 క్యూసెక్కుల నీటిని రైట్ మేయిన్ కెనాల్ కు విడుదల చేస్తున్నారు. మరో 220 క్యూసెక్కుల నీళ్ళు ఆవిరైపోతున్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి.ఇదే మాదిరిగా ఎండలు ముదిరి నీటిని విడుదల చేస్తే మార్చి మాసాంతం వరకు మిడ్ మానేర్ లో సైతం భారీగా నీళ్ళు తగ్గనున్నాయి. ఇప్పటికే మిడ్ మానేర్ పై ఆధారం పడ్డ వేములవాడ సిరిసిల్ల మానకొండూర్ నియోజకవర్గాల్లో సాగునీరు అందక వేలాది ఎకరాల్లో పంట పొలాలు ఎండిపోయి రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఉమ్మడి జిల్లాకు జీవనాదారంగా ఉన్న శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో సైతం నీటిమట్టం గణనీయంగా తగ్గింది. 20 టిఎంసీల నీటి నిలువ సామర్థ్యం గల శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో ప్రస్తుతం 10 టిఎంసిల నీళ్ళు ఉన్నాయి. హైదరాబాద్ తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో త్రాగునీటి అవసరాలకు ఆ నీళ్లు సరిపోయే అవకాశం ఉంది. వాటిని పొదుపుగా వర్షాకాలం ప్రారంభం అయ్యేవరకు ఉపయోగించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.ప్రస్తుతం ఎల్‌ఎండీ, మిడ్ మానేర్ లో ఘననీయంగా నీటిమట్టం పడిపోతుండడంతో ఎల్లంపల్లి నీటిని ఎత్తిపోసి సాగునీరు దేవుడెరుగు కనీసం త్రాగునీటి తిప్పల రాకుండా చూడాలని ఉమ్మడి జిల్లా ప్రజలు కోరుతున్నారు. ముంచుకొస్తున్న మంచినీటి ముప్పును గమనించి అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. నీటి కష్టాలు రాకుండా ఉండేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టే పనిలో నిమగ్నమయ్యారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు అందుబాటులో లేకుండా పోయింది. మేడిగడ్డ బ్యారేజ్ కి పగుళ్లు రావటంతో%౮% కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ చేపట్టింది మరమ్మత్తు పనులు ముందుకు సాగక కాళేశ్వరం ప్రాజెక్ట్ లో భాగంగా నిర్మించిన మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్, అన్నారం సరస్వతి బ్యారేజ్, సుందిళ్ళ వద్ద పార్వతి బ్యారేజీలు నీళ్ల నిలువ చేయకుండా మొత్తం ఖాళీ చేసి గోదావరిని ఏడారిగా మార్చారు. ఇప్పట్లో కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు వచ్చే పరిస్థితి లేదు.

# అధ్వాన్నంగా మారుతున్న ఓఆర్ఆర్ నిర్వహణ



**హైదరాబాద్ ,మార్చి 17, ( వెలుతురు)**

ఔటర్ రింగ్ రోడ్డు.. హైదరాబాద్ నగరానికి మణిహారం. నగరంలో ట్రాఫిక్ తగ్గించి, సాఫీగా వెళ్లేందుకు దీన్ని నిర్మించారు. గతంలో హెచ్ఎండీఏ పర్యవేక్షణలో ఉన్నప్పుడు బాగుండేది. కానీ ప్రస్తుతం పరిస్థితి మారిపోయింది. ఫలితంగా నిత్యం వేలాదిమంది వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రయాణం.. రోజురోజుకూ ప్రమాదకరంగా మారుతోంది. స్పీండ్ కంట్రోల్, ఇతర సమాచారం తెలిపే డిజిటల్ సైన్ బోర్డులు పని చేయడం లేదు. ఫలితంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏ లైన్లలో ఏ వాహనాలు వెళ్లాలో తెలియక.. ప్రమాదాలకు గురవుతున్నారు. అయినా సంబంధింత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.హైదరాబాద్ మహానగరం చుట్టూ.. 158 కిలో మీటర్ల మేర ఔటర్ రింగ్ రోడ్డు ఉంది. దీని పర్యవేక్షణ బాధ్యత గతంలో హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ఉండేది. ఆ తర్వాత ప్రైవేటు సంస్థకు 30 ఏళ్లపాటు బీఆర్ఎస్ ప్రభుత్వం లీజుకిచ్చింది. దీనిపై ప్రస్తుతం నిత్యం ఒకటిన్నర లక్షల వాహనాలు ప్రయాణిస్తున్నాయి. నెలకు దాదాపు రూ.70 కోట్ల వరకు టోల్ వసూలవుతోంది. అయినా నిర్వహణ సక్రమంగా లేదనే విమర్శలు ఉన్నాయి.8 వరుసలతో ఈ రోడ్డు ఉండగా.. మధ్య నుంచి తొలి 2 వరుసల్లో 120 కిలోమీటర్ల వేగంతో వాహనాలు వెళ్లాలి. తర్వాత రెండు లైన్లలో 80 కిలోమీటర్ల వరకే వేగ పరిమితి ఉంది. ఈ సమాచారాన్ని వాహనదారులకు తెలిసేలా గతంలో రోడ్డు మధ్యలో సైన్ బోర్డులు ఏర్పాటు చేశారు. అలాగే.. వచ్చే ఇంటర్‌ఛేంజ్ పేరు, ఎక్కడ దిగితే ఎటువైపు వెళ్లొచ్చు వంటి సమాచారం ఇందులో పొందుపర్చారు.రాత్రి సమయంలో కనిపించేలా ఫ్లడ్‌లైట్లు అందుబాటులోకి తెచ్చారు. స్పీడ్ కంట్రోల్ కోసం పోలీసుల ఆధ్వర్యంలో పహారా ఉంది. కానీ.. చాలా ప్రాంతాల్లో సైన్ బోర్డులు పనిచేయడం లేదు. భారీ వాహనాలు తొలి రెండు లైన్లలోకి వచ్చేస్తున్నాయి. ఫలితంగా తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. స్పీడ్ గన్ల వ్యవస్థ నామ మాత్రంగానే ఉంది. ఎక్కడపడితే అక్కడ రోడ్డుపక్కన భారీ వాహనాలు నిలిపేస్తున్నారు. ఈ కారణంగా వెనుక నుంచి వేగంగా వస్తున్న వాహనాలు.. దగ్గరకు వచ్చే వరకు అవి కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి.లైన్లతో ఈ రింగ్ రోడ్డు నిర్మించినా.. వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు. అప్పుడప్పుడు ఫాస్టాగ్ పనిచేయక టోల్‌బూత్‌ల వద్ద వాహనాలు నిలిచిపోతున్నాయి. 3 సెకన్లలోపే స్కానింగ్ ప్రక్రియ పూర్తి కావడం లేదు. దీంతో వెనక వచ్చే వాహనాలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా దీని నిర్వహణపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని వాహనదారులు కోరుతున్నారు. హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ఉన్నప్పుడే నిర్వహణ బాగుండేదని చెబుతున్నారు.

# ప్రజలకు పులుల టెన్షన్

**వరంగల్ , మార్చి 17, ( వెలుతురు)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలకు పులుల టెన్షన్ పట్టుకుంది. అటవీ ప్రాంతంలోని గ్రామాల శివార్లలో పులి సంచరిస్తున్న ఆనవాళ్లు కనిపించడం, అడపాదడపా మూగ జీవాలపై అటాక్ చేస్తుండటంతో అక్కడి ప్రజలు బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. రెండు పులుల సంచారం జనాలను కలవరానికి గురిచేస్తోంది.జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ ఏజెన్సీ ప్రాంతంలో ఆడ పులి సంచరిస్తున్నట్లు తెలుస్తోంది. మండలంలోని అన్నారం క్రాస్ బీరసాగర్ పోచమ్మ ఆలయం వద్ద రెండు రోజుల కిందట కొంతమంది వాహనదారులు పులిని చూసినట్టు చెబుతున్నారు. అటుగా వచ్చిన పులిని గమనించి, గ్రామస్థులకు సమాచారం చేరవేయగా.. ఆ విషయం కాస్త వైరల్ అయ్యింది.గ్రామస్థులు సంబంధిత అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అధికారులు వెంటనే రంగంలోకి దిగారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు అటవీ శాఖ అధికారులు అక్కడకు చేరుకుని, గ్రామస్థుల నుంచి వివరాలు సేకరించారు. పులి జాడను కనుగొనే ప్రయత్నాలు మొదలు పెట్టారు. ముఖ్యంగా పులి పాద ముద్రలను గుర్తించారు. మహదేవపూర్ అటవీ ప్రాంతంలో సంచరిస్తుంది ఆడ పులిగా భావిస్తున్నారు. పులిని గుర్తించేందుకు అటవీ ప్రాంతంలో నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. తరచూ పులి కదలికలతో మహదేవపూర్ మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఓ వైపు మహదేవపూర్ ఏజెన్సీ ఏరియాలో ఆడపులి సంచరిస్తుండగా.. భూపాలపల్లి, కాటారం మండలాల్లో మగపులి తిరుగుతుండటంతో జనాలు భయాందోళన చెందుతున్నారు. శుక్రవారం పులి కదలికలను గుర్తించిన కొందరు స్థానికులు.. అటవీ శాఖ అధికారులకు సమాచారం చేరవేయడంతో వెంటనే జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్లు కాటారం, భూపాలపల్లి మండలాల్లో పర్యటించారు. అక్కడున్న పులి అడుగులను గుర్తించి, దానిని మగపులి గా భావిస్తున్నారు.మహదేవపూర్, కాటారం మండలాల్లో సంచరించేది ఒకటే పులి అని భావించారు. కానీ అక్కడున్న అడుగులు, ఇక్కడున్న అడుగులకు సరిపోలకపోవడంతో రెండు పులులు సంచరిస్తున్నట్టుగా నిర్ధారణకు వచ్చారు. కాటారం మండలంలో పులి అడుగులు గుర్తించి, అది మగపులిగా తేల్చారు. ఆ పులి కాటారం మండలం మేడిపల్లి, కొత్తపల్లి మీదుగా భూపాలపల్లి మండలం రాంపూర్, కమలాపూర్ గ్రామ శివార్లలో సంచరిస్తుండటంతో.. అటు గ్రామస్థులతో పాటు ఆఫీసర్లు కూడా అలర్ట్ అయ్యారు.జిల్లాలో రెండు వైపులా రెండు పులులు సంచరిస్తుండటంతో కాటారం, మహదేవపూర్ మండలాల్లో టెన్షన్ వాతావరణం కనిపిస్తోంది. జనాలు బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు. కనీసం పశు వులను మేతకు తీసుకెళ్లాలన్నా భయాందోళన చెందుతున్నారు. పులుల సంచారం నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. సమీప గ్రామాల ప్రజలను అలర్ట్ చేసే పనిలో పడ్డారు. అటవీ ప్రాంతాల్లోకి పశువుల కాపరులు ఎవరూ వెళ్లొద్దని సూచిస్తున్నారు.పంట పొలాల వద్ద కరెంట్ తీగలు, ఉచ్చులు పెట్టొద్దని, ఒకవేళ ఎవరైనా పులులను హాని కలిగిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. ఒకవేళ ఎవరికైనా పులి ఎదురైతే దాని కళ్లలోకి నేరుగా చూడొద్దని, వెనక్కి తిరగకుండా వెనక్కి నడవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో పరుగెత్తకూడదని, పెద్ద శబ్ధం చేస్తూ ఉండాలని సూచించారు. ఎవరికైనా పులి కనిపిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచిస్తున్నారు





## టెన్త్ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు



**మెదక్,మార్చి17( వెలుతురు):**
పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ ఏర్పాట్లు పూర్తిచేసింది. 19 నుంచి ఏప్రిల్ 6 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తామని జిల్లా విద్యాశాధికారితెలిపారు. పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశాం. ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్నిఏర్పాట్లు పూర్తిచేశాం. విధి నిర్వహణలో ఎవరైనా అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం. విద్యార్థులు కేంద్రాలకు గంట ముందుగానే చేరుకోవాలి. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. ఏ ఒక్కరు కేంద్రంలో ప్రాంగణంలో కానీ.. గోడ దూకడం కానీ చేయొద్దని ఆదేశాలు జారీచేశారు. పరీక్షల సమయంలో పరిసర ప్రాంతాల్లో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసేయాలని సూచించారు. కరోనా నేపథ్యంలో పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. మాస్కులు వేసుకున్నా పరీక్షలకు అనుమతించనున్నారు. ఇప్పటికే ప్రశ్నాపత్రాలు ఆయా మండలాల పోలీస్‌స్టేషన్లకు చేరుకున్నాయి. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ పరీక్షలు జరుగనున్నాయి.అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యుత్, తాగునీటి వసతి కల్పించారు. వార్షిక పరీక్షల సమయంలో విధులు నిర్వర్తించే ఉద్యోగులకు ఉన్నతాధికారులు ముందస్తుగా సమీక్ష సమావేశాలు నిర్వహించి దిశానిర్దేశర చేశారు. విద్యార్థుల హాల్‌టికెట్స్ ఇప్పటికే ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

## గుట్కా దందాతో అక్రమ సంపాదన

- దాడులు చేస్తున్నా దారికిరాని వ్యవహారం




**నిజామాబాద్, మార్చి17 ( వెలుతురు):**
ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఈ గుట్క వ్యాపారాన్ని కొందరు రాజకీయ నేతల అండతో గుట్టుగా సాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో గుట్కా వ్యాపారాన్ని నేతల అండదండలతో జరిగేదని, అయితే పోలీసు శాఖ సీరియస్‌గా ఉండడం వల్ల గుట్కా వ్యాపారంపై దాడులు చేసింది. ఈ దాడుల్లో లక్షల రూపాయల గుట్కాను స్వాధీనం చే సుకుని పలువురిపై కేసులు నమోదు చేశారు. జిల్లాలో గుట్కాను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకుని గుట్కా వ్యాపారంపై నిఘా పెట్టి ఖచ్చితమైన సమాచారంతో దాడులు నిర్వహించింది. లక్షల రూపాయల విలువ గల గుట్కాను పోలీసులు స్వాధీనం చేసుకుని దానిని రవాణ చేస్తున్న వారిని అదుపులోకి చేసుకుని వారిపై కేసులు నమోదు చేశారు. దీంతో గతంలో ఈ వ్యాపారం చేసిన వారు మానివేయడంతో దీనిని తిరిగి మరి కొందరు వ్యక్తులు కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఇతర రాష్టాల్లో తయారవుతున్న వివిధ రకాల గుట్కాను అక్రమ మార్గాన రవాణ చేస్తున్నారని సమాచారం. పోలీసుల కళ్లుకప్పి కొందరు అక్రమార్కులు ఈ వ్యాపారాలను సాగిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. రహస్య ప్రదేశాల్లో నిలువ చేసి చిల్లర వర్తకులకు పంపిణీ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై నిఘా పెట్టిన టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఇ టీవల భారీ ఎ త్తున గుట్కా తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు. కొంతకాలంగా కొందరు వ్యక్తులను ముందు పెట్టి ఓ నేత వెనుక ఉండి చక్రం తిప్పుతూ ఈ వ్యాపారం జరిపిస్తున్నట్లు సమాచారం. ఈ వ్యాపారం చేస్తున్న వారిపై ఫిర్యాదు చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో ఈ వ్యాపారం జోరుగా సాగుతున్నట్లు సమాచారం. అయితే గుట్కాను రవాణ చేసిన సమయంలో పట్టుపడ్డ వారు మాత్రం అసలు సూత్రధారుల పేర్లను బయట పెట్టడడం లేదని తెలుస్తోంది.

## పెరిగిన హలీం ధరలు

**హైదరాబాద్, మార్చి 17, ( వెలుతురు)**
రంజాన్ మాసం వచ్చిందంటే చాలు.. హైదరాబాద్ లో ఎక్కడ చూసినా హలీం ఘుమఘుమలు ఆహా అనిపిస్తాయి. గల్లీ నుంచి మొదలు కొని పేరు మోసిన రెస్టారెంట్ల వరకు హలీం అమ్మకాలు జోరుగా కొనసాగిస్తాయి. హలీం పేరుకు ముస్లీం సంప్రదాయ వంటకం అయినప్పటికీ, హిందువులు, ముస్లీంలు, క్రిస్టియన్లు అనే తారతమ్యం లేకుండా అందరూ లొట్టేలేసుకుంటూ తినేస్తారు. హైదరాబాద్ బిర్యానీ ప్రపంచ వ్యాప్తంగా ఎలా పాపులర్ అయ్యిందో, అలాగే హైదరాబాద్ హలీం టేస్టీ ఖండాంతరాలకు విస్తరించింది. రంజాన్ సందర్భంగా ఇక్కడి నుంచి ఇతర దేశాలకు హలీం ఎగుమతి అవుతుంది. ప్రతి సంవత్సరం హలీంతో కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతుంది.గత ఏడాదితో పోల్చితే ఈ సారి హలీం ధరలు బాగా పెరిగాయి. చిన్న రెస్టారెంట్ల నుంచి పేరు మోసిన రెస్టారెంట్ల వరకు ధరలను పెంచాయి. కొన్ని రెస్టారెంట్లలో హలీం ధర రూ. 280గా ఉంటే.. మరికొన్ని రెస్టారెంట్లలో రూ. 340గా ఉంది. ఒక్కో రెస్టారెంట్ లో ధర ఒక్కోలా ఉంది. ముడిపదార్థాల ధరలు పెరగడం.. ముఖ్యంగా మటన్, మసాలా దినుసుల రేట్లు గతంతో పోల్చితే ఈసారి మరింత పెరిగినట్లు రెస్టారెంట్ల యజమానులు చెప్తున్నారు. ఈ నేపథ్యంలోనే హలీం రేట్లు పెంచినట్లు వెల్లడించారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాదికి మసాలా దినుసుల రేట్లు 25 శాతం వరకు పెరిగాయంటున్నారు. మటన్ రేట్లు కూడా గత ఏడాది కంటే ఈసారి ఎక్కువ కావడంతోనే హలీం రేట్లు పెంచక తప్పలేదంటున్నారు రెస్టారెంట్ యజమానులు.ఇక రంజాన్ మాసంలో హలీంకు ఓ రేంజ్ లో డిమాండ్ ఉంటుంది. అన్ని ఆన్ లైన్ ఫుడ్ డెలివరీ యాప్స్.. ముఖ్యంగా జొమాటో, స్విగ్గీ, ఉబర్ ఈట్స్ లో పెద్ద మొత్తంలో ఆర్డర్లు లభిస్తున్నాయి. అయినప్పటికీ హలీంకు ఆఫ్ లైన్ లోనే భారీగా డిమాండ్ ఉంటుంది. సాయంత్రం అయితే చాలు, రెస్టారెంట్ల ముందు హలీం ప్రియులు క్యూలు కడుతున్నారు. ఈ ఏడాది బర్డ్ ఫ్లూ భయం నేపథ్యంలో చాలా వరకు చికెన్ హరీస్ అమ్మకాలు తగ్గిపోయాయి. మటన్ హలీం తినేందుకే జనాలు ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారు.రంజాన్ హలీం తయారీ, విక్రయాల్లో హైదరాబాద్ పాత బస్తీకి ప్రత్యేక గుర్తింపు ఉంది. సిటీలోని పలు ప్రాంతాల్లో ఉండే ప్రజలు రంజాన్ మాసంలో పాత బస్తీకి వచ్చి మరీ హలీం తిని వెళ్తారు. ముఖ్యంగా పిస్తా హౌజ్, షాదాబ్ హొటల్, నయాగ్రా హొటల్, శాలిబండలోని షాగౌస్, బార్కాస్ సహా పలు రెస్టారెంట్లలో హలీం విక్రయాలు పెద్దమొత్తంలో కొనసాగుతున్నాయి. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది హలీం బిజినెస్ మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అంచనా.

# ఎడాపెడా విద్యుత్ కోతలు..

## ఆందోళనలో అన్నదాతలు



**కామారెడ్డి, మార్చి17( వెలుతురు):**
చిన్నపాటి మరమత్తులకే గంటల తరబడి విద్యుత్ సరఫరాను నిలిపివేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంట్ సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెప్పుకొస్తున్నప్పటికీ జిల్లాలో మాత్రం విద్యుత్‌శాఖ అధికారులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారనే వాదన అన్నదాతల నుంచి వినిపిస్తుంది. ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇస్తుందనే భరోసాతో ఈ యాసంగి లో జిల్లాలో 2 లక్షల ఎకరాల వరకు రైతులు పంటలను సాగు చేశారు. విద్యుత్ కోతలను విధిస్తుండ డంతో పంటలు ఎండు ముఖం పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయరంగానికే కాకుండా గృహ అవసరా లకుసైతం నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు,గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ జిల్లా విద్యుత్‌శాఖ మాత్రం ఆ స్థాయి విద్యుత్‌ను సరఫరా చేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి. జిల్లాలో విచ్చలవిడి గా అప్రకటిత కరెంట్ కోతలను సంబంధిత శాఖధికారులు విధిస్తూ అన్ని వర్గాల ప్రజల ను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వ్యవ సాయరంగానికి సైతం విద్యుత్ కోతలు తప్ప డం లేదని రైతులు మండిపడుతున్నారు. వి ద్యుత్‌శాఖలో అధికారులు, సిబ్బంది మధ్య స మన్వయలోపం, మరమతుల్లో టెక్నికల్ అవ గాహన లేకపోవడమే కారణమని ఆ శాఖలో ని కొందరు చెప్పుకురావడం గమనార్హం. ఏ కంగా అధికారుల, ప్రజాప్రతినిధుల సమీక్షా సమావేశంల్లోనూ విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు వస్తున్న సంబంధిత శాఖధికా రుల్లో మాత్రం చలనం లేదంటు మంత్రులు, ఎమ్మెల్యేలు మండిపడుతున్నప్పటికీ ఆ శాఖ అధికారుల్లో మాత్రం చలనం రావడం లేదు. జిల్లాలో రోజువారీగా విద్యుత్ వినియోగం ప్రస్తుతం గరిష్టంగా 5న్నర మిలియన్ల యూనిట్లుగా ఉంది. డిమాండ్ ఎక్కువగా ఉండడంతో విద్యుత్ వినియోగం పెరుగు తుందని, విద్యుత్ వినియోగం పెరగడంతో సబ్‌స్టేషన్‌లు, ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ అధికంగా పడటంతో మరమతులు అవుతున్నాయి. ఇదే కారణంగా భావిస్తూ విద్యుత్‌శాఖ అ ధికారులు మరమతుల పేరిట సంబంధిత ఏరియానే కాకుండా ఆ ప్రాంతం మొత్తం ఇష్టానుసరంగా విద్యుత్ సరఫరాను నిలిపి వేయడం ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి. వేసవి, వర్షకాలం వచ్చాయంటే చాలు విద్యుత్‌శాఖ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవరిస్తూ ఇష్టారాజ్యంగా విధిస్తున్నారని ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి. కామారెడ్డి పట్టణంలో అధికారులు సమయం, సందర్భం లేకుండా పవర్‌ను కట్ చేయడంపై పట్టణ వాసులు ఇబ్బందులు పడుతుండటంతో తీవ్రంగా మండిపడుతున్నారు. జిల్లాలో ఎక్కడైనా మరమతులు చేయాలన్నా, విద్యుత్ కొత్తలైన్ వేయాలన్నా, టాన్స్ ఫార్మర్లు బిగించాలన్నా ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరాను నిలిపివేసే ముందురోజు ప్రకటనలు చేయాల్సి ఉంటుంది. కానీ జిల్లా విద్యుత్‌శాఖ అధికారులు మాత్రం ఎలాంటి ముందస్తు ప్రకటనలు చేయ కుండానే ఇష్టానుసారంగా విద్యుత్ కోతలను విధిస్తుండడంపై అన్ని వర్గాల ప్రజలు మండిపడుతున్నారు.

# టీయూడబ్ల్యూజే ను విమర్శిస్తే ఖబడ్దార్

- జర్నలిస్టులు అనుభవిస్తున్న ప్రతి సంక్షేమం టియుడబ్ల్యూజే కృషి ఫలితమే
- కరీంనగర్ జర్నలిస్టులు ఐక్యంగా ఉండాలి
- టియుడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ




**కరీంనగర్ మార్చి17( వెలుతురు):**
నిరంతరం జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న టియుడబ్ల్యూజె ను విమర్శిస్తే సహించేది లేదని టియుడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ అన్నారు. టి యు డబ్ల్యూ జిల్లా అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్ అధ్యక్షతన టీయూడబ్ల్యూజే కరీంనగర్ జిల్లా శాఖ విస్తృత సాయి కార్యవర్గ సమావేశం స్థానిక ఎస్ ఆర్ ఆర్ బ్యాంకేట్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, రాష్ట్ర కార్యదర్శి రామనారాయణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విరహత్ అలీ మాట్లాడుతూ 70 సంవత్సరాల్లో అనేక విజయాలు సాధించిన ఘనత టీయూడబ్ల్యూజే దేనని అన్నారు. అనేక అసంఘటిత శక్తులు యూనియన్ విచ్ఛిన్నం చేయాలని చూసిన కొట్లాడి గెలిచిన సంఘం మనది అన్నారు. సాక్షాత్తు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక సంఘాన్ని ఏర్పాటు చేసి అత్యధిక జర్నలిస్టుల సభ్యత్వం కలిగిన సంఘంపై ఉసిగొలిపిన కొట్లాడి నిలబడిన చరిత్ర టీయూడబ్ల్యూజేకు దక్కిందన్నారు. ఈరోజు ప్రతి జర్నలిస్టు పొందుతున్న సంక్షేమం టియుడబ్ల్యూజే కృషి ఫలితమేనని అన్నారు. అనేక ప్రత్యర్థి యూనియన్లు అసత్య ఆరోపణలతో జర్నలిస్టులను తప్పిదారి పట్టిస్తూ కోర్టులను సంప్రదించిన టి యు డబ్ల్యూ జె యూనియన్ నిబద్ధతను చూసి ప్రత్యర్థి సంఘాలకు కోర్టు లు మొట్టికాయలు వేసిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. నాటికి నేటికీ జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న యూనియన్ ఏదన్నా ఉందంటే అది టీ యు డబ్ల్యూ జెనన్నారు. కరీంనగర్ పట్టణ జర్నలిస్టుల నివేషణ స్థలాల సమస్య జటిలం అయ్యేందుకు గత పాలకుల నిర్లక్ష్యమే కారణమన్నారు. జర్నలిస్టులకు సరైన ప్రోసిడింగ్ ఇవ్వకుండా జర్నలిస్టుల మధ్య అవరోధం సృష్టించారన్నారు. అయినా జర్నలిస్టులు ఐక్యంగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకోవలసిన ఆవశ్యకత ఉందన్నారు. నివేషణ స్థలాల సమస్యలు పరిష్కరించడానికి రాష్ట్ర కమిటీ అన్ని విధాలా సహకరించడానికి సిద్ధంగా ఉందన్నారు. టి యు డబ్ల్యూ జె నుండి బహిష్కృత నేత పైశాచిక ఆనందంతో కేసులు వేస్తూ ఆనందిస్తున్నాడన్నారు. వేసిన కేసులు కోర్టులో వీగిపోయి ఆయనకు పరాభవం తప్పదన్నారు. మూడు దశాబ్దాల పాటు యూనియన్ తో ప్రయోజనం పొంది సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి వేలివేయబడ్డ నాయకుడు నేడు జర్నలిస్టులను తప్పుదోవ పట్టించడం పట్ల కరీంనగర్ జర్నలిస్టులు జాగ్రత్తగా ఉండాలన్నారు. జర్నలిస్టులంతా సంఘటితంగా ఉండి తప్పుడు ప్రచారం చేస్తున్న వారిని అడ్డుకోవాలని అన్నారు. జిల్లా జిల్లా నాయకత్వం జర్నలిస్టులతో సమన్వయంతో ఉంటూ రాష్ట్ర కమిటీ చేసే కార్యకలాపాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాలని సూచించారు. జర్నలిస్టుల ఆరోగ్య సమస్యలపై రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి తో చర్చలు జరిపామని ఆయన సానుకూలంగా స్పందించారని అతి త్వరలో మనం కోరుకునే విధంగానే రిజల్ట్ వస్తుందన్నారు. జర్నలిస్టుల వెల్ఫేర్ ఫండ్ ను సైతం పునరుద్ధరించాలన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన అక్రిడేషన్ జీవో అస్తవ్యస్తంగా ఉండడంతో నూతన జీవో జారీ చేయాలని కోర్టు తీర్పు నివ్వడంతో ఆరుగురు సభ్యులతో కూడిన కమిటీ ఇచ్చిన నివేదిక మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ అందుతుందన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా మండల స్థాయి రిపోర్టర్లకు సైతం అక్రిడిటేషన్లను అందించిన ఘనత టి యు డబ్ల్యూ జే కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొయ్యడ చంద్రశేఖర్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు నగునూరి శేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్,.. కరీంనగర్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఊరేడి రవీందర్ ఐజేయూ సభ్యుడు జానంపేట మారుతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఇమామ్, రాష్ట్ర హెల్త్ కమిటీ సభ్యులు బల్మూరు విజయ్ రావు, మహేంద్ర చారి, కోశాధికారి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు గాండ్ల సంపత్, శైలేందర్ రెడ్డి ఎండి సుకుర్, భరణి కుమార్ సంయుక్త కార్యదర్శులు సిర్ర తిరుపతి కొండల్ రెడ్డి పొలు సంపత్ దాడి సంపత్ లతోపాటు జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

# ఎపి సమగ్రాభివృద్ధికి విజన్ డాక్యుమెంట్

- 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ
- స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను రూపొందించాం
- అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ చర్చపై చంద్రబాబు



**అమరావతి, మార్చి17 ( వెలుతురు):**
గత వైసీపీ పాలన కారణంగా ధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ ట్రాక్‌లో పెట్టగలిగామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అయితే రాష్ట్ర భవిష్యత్తు కోసం దూరదృష్టితో ఆలోచించి ప్రణాళికలు రూపొందించుకోవాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ 2047పై లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగే రూ. 308 లక్షల కోట్ల రాష్ట్ర స్థూల ఉత్పత్తి సాధించేలా ప్రణాళికలు తయారు చేశామన్నారు. 1990లలో సమైక్య ఆంధ్రప్రదేశ్ కోసం విజన్ 2020 తీసుకు వచ్చామని గుర్తు చేశారు. తద్వారా నాడు చెప్పిన దాని కంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు అధిక ప్రయోజనమే కలిగిందని తెలిపారు.అయితే 2047 వికసిత్ భారత్‌ను ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్‌ని కూడా అభివృద్ధి దిశగా అడుగులు వేసేందుకు స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను రూపొందించామని చెప్పారు. అందులో ఎమ్మెల్యేలను సైతం భాగస్వాములుగా చేస్తూ నియోజకవర్గ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించామని వివరించారు.ఇక ప్రతి ఏటా రూ. 15 శాతం వృద్ధి రేటు–తో రూ. 55 లక్షల తలసరి ఆదాయం సాధించేలా విజన్ డాక్యుమెంట్ రూపొందించామని వివరించారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధి రేటు– సాధించేలా లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మొత్తంగా జీఎస్టీపీ రూ. 18,65,704 కోట్ల మేర.. తలసరి ఆదాయం రూ. 3.47 లక్షల లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు. 2014–19 కన్నా 1.5 శాతం అదనంగా పెరుగుదల ఉండాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానుందని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల వేళ.. మూడు పార్టీలు రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చాయని గుర్తు చేశాయి. దీంతో 93 శాతం అనుకూల ఫలితాలు వచ్చాయని సీఎం చంద్రబాబు వివరించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ ... గతంలో తన ఓటమికి ఎవరూ బాధ్యులు కాదని, తన ఓటమికి తానే కారణం అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2004, 2019 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ఓటమికి కారణం తానేనని, తనను ఎవరూ ఓడించలేదని అన్నారు. తాను కొన్ని పనులు చేయకపోవడం వల్లే అపుడు ఓటమి చెందామని తెలిపారు. ప్రజల కోసం పని చేస్తూ.. పార్టీని, ఎమ్మెల్యేలను సమన్వయం చేయలేక పోయామని, ఆ పొరపాటు నుంచి ఎంతో నేర్చుకొని మళ్ళీ విజయం సాధించాం అని వెల్లడించారు. ప్రజాసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపితేనే ప్రజలు వెంట ఉంటారని, లేదంటే ప్రజలు మనలను పక్కన పెట్టేస్తారని అన్నారు. మరోసారి టీడీపీకి అలాంటి పరిస్థితి తీసుకురాబోనని చంద్రబాబు అసెంబ్లీలో ఉద్ఘాటించారు. ఇక రానున్న ఉగాది నుంచి ఎపిలోని ప్రతి నియోజకవర్గంలో పీ 4 విధానం అమలు చేస్తామని ప్రకటించారు. పేదలకు చేయూత ఇవ్వడానికి వీలుగా జాబితా సిద్ధం చేస్తామన్నారు. 2029లో ప్రజలకు ఏం చేస్తామో ముందే చెప్పి ఎన్నికలకు వెళదామని కూటమి సభ్యులకు సిఎం సూచించారు.

# తమన్నా బాయ్‌ఫ్రెండ్‌కు అరుదైన వ్యాధి

సీనియర్ నటి తమన్నా భాటియా, బాలీవుడ్ ప్రముఖ నటుడు విజయ్ వర్మ వివాహం చేసుకుంటారని అభిమానులు ఆశగా ఎదురు చూశారు. కానీ ఇప్పుడు షాకింగ్ న్యూస్ ఒకటి వినిపిస్తోంది. చాలా కాలంగా డేటింగ్ లో ఉన్న విజయ్ వర్మ, తమన్నా భాటియా ఇప్పుడు విడిపోయారని వార్తలు పుట్టుకొచ్చాయి. అయితే ఈ వార్తల్లో వాస్తవం లేదని తెలుస్తుంది. మిల్కీ బ్యూటీ తమన్నా ఒకానొక సమయంలో టాలీవుడ్‌ను ఏలింది. వరుసగా సినిమాలు చేసి మంచి క్రేజ్ తెచ్చుకుంది ఈ అమ్మడు. తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరి సరసన సినిమాలు చేసింది. శ్రీ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ చిన్నది.. హ్యాపీడేస్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా తర్వాత తెలుగులో బిజీగా మారిపోయింది. తమన్నా ప్రస్తుతం తెలుగులో సినిమాలు తగ్గించింది. హిందీ మీద ఎక్కువ ఫోకస్ పెట్టింది ఈ చిన్నది. తెలుగులో చివరిగా చిరంజీవి హీరోగా నటించిన భోళాశంకర్ సినిమాలో చేసింది. ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఇదిలా ఉంటే తమన్నా త్వరలోనే పెళ్లి పీటలెక్కనుందని వార్తలు వినిపిస్తున్నాయి. తమన్నా విజయ్ వర్మతో ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. విజయ్ వర్మ ఎవరో కాదు. బాలీవుడ్ నటుడు.. అలాగే నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన ఎమ్‌సీఏ సినిమాలో విలన్ గా నటించాడు. అయితే చాలా కాలంగా ప్రేమలో మునిగి తేలుతున్నారు. అయితే ఈ ఇద్దరూ ఈ మధ్య విడిపోయారు అంటూ వార్తలు వచ్చాయి. తమన్నా, విజయ్ వర్మ బ్రేకప్ చేసుకున్నారని రూమర్స్ వినిపించాయి. వాటిలో నిజం లేదు అని అంటున్నారు. ఇదిలా ఉంటే విజయ్ వర్మ ఓ అరుదైన వ్యాధితో బాధపడుతున్నాడని తెలుస్తుంది. విజయ్ వర్మ తనకు విటిలిగో అంటే బొల్లి వ్యాధి ఉందని బహిరంగంగానే తెలిపారు. ఈ వ్యాధి కారణంగా తన చర్మం పై తెల్లటి మచ్చలు ఉంటాయని వివరించారు. అలాగే దాని కారణంగా తన లైఫ్ లో అశాంతి నిండిపోయింది అని తెలిపారు. ఇదిలా ఉంటే తమన్నా విజయ్ కలిసి ఓ వెబ్ సిరీస్ లోనూ నటించారు. త్వరలోనే పెళ్లి చేసుకోనున్నారని తెలుస్తుంది. రీసెంట్ గానే ఈ ఇద్దరూ కలిసి హెూలీ సెలబ్రేషన్ లో పాల్గొన్నారు.






# అర్జున్ సన్నాఫ్ వైజయంతిలో పవర్‌ఫుల్ రోల్‌లో విజయశాంతి

నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం అర్జున్ సన్నాఫ్ వైజయంతి . కొత్త దర్శకుడు ప్రదీప్ చిలుకూరి తెరకెక్కిస్తున్న ఈ మాస్ యాక్షన్ డ్రామాలో సాయి మంజ్రేకర్ హీరోయిన్‌గా నటించగా.. లేడీ సూపర్ స్టార్ విజయశాంతి ప్రధాన పాత్రలో నటిస్తోంది. కర్తవ్యం సినిమాలో విజయశాంతి పేరు వైజయంతి కాగా ఇప్పుడు ఈ సినిమాలో కూడా అదే పేరు పెట్టారు. ఈ మూవీలో విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్ గానే కనిపిస్తోంది. ఎవరు తప్పు చేసినా వదిలిపెట్టని వైజయంతి కొడుకు విషయంలో ఏం చేసింది అనే కోణంలో సాగే కథలా సినిమా ఉంటుందని టీజర్‌ని చూస్తే అర్థమవుతుంది. 10 సంవత్సరాల నా కెరీర్ లో ఇలాంటి ఎన్నో ఆపరేషన్స్.. కానీ చావుకు ఎదురెళు_న్న ప్రతీసారి నా కళ్ల ముందు కనిపించే ముఖం.. నా కొడుకు అర్జున్ అంటూ విజయశాంతి వాయిస్ ఓవర్ తో ఈ టీజర్ మొదలైంది. విజయశాంతి వైజయంతి అనే పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా కనిపించగా.. ఆమె కొడుకు పాత్రలో కళ్యాణ్ రామ్ కనిపించాడు. నెక్స్ట్ బర్త్ డే నాటికి పోలీస్ గా ఖాకీ డ్రెస్ లో చూడాలని వైజయంతి తన కొడుకుని కోరుతుంది. కాని లాఠీ చేతపట్టాల్సిన అర్జున్.. కొన్ని అనుకోని పరిస్థితుల్లో కత్తి పట్టుకొని రౌడీల మీద యుద్ధానికి బయలుదేరినట్లు టీజర్ లో చూపించారు. టీజర్‌లో అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఎలివేట్ అయ్యేలా కట్ చేశారు. అయితే హీరోయిన్ ను పూర్తిగా సైడ్ చేశారు. విజయశాంతి చెప్పిన డైలాగ్స్ చూస్తే ఆమెకి కొడుకు అంటే ఎంత ఇష్టమో అర్థమవుతుంది. తల్లీ కొడుకుల మధ్య ప్రేమ, వైరం, ఎమోషన్స్, సెంటిమెంట్ నేపథ్యంలో చిత్రాన్ని తెరకెక్కించినట్టు అర్థమవుతుంది. ఏది ఏమైన టీజర్ సినిమాపై బోలెడన్ని అంచనాలు పెంచేసింది. మీరు టీజర్‌పై ఓ లుక్కేయండి.


# సల్మాన్‌తో నటించడం ఆనందంగా ఉంది : రష్మిక

బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ హీరోగా ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'సికందర్'. ఇందులో సల్మాన్ సరసన రష్మిక కనిపించనున్నారు. ఇటీవల హెూలీ సందర్భంగా ఈ సినిమా నుంచి 'భం భం భోలే శంకర' అనే పాటను విడుదల చేశారు. ఈ మధ్యనే విడుదల చేసిన పాట యూట్యూబ్‌ను షేక్ చేసింది. ఇందులో సల్మాన్, రష్మిక స్టెప్పులు అలరించాయి. మధ్యలో కాజల్ అగర్వాల్ తళుక్కున మెరిసింది. ఈ పాట మిలియన్‌ల వ్యూస్‌తో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఆ పాట బీటీఎస్‌ను చిత్రబృందం విడుదల చేసింది. బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ హీరోగా ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'సికందర్'. ఇందులో సల్మాన్ సరసన రష్మిక కనిపించనున్నారు. ఇటీవల హెూలీ సందర్భంగా ఈ సినిమా నుంచి 'భం భం భోలే శంకర' అనే పాటను విడుదల చేశారు. ఈ మధ్యనే విడుదల చేసిన పాట యూట్యూబ్‌ను షేక్ చేసింది. ఇందులో సల్మాన్, రష్మిక స్టెప్పులు అలరించాయి. మధ్యలో కాజల్ అగర్వాల్ తళుక్కున మెరిసింది. ఈ పాట మిలియన్‌ల వ్యూస్‌తో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఆ పాట బీటీఎస్‌ను చిత్రబృందం విడుదల చేసింది.ఈ సందర్భంగా రష్మిక మాట్లాడుతూ.. సల్మాన్‌ఖాన్‌తో నటించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.



# పెళ్లి తర్వాత స్పీడ్ పెంచిన కీర్తిసురేష్

సినీరంగంలో హీరోయిన్ కీర్తి సురేష్ కు మంచి క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఈ అమ్మడి అందానికి అభినయానికి అందరూ ఫిదా అవ్వాల్సిందే.



తెలుగులో మహానటి సినిమాతో ఉత్తమ నటిగా ఏకంగా జాతీయ అవార్డ్ అందుకుంది. సినీరంగంలో హీరోయిన్ కీర్తి సురేష్ కు మంచి క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఈ అమ్మడి అందానికి అభినయానికి అందరూ ఫిదా అవ్వాల్సిందే. తెలుగులో మహానటి సినిమాతో ఉత్తమ నటిగా ఏకంగా జాతీయ అవార్డ్ అందుకుంది. ఇటీవలే బేబీ జాన్ సినిమాతో హిందీ సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. కీర్తి సురేష్ తల్లిదండ్రులు ఇద్దరూ సినీరంగానికి చెందినవారే. ఆమె తండ్రి ప్రముఖ నిర్మాత కాగా.. తల్లి ఒకప్పటి నటి. బాలనటిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కీర్తి.. మలయాళంలో మూడు సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించింది. ఆ తర్వాత గీతాంజలి సినిమాతో హీరోయిన్ గా మారింది. తెలుగులో రామ్ పోతినేని సరసన నేను శైలజ సినిమాతో హీరోయిన్ గా పరిచయమైంది. ఆ తర్వాత టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమెకు ఆఫర్స్ క్యూ కట్టాయి. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం టాప్ హీరోయిన్ గా దూసుకుపోతున్న కీర్తి.. ఇటీవలే పెళ్లి చేసుకుంది. పెళ్ళికారణంగా సినిమాలకు చిన్న బ్రేక్ ఇచ్చిన ఈ చిన్నది. ఇప్పుడు వరుస సినిమాలతో బిజీగా మారనుంది. అంతే కాదు పెళ్లి తర్వాత వరుస ఫోటో షూట్స్ తో మతిపోగొడుతోంది. తాజాగా కొన్ని గ్లామరస్ ఫోటోలు వదిలింది ఈ చిన్నది.

# నిరాశలో నిధి అగర్వాల్

### నిధి అగర్వాల్ సినిమాలు రెండు వాయిదా

అందాల భామ నిధి అగర్వాల్ నిరీక్షణకు ఇంకాస్తంత టైమ్ పట్టక తప్పడం లేదు. తెలుగులో చేస్తున్న రెండు పాన్ ఇండియా సినిమాలు వాయిదా మీద వాయిదా పడటంతో అమ్మడు కాస్తంత నిరాశకు లోనవుతున్నట్టు తెలుస్తోంది. ఆ మధ్య ఒకే రోజున రెండు పాన్ ఇండియా సినిమాల్లో ఇటు తెలంగాణ, అటు ఆంధ్రా మధ్య చక్కర్లు కొడుతున్నారంటూ నిధి సోషల్ మీడియా వేదికగా తన హర్షాన్ని వెలిబుచ్చింది. తెలుగులో చేస్తున్న ఈ రెండు కూడా క్రేజీ ప్రాజెక్ట్స్ కావడంతో తప్పకుండా తనకు మరోసారి ఈ సినిమాలతో జాతీయ స్థాయిలో క్రేజ్ వస్తుందని నిధి భావించింది. ఇప్పటికే అనేక పర్యాయాలను వాయిదా పడిన పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' మూవీని మే 9న విడుదల చేయబోతున్నట్టు మేకర్స్ తెలిపారు. ఇక మరో పాన్ ఇండియా మూవీ 'ది రాజా సాబ్' విడుదల ఎప్పుడనేది ప్రశ్నగా మారిపోయింది. ఎందుకంటే నిజానికి ఆ సినిమాను ఏప్రిల్ 10న విడుదల చేయాల్సి ఉంది. కానీ గ్రాఫిక్స్ అనుకున్న సమయానికి పూర్తి కాకపోవంతో దానిని జూన్ లేదా జులైకు వాయిదా వేస్తారని సమాచారం. కానీ అదీ ఖచ్చితంగా మేకర్స్ చెప్పడం లేదు. ఏప్రిల్ 10న 'రాజా సాబ్' రాదనే నమ్మకంతో సిద్ధు జొన్నలగడ్డ 'జాక్' మూవీని, ప్రదీప్ మాదిరాజు 'అక్కడ అమ్మాయి – ఇక్కడ అబ్బాయి' సినిమాను విడుదల చేస్తున్నారు. ఇక హిందీ అనువాద చిత్రం 'జాట్' , తమిళ అనువాద చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెలుగులోనూ వస్తున్నాయి. 2022 జనవరి 15న వచ్చిన 'హీరో' సినిమా తర్వాత ఇంతవరకూ నిధి అగర్వాల్ నటించిన మరే చిత్రమూ తెలుగులో విడుదల కాలేదు. దాంతో మూడేళ్ళుగా ఈ రెండు ప్రాజెక్ట్స్ మీదనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. 'ది రాజా సాబ్'లో మరికొందరు కథానాయికలు ఉన్నా... 'హరిహర వీరమల్లు'లో మాత్రం నిధి అగర్వాల్ సోలో హీరోయిన్. పైగా తాజాగా విడుదలైన రిలీజ్ డేట్ పోస్టర్ లో గుర్రమెక్కి ఉన్న నిధి ఫోటోను చూస్తే... ఆమె ఇందులో భారీ యాక్షన్ సన్నివేశాలలోనూ నటించినట్టు అర్థమౌతోంది. మరి ఈ రెండు సినిమాలతో ఆమె ఆశించిన గుర్తింపు దక్కుతుందేమో చూద్దాం.



# అవకాశాలు పెరిగిన కయాదు లోహర్



చిన్న సినిమాలు ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి మంచి విజయాలను అందుకుంటున్నాయి. అలాంటి సినిమాల్లో డ్రాగన్ సినిమా ఒకటి. కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో అందాల భామ కయాదు లోహర్ పేరు మారుమ్రోగింది. చిన్న సినిమాలు ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి మంచి విజయాలను అందుకుంటున్నాయి. అలాంటి సినిమాల్లో డ్రాగన్ సినిమా ఒకటి. కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో అందాల భామ కయాదు లోహర్ పేరు మారుమ్రోగింది. ఈ అమ్మడి అందానికి కుర్రకారు ఫిదా అయ్యారు. యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా వచ్చిన డ్రాగన్ సినిమాతో కయాదు లోహర్ అడియన్స్ హృదయాలను కొల్లగొట్టింది. ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ చిన్నదాని పేరే వినిపిస్తుంది. సినిమాలో అమ్మడి లుక్స్, యాక్టింగ్ అంతా పర్ఫెక్ట్ గా అనిపించింది. అమ్మడి ఫీచర్స్ చూసిన ఎవరైనా సరే స్టార్ మెటీరియల్ అనేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ చిన్నది తెలుగులోకి అడుగుపెట్టనుందని తెలుస్తుంది. గతంలో ఓ తెలుగు సినిమాలో నటించింది. ఇప్పుడు మరో తెలుగు సినిమాలోనూ నటిస్తుందని అంటున్నారు. డ్రాగన్ సినిమా పుణ్యమా అని కయాదు లోహర్ కు క్రేజీ ఆఫర్స్ క్యూ కడుతున్నాయి. తెలుగులో ఇప్పటికే రెండు సినిమాలకు సైన్ చేసిందని తెలుస్తుంది.

# ముంచుకొస్తున్న వేసవి

- మంచినీటి కోసం ప్రజల ఆందోళన



**కాగజ్‌నగర్,మార్చి17( వెలుతురు):**
రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా అన్ని గ్రామాలకు నీటిని అందించాలన్న లక్ష్యంతో కొత్త ఊట బావికి ప్రత్యేకంగా నిధులు కేటాయించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో కొత్త ఊట బావి నిర్మాణంపై ఆశలు ఆవిరైనట్టు పట్టణవాసులు ఆరోపిస్తున్నారు. వేసవిలో కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో తాగునీటికి ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం ఉంది. రానున్న రోజుల్లో ఎండల తీవ్రత అధికంగా ఉండే అవకాశాలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. ఎండకాలాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు తాగునీటి సమస్య ఏర్పడకుండా ముందస్తుగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. తాగు నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. ఎండలు పెరుగుతున్నాయి. రానున్న రోజుల్లో తాగునీటికి ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉంది. అధికారులు ముందస్తుగా తగిన చర్యలు తీసుకోవాలి. ఏప్రిల్, మే మాసాల్లో పరిస్థితి ఊహించుకుంటే భయంగా ఉందంటున్నారు. ప్రస్తుతం సరఫరా చేస్తున్న వాటర్‌గ్రిడ్‌లో తాగునీటి సమస్యలు తలెత్తితే పరిస్థితి ఏమిటన్న ప్రశ్న ఉత్పన్న మవుతోంది. పెద్దవాగు ట్యాంకు పట్టణానికి పూర్తి స్థాయిలో సరఫరా చేసే అవకాశాలు ఏ కోశాన లేవు. ప్రస్తుతం పెద్దవాగు పూర్తిగా ఇసుకతో నిండిపోయింది. సిల్టు, ఇసుకను తొలగించాలంటే కనీసం రూ.50 లక్షలు మేర అవసరం ఉంటుంది. ఇందుకు అయ్యే నిధులు, తదితర అంశాలపై మున్సిపల్ అధికారులు నివేదికలను రూపొందించారు. కొత్త ఊట బావికి నిధులు రాక పోవటంతో, పెద్దవాగులో ఉన్న ఊట బావికి ఇసుక, సిల్టు తొలగించేందుకు ప్రత్యేక నిధుల కోసం అంతా వేచి చూస్తున్నారు.2018లో పట్టణంలోని 30 వార్డుల్లో తాగునీటిని సరఫరా చేసేందుకు స్థానిక పెద్దవాగు వద్ద కొత్త ఊట బావి నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించారు. అధికారులు సర్వే చేసి ఈప్రతిపాదనకు రూ.30 కోట్లు అవసరమవు తాయని తేల్చారు. ఈ పనులకు టెండర్లు పిలిచినప్పటికీ సాంకేతిక కారణాలతో వీటిని రద్దు చేశారు. కొత్త ఊట బావి నిర్మిస్తే కాగజ్‌నగర్‌లోని అన్ని వార్డులకు సరిపడా నీటిని అందించే అవకాశాలున్నాయి. కాగజ్‌నగర్ పట్టణానికి నీటి సరఫరా కోసం స్థానిక పెద్దవాగులోని ఊట బావి నుంచి కొన్ని సంవత్సరాలుగా పైపులైన్ ద్వారా సరఫరా చేస్తున్నారు.

# అద్దెలు చెల్లించలేక అంగన్‌వాడీల అవస్థలు




**ఖమ్మం,మార్చి17( వెలుతురు):**
అంగన్‌వాడీ కేంద్రాల అద్దె చెల్లింపులు ప్రహసనంగా మారింది. ప్రభుత్వం ప్రతినెలా అద్దె చెల్లింపు సొమ్మును టీచర్లకు చెల్లించడం లేదు. దీంతో టీచర్లు అద్దె చెల్లించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తీసుకున్న భవనాలలో గదుల సంఖ్యను బట్టి ప్రభుత్వం అద్దెను చెల్లిస్తుంది. ప్రభుత్వం ఇచ్చే అరకొర అద్దెకు గ్రామాలలో ఎక్కడా భవనాలు దొరికే పరిస్థితి లేదు. దీంతో అంగన్‌వాడీ టీచర్లు సొంతంగా చెల్లించాల్సి వస్తోంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఇచ్చే అద్దె గిట్టుబాటు కాక గృహ యజమానులు భవనాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. దీంతో కేంద్రాలను నిర్వహించాల్సిన బాధ్యత టీచర్లపై ఉండడంతో తమ సొంత సొమ్మును కొంత కలిపి యజమానులకు అద్దె రూపంలో చెల్లిస్తుండడం గమనార్హం. ఇదిలా ఉండగా సెప్టెంబర్ నుంచి ప్రభుత్వం అద్దె బిల్లులను చెల్లించడం లేదు. దీంతో యజమానులు భవనాలను ఖాళీ చేయాలని టీచర్లపై తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నారు. దీనిని తట్టుకోలేక కొంతమంది అంగన్‌వాడీ టీచర్లు అప్పు చేసి మరీ చెల్లిస్తున్నారు. పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేసి తమ ఇబ్బందులను తొలిగించాలని, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహణకు శాశ్వత భవనాలను నిర్మించాలని అంగన్‌వాడీ టీచర్లు కోరుతున్నారు. అద్దె భవనాలు కావడంతో అంగన్‌వాడీ కేంద్రాలు జిల్లాలో మౌలిక వసతులు లేక నిరుపయోగమవుతున్నాయి. సొంత భవనాలు లేక ఏళ్ల తరబడి అద్దె భవనాల్లోనే కాలం వెల్లదీస్తున్నాయి. సొంత భవనాలు గల అంగన్‌వాడీ కేంద్రాలు సైతం మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నాయి. నిరుపయోగంగా పడి ఉన్న మరుగుదొడ్లు ఈ కేంద్రాలలో దర్శన మిస్తున్నాయి. సరైన ఆట స్థలాలు లేక చిన్నారులు ఆట, పాటలకు దూరమవుతున్నారు. ఇరుకు గదుల్లో కేంద్రాలను నిర్వహిస్తుండడం అసౌకర్యంగా మారింది.

# పెరుగుతున్న ఎండల తీవ్రత

- బెంబేలెత్తుతున్న జనం



**మహబూబ్‌నగర్, మార్చి17 ( వెలుతురు):**
రోజు రోజుకు ఎండలు ముదిరి పోతున్నాయి. ప్రచంఢ భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. గత వారం రోజులనుంచి జిల్లాలో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. మార్చి నెలలోనే ఎండలు ఇంత తీవ్రంగా ఉంటే మే నెలలో ఇంకెలా ఉంటాయో అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక తప్పని సరి పరిస్థితుల్లో బయటికి వచ్చిన వారు మాత్రం ఎండల తీవ్రత నుంచి ఉపశమనం పొందడానికి ప్రయత్నిస్తున్నారు. గతవారం రోజుల నుంచి వేడి గాలులు విపరీతంగా వీస్తున్నాయి. నానాటికి పెరుగుతున్న ఎండలతో జిల్లాలోని ప్రజలు విలవిలలాడుతున్నారు. పనులు చేసుకోవడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సాయంత్రం 6 గంటలు దాటినా వేడి తీవ్రత తగ్గక పోవడటంతో జనం బెంబేలెత్తి పోతున్నారు. గొడుగులు, హెల్మేట్‌లు పెట్టుకున్నా వేడినుంచి తప్పించుకోలేక పోతున్నారు. ఇక భవన నిర్మాణరంగ కూలీలతో పాటు పలు పనులు చేసే కార్మికులు ఎండ ప్రభావంతో సాయంత్రం వరకు డీలా పడి పోతున్నారు. దీంతో కొబ్బరి బోండాలు, చెరుకు రసాలు, పుచ్ఛకాయలకు డిమాండు పెరిగి పోయింది. ఇక జనాలతో కిటకిట లాడుతున్నాయి. పట్టణంలో చిరు వ్యాపారులు సైతం వేడినుంచి రక్షణ పొందడానికి తమ తోపుడుబండ్లను చెట్ల నీడకు తీసుకుపోయి సేదతీరుతున్నారు.

# విజయసాయిరెడ్డి భవిష్యత్ పక్కా ప్లాన్...



**విజయవాడ, మార్చి 17, (వెలుతురు)**
వైసీపీలో పడిన అవమానాలకు ప్రతీకారం తీర్చుకునేందుకు మాజీ ఎంపీ సాయిరెడ్డి తహతహలాడుతున్నట్టు తెలుస్తోంది. నాలుగున్నరేళ్లుగా తనలో దాచుకున్న అసంతృప్తి, ఆ పార్టీ అధ్యక్షుడితో ట పడిన అవమానాలకు బదులు తీర్చుకునే క్రమంలోనే తాజా రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నట్టు తెలుస్తోంది.సాయిరెడ్డి ప్రదర్శిస్తున్న దూకుడు వెనుక జగన్ ప్రత్యర్థుల అండదండలు ఉన్నాయనే అనుమానం వైసీపీలో ఉంది. సాయిరెడ్డి డైరెక్ట్ అటాక్ నేపథ్యంలో ముమ్ముందుజరిగే పరిణమాలపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.చార్టర్డ్ అకౌంటెంట్‌గా కెరీర్ ప్రారంభించిన విజయ సాయిరెడ్డి... వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ క్రమంలో జగన్‌తో పాటు కేసులు, జైలు జీవితాన్ని కూడా అనుభవించారు. వైసీపీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీలో జగన్ తర్వాత స్థానం తనదేనని భావించారు.వైసీపీలో సాయిరెడ్డి అంతులేని అధికారాన్ని, హోదాను అనుభవించారు. ఎంత వేగంగా వైసీపీలో ఎదిగారో అంతే వేగంగా వైసీపీలో ఆయన ప్రభావాన్ని కోల్పోయారు. వైసీపీలో జగన్ స్థానాన్ని కుదిస్తూ చివరకు పార్టీని వీడే వరకు పరిణామాలు నడిచాయి. ఈ క్రమంలో ఎవరి వాదన కరెక్ట్ అనే దానిపై కూడా భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. పదవి, అధికారం అనుభవించి తన దారి తాను చూసుకున్నారనే విమర్శలతో పాటు ఆత్మాభిమానం కోసం వెళ్లిపోయారనే వాదన కూడా ఉంది.2024 ఓటమికి ముందు జరిగిన పరిణామాలతో మనస్తాపం చెందిన సాయిరెడ్డి అదను కోసం ఎదురు చూసినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో స్వీయ రాజకీయ భవిష్యత్తు కోసం జాగ్రత్త పడినట్టు తెలుస్తోంది. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో జగన్‌కు ఎదురు తిరిగితే జరిగే పరిణామాలను ఊహించే ఆయన తన టైమ్ కోసం ఎదురు చూసినట్టు సన్నిహితులు చెబుతున్నారు. ఈ క్రమంలో గత జూన్‌లో వైసీపీ ఓటమి తర్వాత సాయిరెడ్డి తన దారి తాను చూసుకోవడం ప్రారంభించారు.వైసీపీలో రెండు సార్లు రాజ్యసభకు అవకాశం కల్పించినా ఆ పార్టీలో కొనసాగడం అనవసరం అనే భావనకు రావడం వెనుక చాలా కారణాలు ఉన్నట్టు సాయిరెడ్డి సన్నిహతులు చెబుతున్నారు. వైసీపీ అధికారంలో ఉండగా కీలక విషయాలపై సాయిరెడ్డి ప్రమేయాన్ని, ప్రాధాన్యతను తగ్గించడం, అధికారుల ఎదుట చులకన చేయడం, సాయిరెడ్డి బాధ్యతలు చెవిరెడ్డి నిర్వహిస్తారని ఐఏఎస్ అధికారులకు నేరుగా స్పష్టం చేయడం వంటి అంశాలతో జగన్‌తో దూరం పెరిగినట్టు తెలుస్తోంది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు వెలుగులోకి వచ్చిన ఢిల్లీ లిక్కర్ స్కామ్, సౌత్ గ్రూప్ పరిణామాలతో జగన్ – సాయిరెడ్డి మధ్య దూరం మరింత పెరిగినట్టు తెలుస్తోంది. సౌత్ గ్రూప్ వ్యవహారంలో సాయిరెడ్డి సమీప బంధువు శరత్ చంద్రారెడ్డి అరెస్ట్ కావడం వైసీపీ అధినేత జగన్‌ను చికాకు పెట్టినట్టు తెలుస్తోంది. మరోవైపు ఢిల్లీ లిక్కర్ స్కామ్ వ్యవహారంలో జరిగిన పరిణామాలతో సాయిరెడ్డి ప్రమేయం ఉందంటూ జరిగిన ప్రచారం ఆయన్ని మనస్తాపానికి గురి చేసిందనే వాదన కూడా ఉంది. ఈ క్రమంలో ఇటీవల రాజ్ కసిరెడ్డి పేరును నేరుగా సాయిరెడ్డి బయటపెట్టారు. ఈ మొత్తం పరిణామాలు ఆర్థిక లావాదేవీలతో ముడిపడినవి కావడంతో సాయిరెడ్డి–జగన్ మధ్య విభేదాలు తీవ్రమైనట్టు తెలుస్తోంది.నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్టీని వీడటం వెనుక సాయిరెడ్డి ప్రోత్సాహం ఉందంటూ ఆయన వ్యతిరేక వర్గం తాడేపల్లిలో విస్తృతంగా ప్రచారం చేసింది. సాయిరెడ్డి లోక్‌సభకు వెళితే ఆ స్థానంలో మరొకర్ని నియమించుకోవచ్చని భావించారు. నిజానికి సాయిరెడ్డికి లోక్‌సభకు వెళ్లడం ఇష్టం లేదు. రెండు విడతల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి దగ్గర కావడానికి ఆయన రాజ్యసభ పదవి ఉపయోగపడింది. రాజ్యసభలో బీజేపీకి తగినంత బలం లేకపోవడం కూడా ఇందుకు కారణమైంది. బలవంతంగా లోక్‌సభకు పంపే ప్రయత్నాలు చేయడంతో వైసీపీని వీడాలనే భావన బలపడినట్టు తెలుస్తోంది.సాయిరెడ్డి ధిక్కార స్వరం వెనుక పూర్తి స్థాయి రాజకీయ అండదండలు ఆశీస్సులు ఉన్నట్టు తెలుస్తోంది. ఆయన రాజకీయ భవిష్యత్తుకు ఢిల్లీ స్థాయిలో భరోసా లభించిన తర్వాతే ఆయన స్వరంలో మార్పు వచ్చినట్టు తెలుస్తోంది. వైసీపీని వీడాలని నిర్ణయించుకున్న తర్వాత కేంద్రంలోని బీజేపీ పెద్దలతో సంప్రదింపులు కూడా జరిపినట్టు ప్రచారం జరుగుతోంది. ఏపీలో ఎన్డీఏ కూటమి ఏర్పడటంతో సాయిరెడ్డి చేరికు చిక్కులు ఏర్పడినట్టు తెలుస్తోందిఈ క్రమంలోనే కాకినాడ సీ పోర్ట్ వ్యవహారంలో సాయిరెడ్డిపై కేసు నమోదైంది. తన పేరును ఇరికించడం వెనుక కుట్ర ఉందని సాయిరెడ్డి అనుమానిస్తున్నారు. దీంతో నేరుగా జగన్ సోదరుడు విక్రాంత్ రెడ్డి పేరును తెరపైకి తెచ్చారు. వైవీ సుబ్బారెడ్డి తనయుడు విక్రాంత్ రెడ్డి పేరుతో పాటు లిక్కర్ స్కామ్‌లో రాజ్ కసిరెడ్డి పేరును కూడా ప్రస్తావించారు. ఇదంతా యాధృచ్చికంగా జరిగింది కాకపోవచ్చనే సందేహాలు ఉన్నాయి.సాయిరెడ్డి నేరుగా కొన్ని పేర్లను ప్రస్తావించడం భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు సంకేతాలనే అనుమానాలు కూడా ఉన్నాయి. ఇప్పటికే ఆయనకు గవర్నర్ పదవి గ్యారంటీ అనే ప్రచారం ఢిల్లీలో జరుగుతోంది. ఇటీవల ఉపరాష్ట్ర పతి హైదరాబాద్ పర్యటనకు వచ్చినపుడు సాయిరెడ్డి అక్కడ ప్రత్యక్షం అయ్యారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించినా నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గానే ఉంటున్నారు.అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డిపై విమర్శలు చేయడం ద్వారా సాయిరెడ్డి ఆ పార్టీ ముద్ర నుంచి బయటపడే ప్రయత్నాలు చేస్తున్నారనే వాదన కూడా ఉంది. ఆయన ఏ పార్టీలో చేరాలన్నా మొదట వైసీపీ ముద్ర నుంచి వదిలించుకోవాలనే కండిషన్‌తోనే తాజా పరిణామాలు జరుగుతున్నట్టు సమాచారం. తన తర్వాత తన కుటుంబ సభ్యులకు పొలిటికల్ కెరీర్ అందించే క్రమంలోనే సాయిరెడ్డి వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారనే ప్రచారం ఉంది.

# ఏపీలో ఫేక్ పెన్షన్ల గుట్టు




**నెల్లూరు, మార్చి 17, ( వెలుతురు)**
ఏపీలో ఫేక్ పెన్షన్ల గుట్టు వీడుతోంది. గత కొన్ని నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగుల పెన్షన్ల తనిఖీలు జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వికలాంగులకు వైకల్యాన్ని బట్టి గరిష్టంగా రూ.15వేల వరకు పెన్షన్లు చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో నకిలీ పత్రాలతో పెన్షన్లు పొందుతున్నారనే అభియోగాలపై ఆరోపణలు రావడంతో వికలాంగుల పెన్షన్లను తనిఖీ చేపట్టారు. ఇప్పటి వరకు పూర్తైన తనిఖీల్లో వేల సంఖ్యలో అక్రమార్కులు బయట పడ్డారు.వైకల్యం లేకున్నా అడ్డదారిలో ధృవీకరణ పత్రాలను సంపాదించి పెన్షన్లు పొందుతున్న వారి గుట్టు రట్టవుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన తనిఖీలలో వేలాదిమంది అక్రమార్కులు పొందుతున్నట్టు గుర్తించారు. రూ.6వేలు, రూ.15వేల పెన్షన్లు పొందే వారిలో అనర్హులను గుర్తించి వారి పెన్షన్లను తొలగించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.రాష్ట్రంలో రూ.15వేల పెన్షన్లు పొందుతున్న 25వేల మందిలో 19వేల మందిని ఇప్పటికే సమగ్రంగా తనిఖీ చేశారు. వాటిలో ఉన్న వివరాల ఆధారంగా 3వేల మందికి రూ.15వేల పెన్షన్లకు అనర్హులుగా గుర్తించారు. ప్రకాశం జిల్లాలో స్వల్ప వైకల్యం ఉన్న 300మందికి రూ.15వేల పెన్షన్లు చెల్లిస్తున్నారు. 19వేలమందిలో దాదాపు 10వేల మందికి రూ.6వేల పెన్షన్ పొందడానికి మాత్రమే వైకల్యాన్ని గుర్తించారు. గరిష్ట పెన్షన్ పొందుతున్న వారిలో ఇప్పటికే 24వేల మందికి వైద్య పరీక్షలు పూర్తి చేశారు.మరోవైపు రాష్ట్రంలో 7.96లక్షల మంది ప్రస్తుతం రూ.6వేల పెన్షన్ పొందుతున్నారు.

వీరిలో2లక్షల మందికి వైద్య పరీక్షలు పూర్తి చేసి లక్షన్నర మంది సమాచారాన్ని ఆన్‌లైన్ చేశారు. వారిలో స్వల్ప వైకల్యం, వైకల్యం లేకున్నా 40వేల మంది పెన్షన్లు పొందుతున్నట్టు గుర్తించారు.రాష్ట్రంలో గత ఐదేళ్లలో వృద్ధాప్య, వితంతు పెన్షన్లతో వికలాంగుల పెన్షన్లలో భారీ ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నాయి. వృద్ధాప్య పెన్షన్ రూ.4వేల చెల్లిస్తుండగా దివ్యాంగులకు సగటున దివ్యాంగులకు గరిష్టంగా రూ.15వేలు చెల్లిస్తుండటంతో పెద్ద ఎత్తున అనర్హులను పెన్షన్లలో చేర్చారు. పెన్షన్ల కోసం కూటమి ప్రభుత్వం ప్రతి నెల రూ.3వేల కోట్లను ఖర్చు చేస్తోంది.మరోవైపు ఏపీలో ప్రతి నెలల దాదాపు 63లక్షల మందికి రకరకాల పెన్షన్లను చెల్లిస్తున్నారు. రాష్ట్రంలోని మొత్తం కుటుంబాల్లో 90శాతం మందికి తెల్ల రేషన్ కార్డులను మంజూరు చేశారు. రైస్ కార్డుల ప్రతిపాదికన ప్రతి కుటుంబంలో వృద్ధాప్య, వితంతు పెన్షన్లను మంజూరు చేశారు. ఈ క్రమంలో అడ్డదారిలో పెన్షన్లను దక్కించుకున్న వారి సంఖ్య లక్షల్లో ఉంది. రాజకీయ సిఫార్సులు, సిబ్బంది అవినీతితో అర్హత లేకున్నా పెన్షన్లను ఎడాపెడా ఇచ్చేశారు. అనర్హులను గుర్తించే విషయంలో రాజకీయ విమర్శలకు ప్రభుత్వం వెనుకంజ వేస్తోంది.

# ఆందోళనలో పరిటాల ఫ్యాన్స్..



**అనంతపురం, మార్చి 17, ( వెలుతురు)**
టీడీపీ యువ నాయకుడు పరిటాల రవి ఓపికకు అధిష్టానం పరీక్ష పెడుతోంది. పదవుల పరంగా ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకుండా ఇదిగో అదిగో అంటూ నిరేక్షించేలా చేస్తోంది. దాంతో టీడిపి అది నాయకత్వం మీద ధర్మవరం టీడీపీ కార్యకర్తలతో పాటు అనంతపురం జిల్లాలోని పరిటాల అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారంట. అధిష్టానం మాటకు కట్టుబడి సీటు త్యాగం చేసిన తమ యువ నేతకు ఎందుకు ఇలా జరుగుతుందని టీడీపీ కేడర్ ఆవేదన వ్యక్తం చేస్తుందంట. అసలు పరిటాల వారసుడి విషయంలో అధిష్టానం లెక్కలేంటి?పరిటాల.. ఆ పేరు అనంతపురం మాత్రమే కాకుండా రాష్ట్రంలో రాజకీయ పరిజ్ఞానం ఉన్నవారికి పరిచయం అక్కరలేని పేరు.. తెలుగు దేశం పార్టీతో మూడు దశాబ్దాల అనుబంధం ఉంది పరిటాల కుటుంబానికి.. ఉమ్మడి అనంతపురం జిల్లానే కాదు రెండు తెలుగు రాష్ట్రాల్లో పరిటాల రవి అభిమానులు ఉన్నారు. ఒంటి చేత్తో జిల్లా రాజకీయాలను శాసించారు పరిటాల రవి.. 2004 వైఎస్ గాలిలో కూడ ఉమ్మడి అనంతపురం జిల్లాలో టీడీపీ 6 స్థానాలు గెలుపొందింది అంటే అది పరిటాల రవి చలవే.అయితే పరిటాల రవి వారసుడు పరిటాల శ్రీరామ్‌కు కాలం అసలు కలసి రావడం లేదు. 2019 ఎన్నికల్లో మొదటి సారి రాప్తాడు నుంచి పోటీ చేసిన ఆయన ఓడిపోయారు. ఆ తర్వాత రాప్తాడు టీడీపీ ఇన్చార్జ్‌గా వ్యవహరిస్తున్న ఆయన్ని అధిష్టానం ధర్మవరానికి మార్చింది. 2019 ఎన్నికల్లో ఓటమి తర్వాత ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గొనుగుంట్ల సూర్యనారాయణ బీజేపీ లోకి వెళ్లిపోవడంతో టీడిపి అధినేత చంద్రబాబు ధర్మవరం బాధ్యతలను శ్రీరాం కు అప్పగించారు. ఇంఛార్జి బాధ్యతలు చేపట్టగానే శ్రీరాం పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటూ ధర్మవరం ప్రాంతంలో పార్టీ బలోపేతానికి కృషి చేశారు. అయితే పొత్తులో భాగంగా ధర్మవరం స్థానం బీజేపీ కి వెళ్లడం అక్కడ నుంచి సత్య కుమార్ పోటీ చేయడం ఎంఎల్‌ఏ గా, మంత్రిగా బాధ్యతలు చేపట్టడం చకచకా జరిగిపోయాయి.వైసీపీ హయాంలో ధర్మవరం టిడిపి కేడర్ పూర్తిస్థాయిలో ఢీలా పడిన సమయంలో ధర్మవరం టీడీపీ బాధ్యతలను పరిటాల శ్రీరామ్ భుజానికి ఎత్తుకున్నారు. ధర్మవరం ప్రతి ప్రాంతం తిరుగుతూ ముఖ్యంగా వైసీపీకి అత్యంత పట్టుకున్న ముదిగుబ్బ, తాడిమర్రి మండలాలపై ఫోకస్ పెంచి నాలుగేళ్లు పాటు ధర్మవరం టీడీపీ లో మంచి ఊపు తెచ్చారు. నిజానికి ధర్మవరం ప్రాంతం టీడీపీకి ఎప్పుడు కంచు కోటే.. కానీ గతంలో ఎంఎల్‌ఏ గా పని చేసిన గొనుగుంట్ల సూర్యనారాయణ అలియాస్ వరదాపురం సూరి బీజేపీ లోకి జంప్ కావడంతో టీడిపి కుదేలైంది. పరిటాల కుటుంబానికి ధర్మవరం ప్రాంతం కొత్తేమీ కాదు కానీ గత 20 ఏళ్లుగా రాప్తాడు కే పరిమితం కావడంతో ధర్మవరం ప్రాంతానికి దూరం అయ్యారు. అయితే క్యాడర్ లో పరిటాల కుటుంబానికి ఉన్న క్రేజ్ మాత్రం చెక్కు చెదరలేదు. సూరి టిడిపి కి హ్యాండ్ ఇవ్వడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ధర్మవరం ప్రాంతానికి వారి అవసరం పడింది. ధర్మవరంలో అడుగుపెట్టినప్పటి నుంచి శ్రీరామ్ క్యాడర్‌లో జోష్ నింపుతూ సైకిల్‌ని పరిగెత్తించే పనిలో పడ్డారు. పరిటాల శ్రీరామ్ కు టీడీపీ టికెట్ ఫిక్స్ అని సంబరపడ్డారు ధర్మవరం తమ్ముళ్లు.. టికెట్ దక్కకపోయినా అక్కడ బీజేపీ విజయంలో పరిటాల శ్రీరామ్ కీరోల్ పోషించారు.ఇక అధికారంలోకి వచ్చిన తరువాత పరిటాల శ్రీరామ్ కి రాష్ట్రస్థాయిలో ఏదో ఒక పెద్ద పదవి వస్తుందని అభిమానులంతా ఆశించారు. దానికి తగ్గట్టే శాప్ చైర్మన్ అంటూ ఊహాగానాలు వినిపించాయి. ఎమ్మెల్సీ పదవి దక్కుతుందని పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. పొత్తు కోసం ధర్మవరం టికెట్ త్యాగం చేయడం దగ్గరుండి సత్యకుమార్‌ని గెలిపించడం ఆయనకు అడ్వాంటేజ్ గా మారాయని.. ఎమ్మెల్సీ పదవి కన్ఫామ్ అని పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. కానీ ఇప్పుడు ఎమ్మెల్సీ కూడా రాకపోవడంతో మరోసారి పరిటాల అభిమానులు ఢీలా పడిపోతున్నారు.పార్టీ కోసం త్యాగం చేసిన పరిటాల శ్రీరామ్‌ని అధిష్టానం పరీక్షిస్తోందని.. ఆయన ఓపికను ఇంకా ఎన్నాళ్లు పరీక్షిస్తారని టీడిపి కార్యకర్తలు నిట్టురుస్తున్నారు. తమ యువనేతని ఇంకెంత కాలం ఖాళీగా ఉంచుతారని అదిష్టానం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ ఆగ్రహాన్ని బయటికి వెల్లగక్కలేక లోలోపల దాచుకోలేక ఆపసోపాలు పడుతున్నారు. చూడాలి మరి పరిటాల శ్రీరామ్ భవిష్యత్ ఎలా ఉండబోతుందో?

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com